RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:171 హైదరాబాద్, ఆదివారం, 5 జనవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## ఆ ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి సంచలన నిర్ణయం

హైదరాబాద్: జలవనరుల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ(శనివారం) తెలంగాణ సచివాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు.

పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్‌ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి – బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి అధికారులు తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం



పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని అధికారులు వివరించారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని సీఎం రేవంత్‌రెడ్డికి అధికారులు తెలియజేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ ప్రభుత్వ అభ్యంతరాలను తెలపాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## మణిపూర్‌లో తాజా అల్లర్లు.. బాధ్యత నుంచి మోదీ తప్పించుకోలేరన్న ఖర్గే

న్యూఢిల్లీ: మణిపూర్ () నిరంతరం హింసాత్మక ఘటనలతో రగులుతుండటం వెనుక బీజేపీకి స్వప్రయోజనాలు ఉన్నాయని కాంగ్రెస్ ఆరోపించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాజధర్మాన్ని పాటించనందున రాజ్యాంగపరమైన తప్పిదం నుంచి ఆయన తప్పించుకోలేరని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ) అన్నారు.

నరిహద్దు రాష్ట్రం నిరంతరం రగులుతూ ఉండేలా చేయడంలో బీజేపీకి ఏవో స్వప్రయోజనాలు ఉన్నాయి. బీజేపీ మ్యాచ్‌స్టిక్‌తో మణిపూర్ రగులుతోంది" అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఖర్గే ఆరోపించారు. మణిపూర్‌లో తాజా హింసాత్మక ఘటనకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌ను కూడా ఆయన షేర్ చేశారు.

''నరేంద్ర మోదీ జీ.. మీరు చివరిసారిగా ఓట్లు అడిగేందుకు 2022 జనవరిలో మణిపూర్ వెళ్లారు. 2023 మేలో హింసాత్మక ఘటనలు మొదలయ్యాయి. 600 రోజుల గడిచిపోయాయి. రాష్ట్రంలో ఒక్కో గ్రామం తుడిచిపెట్టుకుపోతోందని శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా మీడియా కథనాల్లో వెల్లడవుతోంది. మీ అసమర్థ ముఖ్యమంత్రి రాష్ట్రంలో హింసాకాండకు క్షమించమని అడుగుతుంటారు. మీరు రాష్ట్రానికి రాకపోవడాన్ని మాత్రం ఆయన దాటవేస్తుంటారు" అని ఖర్గే అన్నారు.

మణిపూర్ విషయంలో బీజేపీ స్వప్రయోజనాలు చూసుకుంటోందని పదేపదే తాము బాధ్యతాయుతంగా చెబుతూ ఉన్నామని ఖర్గే తెలిపారు. మణిపూర్



హింసాకాండలో 250 మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోగా, 60,000 మంది నిరాశ్రయులయ్యారని, 20 నెలలుగా వారు తాత్కాలిక శిబిరాల్లోనే జీవనం సాగిస్తున్నారని అన్నారు. మణిపూర్‌లో శాంతి, యథాపూర్వ పరిస్థితి నెలకొనేలా చూడటం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యతని సుప్రీంకోర్టు సైతం స్పష్టం చేసినట్టు తెలిపారు.

''మణిపూర్‌లో ఇండియా కూటమి సైతం డిసెంబర్ 6న మీకు (ప్రధానికి) మూడు విజ్ఞప్తులు చేసింది. 2024 ముగిసేలోపు మణిపూర్‌ను సందర్శించాలని కోరాం. కానీ మీరు ఆపని చేయలేదు. అఖిల పక్ష నేతలతో ఢిల్లీలోని మీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయమని రిక్వెస్ట్ చేశాం. అది కూడా చేయలేదు. మణిపూర్ అంశాన్ని నేరుగా మీరే చూసుకోవాలని కోరాం. ఆ పని కూడా చేసినట్టు కనిపించడం లేదు. మా విజ్ఞప్తుల్లో ఒక్కటైనా పట్టించుకోకుంటే మీరు రాజధర్మాన్ని పాటించనట్టే అవుతుంది. రాజ్యాంగ తప్పిదం నుంచి మీరు తప్పించుకోలేరు" అని ఖర్గే ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు.

మణిపూర్‌లో తాజా హింస

మణిపూర్‌లోని ఇంఫాల్ ఈస్ట్ జిల్లా కాంగ్పోక్పిలో శుక్రవారంనాడు కొందరు ఎస్పీ కార్యాలయంలో మూకమ్మడి దాడికి దిగారు. సైబల్ గ్రామం నుంచి కేంద్ర బలగాలను ఉపసంహరిచడంలో ఎస్పీ కార్యాలయం విఫలమైందని ఆరోపిస్తూ జరిపిన ఈ దాడిలో ఎస్పీ గాయపడ్డారు. భద్రతా బలగాలు, ఆందోళనకారుల మధ్య జరిగిన ఘర్షణలో ఇరువైపులా పలువురు గాయపడ్డారు. సైబల్ గ్రామంలోని మహిళలపై డిసెంబర్ 31న భద్రతా బలగాలు లాఠీచార్జి చేశారని కుకీ సంస్థలు ఆరోపిస్తున్నాయి. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ కొందరు ఎస్పీ కార్యాలయంపై శుక్రవారం రాళ్లు రువ్వడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

## ఆ విషయంలో కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంది.. సీతక్క విసుర్లు

హైదరాబాద్: గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరిట రూ. 22 వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసిందని మంత్రి సీతక్క ఆరోపించారు. ఇవాళ(శనివారం)



నందిగామ మండలం చేగూరులో మహిళలకు రూ.23 కోట్ల వడ్డీ లేని రుణాల చెక్కులను మంత్రి సీతక్క పంపిణీ చేశారు. వేల ఎకరాలు ఉన్న ఆసామికి కూడా కేసీఆర్ ప్రభుత్వం రైతు బంధు ఇచ్చిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం మాత్రం అసలైన రైతులకు మాత్రమే రైతు బంధు ఇస్తుందని స్పష్టం చేశారు. మహిళలకు సంవత్సరానికి ఒక్క చీర ఇచ్చి కేసీఆర్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని ఉద్ఘాటించారు. మహిళలకు ఇస్తున్న ప్రాధాన్యతను చూసి తమ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు ఓర్వలేక అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలు అభివృద్ధి చెందినప్పుడే సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు.


నిజామాబాద్: నిజాంషుగర్ ఫ్యాక్టరీని బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా లే ఆఫ్ చేసిందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. చెరుకు రైతులకు అవగాహన సదస్సు శనివారం జరిగింది. ఈ సదస్సులో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఫ్యాక్టరీ తెరిపించాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. చెరుకు పండించేందుకు రైతులు ముందుకు రావాలని కోరారు. ఫ్యాక్టరీ పునరుద్ధరణపై అనుమానాలు, అపోహలు వద్దని చెప్పారు. ఫ్యాక్టరీ నడవాలంటే 6 లక్షల మెట్రిక్ టన్నుల చెరుకు అవసరమని తెలిపారు. రెండు నెలల్లో మరమ్మత్తులు పూర్తి చేస్తామన్నారు. అవసరమైతే మరో చోటకు ఫ్యాక్టరీని తరలిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా సహకరించాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి కోరారు.

షుగర్ ఫ్యాక్టరీపై ప్రభుతం దృఢ నిశ్చయంతో ఉంది: షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్

షుగర్ ఫ్యాక్టరీను తెరిపించాలనే డిమాండ్ రైతుల నుంచి వచ్చిందని షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ తెలిపారు. చెరకు రైతుల అవగాహన సదస్సులో షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ మాట్లాడారు. ఫ్యాక్టరీలు తెరవాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందన్నారు. షుగర్ ఫ్యాక్టరీ కోసం రూ. 190 కోట్ల బకాయిలు చెల్లించామని గుర్తుచేశారు. ఫ్యాక్టరీలు లాభాల్లో నడవాలంటే 80 శాతం క్రషింగ్ జరగాలని చెప్పారు. బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ నడవాలంటే 16 నుంచి 18 వేల ఎకరాల్లో రైతులు చెరుకు పండించాలని తెలిపారు. వంట సాగుకు రైతులు ముందుకు వస్తే విత్తనాలు, డ్రిప్ ఇతర ప్రోత్సాహకాలు అందిస్తామని షుగర్ కేన్ కమిషనర్ మల్సూర్ అన్నారు.

## హైడ్రా మరో కీలక నిర్ణయం..

హైదరాబాద్, జనవరి 4: హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. సమస్యలను పరిష్కరించేందుకు హైడ్రా గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేశారు. ఎల్లుండి (జనవరి 6) నుంచి హైడ్రా ప్రధాన కార్యాలయం బుద్ధ భవన్‌లో హైడ్రా కమిషనర్ రంగనాథ్ . సేవలను అందుబాటులో ఉంచనున్నాయి. ఈ నేపథ్యంలో హైడ్రా గ్రీవెన్స్‌కు సంబంధించి ఫిర్యాదులను స్వీకరించేందుకు అన్ని శాఖల అధికారులు గ్రీవెన్స్‌లో పాల్గొననున్నారు. బుద్ధభవన్‌లో జరుగనున్న ఈ గ్రీవెన్స్‌లో ముఖ్యంగా నాలాలు, చెరువులు, ఇతర ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదులు ఏవి వచ్చినా సరే న్యాయపరంగా ఇబ్బందులు



తొలిసారిగా ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదు స్వీకరించనున్నారు. ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్న 2:00 గంటల వరకు ఫిర్యాదులను హైడ్రా చీఫ్ స్వీకరించనున్నారు. అలాగే వారం రోజుల్లో హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయనున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. హైడ్రా పీఎస్ ఏర్పాటుపై రేపు (ఆదివారం) అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదులను 10 రోజుల్లోపు పరిష్కరించేలా నిర్ణయం తీసుకున్నారు. చెరువులు, కుంటలు, నాలాల ఆక్రమణల ఫిర్యాదులపై హైడ్రా స్పెషల్ ఫోకస్ పెట్టింది. న్యాయ వివాదాలు లేకుండా పకడ్బందీగా ఫిర్యాదులను పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది.

హైడ్రా మరో ముందడుగు వేసింది. ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించేందుకు హైడ్ర గ్రీవెన్స్‌ను ఏర్పాటు చేసింది. ఇకపై హైడ్రా గ్రీవెన్స్ ప్రతీ సోమవారం ఉండనున్నట్లు సమాచారం. దీంతో పాటు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న హైడ్రా పోలీస్‌స్టేషన్ కూడా సంక్రాంతికి ప్రారంభంకానుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఇకపై హైడ్రాకు సంబంధించిన కార్యకలాపాలు పూర్తిగా కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా నిర్వహించేందుకు వీలుగా హైడ్రా కమిషన్ రంగనాథ్ నిర్ణయం తీసుకున్నారు. సంక్రాంతి నుంచి హైడ్రా పోలీస్‌స్టేషన్ ద్వారా కాకుండా వారం నుంచి పది రోజుల్లోపు ఫిర్యాదుదారులు ఇచ్చిన కంప్లైంట్‌లను క్లియర్ చేసే విధంగా హైడ్రా ఓ ప్రణాళికను రూపొందించినట్లు తెలుస్తోంది.

గత నెలలోనే హైడ్రా గ్రీవెన్స్ ప్రారంభంకావాల్సి ఉంది. కొంత ఆలస్యమైనప్పటికీ కూడా హైడ్రా గ్రీవెన్స్‌తో పాటు హైడ్రా పోలీస్‌స్టేషన్ అందుబాటులోకి రానుంది. డీఎస్పీ స్థాయి అధికారి, ఎస్పీ స్థాయి అధికారితో పాటు సీఐలు, ఎస్ఐలు కూడా హైడ్రా పోలీస్‌స్టేషన్‌లో పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండనున్నారు. చెరువుల ఆక్రమణలు, నాలాల కబ్జాలు, కుంటల కబ్జాలపై ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా తక్షణవే పరిష్కరించాలని హైడ్రా నిర్ణయించింది. హైడ్రా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు ఐదువేలకు పైగా ఫిర్యాదు వచ్చాయి. ఇందులో అత్యధికంగా నగర శివారుల ప్రాంతాలైన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల నుంచి ఎక్కువగా వచ్చాయి. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాలకు సంబంధించి స్థానిక ఎమ్మార్వోలు, రెవెన్యూ సిబ్బంది గ్రీవెన్స్‌లో పాల్గొనే అవకాశం ఉంది. వారు హాజరుకానిపక్షంలో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమాచారం ఇవ్వనున్నారు. మరోవైపు ఆక్రమణలపై హైడ్రా మరింత దూకుడుగా ముందుకు పోతోంది. ఇటీవల కాలంలో ఖాజాగూడ, మల్కాజ్‌గిరిలో ఆక్రమణలను హైడ్రా కూల్చివేసింది. హైడ్రా వద్దకు వస్తే తప్పకుండా సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఫిర్యాదుదారుడు అనుకోవాలనే ఉద్దేశంతో హైడ్రా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతోంది.

## చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ .. అప్రమత్తమైన తెలంగాణ వైద్యారోగ్యశాఖ

హైదరాబాద్: చైనాలో హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది.

హెచ్‌ఎంపీవీ (వైరస్ లక్షణాలు ( కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

వ్యాప్తి ఇలా..

దగ్గు, తుమ్ము వల్ల వెలువడే తుంపర్లు వైరస్ బారిన పడిన వ్యక్తులతో సన్నిహితంగా మెలగడం, కరచాలనం, తాకడం వంటి చర్యలువైరస్ వ్యాపించిన ప్రాంతాలను తాకిన తర్వాత నోరు, ముక్కు, కళ్లను తాకితేనివారణ ఇలా..చిన్నపాటి ముందుజాగ్రత్త చర్యలతో ఈ వైరస్ దరిచేరకుండా చూసుకోవచ్చు.సబ్బుతో 20 సెకండ్ల పాటు తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలిశుభ్రం చేసుకోని చేతులతో ముఖాన్ని తాకకుండా చూసుకోవాలి

వైరస్ బారినపడిన వ్యక్తులకు దూరం పాటించాలితరచూ తాకాల్సి వచ్చే పరిసరాలను శుభ్రం చేసుకోవాలివైరస్ బారినపడినవారు దగ్గు, తుమ్ము వచ్చేప్పుడు నోరు, ముక్కును కవర్ చేసుకోవాలి. ఆ తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలి

భారత శక్తి VOICE OF INDIAN

## డాలర్ డ్రీమ్స్ కు కష్టాలు...

అమెరికాలో 1958లో కేవలం 12,000 మంది మాత్రమే ప్రవాస భారతీయులు ఉండేవారు. రానురాను వారి ప్రాముఖ్యత పెరిగి ఇప్పుడు అమెరికా మొత్తం జనాభాలో 1.5% వరకు ప్రవాస భారతీయులు ఉనికిని పొందడం విశేషం. సిఇఒలుగా, సైంటిస్టులుగా, ఆస్ట్రోనాట్లుగా, విధానపర నిర్ణేతలుగా, చట్టసభ సభ్యులుగా ఇలా అనేక రంగాల్లో ప్రవాస భారతీయులు విస్తరిస్తుండటంతో అమెరికాలో పుట్టి పెరిగిన అసలైన అమెరికన్లకు దక్కవలసిన ఉద్యోగాలు, పదవులు ప్రవాసీయులకే దక్కుతున్నాయన్న అపోహలు మొదలవుతున్నాయి. ఇది చివరకు హెచ్1బి వీసాలపై ప్రభావం చూపిస్తోంది. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ 'మాగా' నినాదంతో రెండోసారి విజయం సాధించిన డొనాల్డ్ ట్రంప్‌కు హెచ్1బి వీసాల వివాదం అగ్నిపరీక్షగా మారింది.ప్రవాసీయుడైన ఎలాన్ మస్క్‌కు పెద్ద పీట వేయడం వివాదాస్పదమవుతోంది.ఇది మేక్ అమెరికా గ్రేట్ అగైన్ (మాగా) అన్న ట్రంప్ ప్రధాన నినాదానికి తూట్లు పొడుస్తోంది. న్యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిసియెన్సీ(డిఒజిఇ) అధినేతగా ఎలాన్‌మస్క్, ఎఫ్‌బిఐ డైరెక్టర్‌గా కాష్ పటేల్, పౌరహక్కుల సహాయ అటార్నీ జనరల్‌గా హర్మీత్ కె ధిల్లాన్, జాతీయ ఆరోగ్య సంస్థ డైరెక్టర్‌గా డాక్టర్ జయభట్టాచార్య, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సీనియర్ పాలసీ అడ్వైజర్ శ్రీరామ్ క్రిష్ణన్‌తో పాటు వివేక్ రామస్వామి వంటి భారతీయ మూలాలున్న ఆరుగురిని ట్రంప్ తన యంత్రాంగంలో కీలక స్థానాల్లో నియమించారు. ఇది 'మాగా' నినాదానికి విరుద్ధమని వలసవాద, ఇస్లామిక్ వ్యతిరేక ఉద్యమ నేత లారా లూమెర్ ధ్వజమెత్తుతున్నారు.ట్రంప్ నియమించిన వారిలో శ్రీరామ్ క్రిష్ణన్ చెన్నైకు చెందినవారు. ఇండియా ఫస్ట్ అన్న నినాదానికి ఆయన కట్టుబడి ఉన్నారని, ఇది 'అమెరికా ఫస్ట్' అన్న లక్ష్యానికి వ్యతిరేకమని లారా లూమెర్ ఆగ్రహిస్తున్నారు. అయితే హెచ్1బి వీసాల్లో 70% భారతీయ లే పొందుతున్నారని, వీరంతా భారత్ నుంచి వచ్చే మూడో ప్రపంచ ఆక్రమణదారులని లూమెర్ ఆరోపిస్తున్నారు. హెచ్1బి వీసాదారులు కాంట్రాక్టుగా తీసుకోవడంలో ఎలాంటి ప్రత్యేక నైపుణ్య ప్రమాణాలు కనిపించడం లేదని వ్యాఖ్యానిస్తున్నారు. పైగా ఏటా వారికి 80 వేల డాలర్ల నుంచి 1,20,000 డాలర్ల వరకు చెల్లించుకోవలసి వస్తోందని నిలదీస్తున్నారు. ఈ వాదాన్ని వివేక్ రామస్వామి, ఎలాన్ మస్క్ తదితరులు తిప్పికొడుతున్నారు.వాస్తవానికి ఎలాన్ మస్క్ దక్షిణాఫ్రికా నుంచి అమెరికాకు హెచ్1బి వీసా పైనే వచ్చారు.విదేశీ ప్రతిభతో అమెరికా ప్రయోజనం పొందుతుంది తప్ప అమెరికా వాసుల ప్రయోజనాలకు, హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని మస్క్, రామస్వామి తమ వాదన వినిపిస్తున్నారు. చేతిలోపైసా లేకుండా అమెరికాకు వలస వచ్చిన గొప్ప ఇంజినీర్ నికోలా టెస్లా స్ఫూర్తితోనే తన కారుకు టెస్లా అని పేరు పెట్టినట్టు మస్క్ గొప్పగా చెప్పుకున్నారు. అమెరికాలో విద్యుత్ విప్లవానికి నికోలా టెస్లా మూలకారకుడని మస్క్ ఉదహరించారు. అమెరికాకు సమర్థత కలిగిన ప్రజలు కావాలని తానెల్లప్పుడూ భావిస్తానని, తెలివైనవారు మన దేశానికి రావాలని, ఇదివరకెన్నడూ లేని స్థాయిలో అమెరికాలో ఉద్యోగాలు రాబోతున్నాయని కొత్త సంవత్సరం సందర్భంగా ట్రంప్ మీడియాతో మాట్లాడడం ఈ సందర్భంగా గమనించాల్సిన విషయం. అమెరికా తక్కువ స్థాయిలో నైపుణ్యం గల గ్రాడ్యుయేట్‌లను తయారు చేస్తున్నందున ఇతర దేశాల నుంచి అమెరికాకు వచ్చే నైపుణ్యం గల వారిని దేశంలోకి అనుమతించడానికి హెచ్1బి వీసా ఉపయోగపడుతుందని మస్క్, వివేక్ రామస్వామి కూడా పేర్కొంటున్నారు.ప్రపంచ దేశాల్లో అమెరికా ఎప్పటికీ మొదటి స్థానంలో ఉండాలంటే ఈ ప్రోగ్రాంకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు. ప్రత్యేక నిపుణులైన విదేశీయులను మరింత తేలికగా నియమించుకోడానికి అమెరికా కంపెనీలకు అవకాశం కల్పిస్తూ బైడెన్ కార్యవర్గం నిబంధనల్లో మార్పులు చేసింది. ట్రంప్ మొదటిసారి పాలనలో వీసాలపై ఉన్న అభిప్రాయాలకు ఇప్పటి వైఖరికి తేడా కనిపిస్తోంది. 2017లో బై అమెరికన్, హైర్ అమెరికన్ అన్న సిద్ధాంతానికి వత్తాసు పలికారు. ఫలితంగా 2015 నుంచి హెచ్1బి వీసాల మంజూరు మందగించింది. 2020లో అమెరికాలోని సంస్థలు విదేశాల నుంచి ఉద్యోగులు, కార్మికులను తెచ్చుకునే విధానానికి ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నిలకడ లేని విధానాలతో మాగా (మేక్ అమెరికా గ్రేట్ అగైన్) మద్దతుదారులు హెచ్1బి వీసా అసలు ప్రయోజనాలను తప్పుగా అర్థం చేసుకునే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ సమస్యను ట్రంప్ ఈసారి ఎలా పరిష్కరిస్తారో చూడాలి. హెచ్1బి వీసాలపై ఆంక్షలు ఎక్కువ చేస్తే అమెరికా కంపెనీలు విదేశాల్లో అనుబంధ సంస్థలను ఏర్పాటు చేయవలసి వస్తుంది. ప్రత్యామ్నాయంగా చైనా, కెనడా వంటి దేశాల వైపు మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడుతుందని మరో అధ్యయనం వెల్లడించింది. ఈ నేపథ్యంలో ట్రంప్ పాలనా యంత్రాంగంలో 'మాగా' గ్రూపు ఆలోచనలను మార్చడానికి భారత ప్రభుత్వం గట్టిగానే పని చేయవలసి వస్తుంది. భారత్‌కు ఆదాయం తెచ్చిపెట్టే దేశాల్లో అమెరికా టాప్‌లో ఉంది. గత ఏడాది 120 బిలియన్ డాలర్ల వరకు భారత్‌కు అమెరికా నుంచి ఆదాయం సమకూరింది. ఈ ఆదాయ ప్రవాహాన్ని భారత్ దొరకబుచ్చుకోగలగాలి. అలాగే అమెరికాను ఆకర్షించడానికి సాంకేతిక నైపుణ్యంలో టాప్‌లో భారతీయులు ఉన్నప్పుడే ఎలాంటి చిక్కులు వీసాల్లో ఎదురుకావు.

==========================

# రోడ్డు భద్రత ప్రమాణాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్

## : రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 04: రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్&బి, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు.

రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల పాఠ్యాంశం లో కూడా పెట్టేలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్డు పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు.

ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విస్తృతంగా జిల్లా ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు,రంగోలి, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారథుల చే గ్రామ గ్రామాన పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను అంబులెన్స్ లో ఏ ఆసుపత్రికి తీసుకెళ్లాలో తెలిపే విధంగా సూచిక వివరాల బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు.జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. జాతీయ రహదార్లు, ఆర్.టి.సి. లలో కంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలి

హైదరాబాద్ జనవరి 4

మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వాహకులు సన్మానించారు.

## కెసిఆర్, కెటిఆర్, జగదీష్‌రెడ్డి జైలుకు వెళ్లకతప్పదు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్ జనవరి 4

కాంగ్రెస్ ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, మాజీ మంత్రులు కెటిఆర్, జగదీష్‌రెడ్డి జైలుకు వెళ్లకతప్పదని జోస్యం చెప్పారు. ఈ ముగ్గురు విషయంలో సిఎం రేవంత్ రెడ్డి ఉదారంగ వ్యవహరిస్తున్నారన్నారు. శనివారం రాజగోపాల్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తానైతే వీళ్లను ఎప్పుడో జైలులో వేసేవాడినని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం లేదని, బిఆర్ఎస్ నేతలు రాష్ట్రాన్ని దోపిడీ చేశారని విమర్శలు గుప్పించారు. మాజీ మంత్రి కెటిఆర్ దిగజారిపోతున్నారని రాజగోపాల్‌రెడ్డి దుయ్యబట్టారు.

## బ్లాస్ట్ జరిగిన ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ఐలయ్య

భువనగిరి

కందుకూరులో ని ప్రీమియర్ ఎక్స్ప్లోజివ్ బ్లాస్ట్ జరిగిన ప్రాంతాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శనివారం పరిశీలించారు. జరిగిన ప్రమాదం పై సమాచారం సేకరించారు. జరిగిన సంఘటనపై దర్యాప్తు చేసి, యాజమాన్యంపై చర్యలు చేపడతామని, యజమాన్యం సరైన సెక్యూరిటీ సిస్టం ఏర్పాటు చేయకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయి.. యాజమాన్యం ధనార్జన పైనే దృష్టి సారించి కార్మికుల సేఫ్టీ పైన అజాగ్రత్త వహిస్తున్నదని అన్నారు.

యజమాన్యం తో చర్చించి కార్మికుల సేఫ్టీ సిస్టం ని ఏర్పాటు చేస్తానని అన్నారు.

====================

## మోంగినిస్ బేకరిలో అధికారులు తనిఖీలు

### బొద్దింకలు, ఎలుకల గుర్తింపు

అల్వాల్:

మచ్చ బొల్లారం మోంగినిస్ బేకరి లో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలుజరిపారు. బొద్దింకలు, ఎలుకల మధ్య కేక్ ల తయారీని గుర్తించారు. కాలం చెల్లిన ఆహార పదార్థాలు వాడుతున్నట్టు గుర్తించారు. ఎక్స్ పైర్ అయిన కోకోనట్ పౌడర్, కేసర్ సిరప్, వెనీలా ఫ్లేవర్ సిరప్, పైన్ యాపిల్ సిరప్ లు సీజ్ చేశారు. అపరిశుభ్రంగా ఉన్న ఫ్రిడ్జ్ లు, ప్లాస్టిక్ డ్రమ్స్ లో కేక్ ల తయారీ నడుస్తోంది. బేకరి కి నోటీసులు జారీ చేశారు. .

====================

# ఎన్నికల హామీలు అమలు చేయాలి:సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్

కరీంనగర్ ప్రతినిధి, జనవరి 4(భారత శక్తి)నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు జె. వెంకటేష్ డిమాండ్ చేశారు. నగరంలోని ముకుందలాల్ మిశ్రా భవన్లో శనివారం పార్టీ జిల్లా కమిటీ సమావేశం గిట్ల ముకుంద రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి కార్పొరేట్ సంస్థలకు ప్రజాధనాన్ని దారా దత్తం చేస్తుందని ఆరోపించారు. కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను ఫిబ్రవరిలో అమలు చేయాలని, రాష్ట్రాల పైన ఒత్తిడి తెస్తుందని దుయ్యబట్టారు. అలాగే రైతాంగం పోరాడుతున్న సమస్యలను పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలని లూటీచేసి అదానీ, అంబానీలకు అప్పచెప్పుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం సంవత్సరానికి కోటి ఉద్యోగాలు భర్తీ చేస్తారని చెప్పి వాటి ఊసే ఎత్తడం లేదనీ గుర్తుచేశారు. ప్రజాస్వామ్యానికి ఆటంకం కలిగించే జమిలి ఎన్నికలను తీసుకువచ్చి అధ్యక్ష తరహా పరిపాలన తీసుకొచ్చేందుకే, ఎన్నికలను ప్రజలపై రుద్దుటానికే ప్రయత్నాలు జరుగుతున్నాయని వివరించారు.. ఇది భారతదేశంలో ఉన్న భిన్న ప్రాంతాలు భిన్న సంస్కృతులు ,భౌగోళిక పరిస్థితులకు తీవ్రమైన ఆటంకం కలిగిస్తుందని చెప్పారు.. అందుకే ప్రజాస్వామ్యవాదులు జెమిలి ఎన్నికల విధానాన్ని వ్యతిరేకించాలని కోరారు. ప్రజలలో మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజా సమస్యలను ఎజెండాలోకి రానీయకుండా బిజెపి పరిపాలన కొనసాగిస్తుందన్నారు ఆరోపించారు. రాష్ట్రంలో గత సంవత్సరం ముందు కాంగ్రెస్ పార్టీ



ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చిందన్నారు..ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి సరిగా లేదని కాలయాపన చేయడం సరైనది కాదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సర కాలం గడిచిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కర్షకులకు రైతు భరోసా ఇవ్వాలని, కార్మికులకు కర్షకులకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా భవిష్యత్తులో జరిగే బడ్జెట్ సమావేశాల్లో రూపకల్పన చేయాలని తెలిపారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జెమిలి ఎన్నికల విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయమని అసెంబ్లీ తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగే ఉద్యమాలలో ప్రజలందరూ కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈనెల 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యులు జి. బీమా సాహెబ్, జిల్లా కమిటీ సభ్యులు సుంకరి సంపత్, నాయకులు ఎడ్ల రమేష్ , జి రాజేశం, నరేష్ పటేల్ , శీలం అశోక్, కే. నాగమణి , కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ ఫీల్డ్ రైతులకు న్యాయం చేయండి



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి4:నాగపూర్ నుండి అమరావతి గ్రీన్ ఫీల్డ్ రోడ్డు కు భూమి పోయిన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయాలని ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులు రాంచందర్ రావు, రాజిరెడ్డి లు ఆవేదన వ్యక్తం చేశారు. హనుమకొండ లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో శనివారం విలేకర్ల తో మాట్లాడుతూ 2019 సంవత్సరం లో మొదటి నోటిఫికేషన్ పడిన రోజు నుండి రైతులకు జీవన్మరణ సమస్య గా మారింది అని, అప్పటి నుండి బాధిత రైతులు అందరు శాసన సభ్యుల ను, పార్లమెంట్ సభ్యుల ను, కేంద్ర మంత్రులను కలిసి మాసమస్య వివరించినా లాభం లేకుండా పోయింది అని అన్నారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చూపించినా పరిగణలోకి తీసుకోవడం లేదు అని, మీరు భూమి ఇవ్వకపోతే పోలీస్ బలగాలతో రోడ్డు వేస్తామని అధికారులు రైతులను అయినా మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు.

మేము అభివృద్ధి కి ఆటంకం కాదు అని గ్రామ గ్రామాన బహిరంగ మార్కెట్ విలువలను పరిగణలోకి తీసుకొని చట్ట ప్రకారం నష్ట పరిహారం 3 రెట్లు కలిపి మా అనుమతి తీసుకొని ఒకే దఫాగా డి. డి. రూపంలో అవార్డు ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమం లో వేణు, సతీష్, రాజేందర్, మనోహర్ రావు, స్వప్న, సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోస్టల్ యూనియన్ క్యాలెండర్ విడుదల





సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, జనవరి 4:పోస్టల్ యూనియన్ క్యాలెండర్ ను సంగారెడ్డి డివిజన్ పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్ విడుదలచేశారు. డివిజన్ ఆఫీస్ లో తనను కలసిన ఎఫ్ ఏన్ పి వో యూనియన్ కు చెందిన గ్రూప్ సి , పోస్ట్ మ్యాన్, ఎం టి ఎస్, జి డి ఏస్ లకు చెందిన నూతన సంవత్సరం 2025 కు చెందిన గోడ పత్రికను పోస్టల్ ఎస్పీ ఎల్ వి మురళి కుమార్, పోస్టల్ ఇన్స్పెక్టర్ రఘువీర్ లు సంయుక్తంగా ఆవిష్కరించారు.క్యాలెండర్ విడుదల కార్యక్రమంలోగ్రూప్ సి అధ్యక్షులు అధ్యక్షులు సుభాష్, కార్యదర్శి విజయ్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ గౌడ్, పోస్ట్మాన్ ప్రెసిడెంట్ వీరేశం, సెక్రెటరీ రాములు, ఏన్ యూ జి డి ఏస్ ప్రెసిడెంట్ నర్సారెడ్డి,సెక్రెటరీ రాజేందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వీరేశం,యూనియన్ నాయకులు అకౌంటెంట్ నాగరాజు, మహేందర్ , సంగారెడ్డి పోస్ట్మాస్టర్ పరమేశ్వర్, శ్రీశైలం, ప్రశాంత్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

# 2024 తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.1,365 కోట్లు..!!



తిరుపతి జిల్లా ప్రతినిధి, జనవరి 04, భారత శక్తి :– గతేడాదికి సంబంధించి తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం, ఇతర వివరాలను టీటీడీ వెల్లడించింది. 2024లో శ్రీవారికి హుండీ ద్వారా రూ.1,365 కోట్ల ఆదాయం సమకూరినట్లు పేర్కొంది. ఏడాది మొత్తం 2.55 కోట్ల మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారని, 99 లక్షల మంది తలనీలాలు సమర్పించారని వివరించింది. 6.30 కోట్ల మంది అన్నప్రసాదం స్వీకరించినట్లు తెలిపింది. ఏడాది మొత్తం 12.44 కోట్ల లడ్డూలు విక్రయించినట్లు టీటీడి స్పష్టం చేసింది.

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

## జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే

## రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి

## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి

## రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), జనవరి 04:దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్‌వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15 వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. మంత్రివర్యులు, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్



రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి గారు ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు. మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్ లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు. మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు. భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు. ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, గత సంవత్సరం వచ్చిన భారీ వరదల నేపథ్యంలో మున్నేరు నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, నిధులపై ప్రణాళిక తయారు చేశామని అన్నారు. గతంలో ఎన్నడు మున్నేరు నది వద్ద లక్షా 70 వేల క్యూసెక్కుల మించి వరద రాలేదని, సెప్టెంబర్ 2024 లో మాత్రం 3 లక్షల 12 వేల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, దీనిని దృష్టిలో పెట్టుకొని 3 లక్షల 50 వేల క్యూసెక్కుల ప్రవాహం సామర్థ్యం, 15 మీటర్ల ఎత్తు , 6 మీటర్ల వెడల్పుతో రూరల్, అర్బన్ ప్రాంతంలో 8.5 కిలోమీటర్ల చొప్పున 17 కిలోమీటర్ల మేర రిటైనింగ్ వాల్ కొరకు శాస్త్రీయంగా తయారు చేశామని అన్నారు. రిటైనింగ్ వాల్ సంబంధించి 234 ఎకరాల 20 గుంటల భూసేకరణలో ప్రభుత్వ భూమి 60 ఎకరాలు 31 గుంటలు ఉందని, ప్రైవేట్ భూముల 173 ఎకరాల 29 గుంటల భూమి ఉందని, 28 నిర్మాణాలు తొలగించాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తా

## పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి





కరీంనగర్ ప్రతినిధి, జనవరి4(భారత శక్తి): నిరుద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్థానని, ఆశీర్వదించాలని పనిచేసి చూపిస్తానని పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్సీ అభ్యర్థి, అల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంథని పట్టణంలోని ఎస్ఎల్బి గార్డెన్ లో మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేలా మారుతి అధ్యక్షతన జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా నరేందర్ రెడ్డి సరస్వతీ దేవికి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందుకు గర్వపడుతున్నానని, పట్టభద్రులకు సేవ చేసుకునేందుకు అవకాశం వచ్చిందని, పట్టభద్రులు అవకాశం కల్పించాలని కోరారు. ఆల్ఫోర్స్ విద్యా సంస్థలు నెలకొల్పి 35 సంవత్సరాలు పూర్తయినట్లు ఆయన పేర్కొన్నారు. గత 35 సంవత్సరాలుగా విద్యార్థులకు సేవ చేస్తూ, వారి ఉన్నత జీవితానికి కృషి చేస్తున్నానని, ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిరుద్యోగుల తరఫున గొంతుకనై పని చేస్తానని పేర్కొన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్లు వచ్చేలా ప్రయత్నం చేస్తానని పేర్కొన్నారు. నిరుద్యోగులు అధైర్య పడవద్దని, పట్టుదలతో చదివి జీవితంలో ఉన్నత స్థితికి రావాలని సూచించారు.

పట్టభద్రుల కోసం, నిరుద్యోగుల సంక్షేమ కోసం ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి నాయకులు అక్కపాక తిరుపతి, నాయకులు బాపు గౌడ్, దహగం శ్రీనివాస్, న్యాయవాదులు సతీష్, అంజన్న, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి పోతురాజు సమ్మయ్య, పాత్రికేయులు గడిపెల్లి అజయ్, మాజీ సర్పంచ్ నారాయణ, విద్యార్థి నాయకులు బెజ్జంకి డిబంగర్, అర్ల సందీప్, చిల్లప్ప గారి సునీల్, ఉపాధ్యాయురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా సీనియర్ అధ్యాపకులు లక్ష్మిని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఘనంగా శాలువతో సన్మానించి సత్కరించారు.

# జిల్లాలో ఈ నెల 7న మెగా జాబ్ మేళా



ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 03 (భారత శక్తి): ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (%జు+వీవీ%) ఎంప్లాయ్మెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా జనవరి 7 న (మంగళవారం) ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి గ్రామ పరిధిలోని సోమలగడ్డ క్రాస్ రోడ్ పి ఎస్ ఆర్ గార్డెన్స్ నందు అర్హత, ఆసక్తి గల యువతీ, యువకులకు వివిధ ప్రైవేటు కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మెగా జాబ్ మేళాను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ మెగా జాబ్ మేళా ను పంచాయితీరాజ్, గ్రామీణ అభివృద్ధి మంత్రి దనసరి అనసూయ (సీతక్క) చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి నుండి పీజీ వరకు ఉత్తీర్ణత అయిన వారికి వివిధ 50 ప్రైవేటు కంపెనీల నందు నేరుగా ఉద్యోగాలు కల్పిస్తూ, 30 రోజులు శిక్షణ ఇచ్చి అనంతరం ఉద్యోగ అవకాశం కల్పించే సంస్థలు ములుగు మెగా జాబ్ మేళాకు హాజరై వివిధ సెక్టార్లు లిఐటీ సెక్టర్, నెట్వర్క్ ఇంజనీర్, బ్యాంకింగ్ సెక్టార్ ,ఫార్మసీ మెకానికల్ ఇంజనీర్, నెట్వర్క్ ఇంజనీర్, క్వాలిటీ ఇంజనీర్, క్వాలిటీ మెకానికల్ ఇంజనీర్, అసెంబ్లీ ఆపరేటర్ ఎం. ఐ .ఎస్. ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ ఫైనాన్స్ ఇంటర్న్షిప్, ఆడిట్ అసిస్టెన్స్, సేల్స్ ఎగ్జిక్యూటివ్, మిషన్ ఆపరేటర్, జూనియర్ అసిస్టెంట్, ఫీల్డ్ టెలికాలర్, కస్టమర్ సేల్స్, సెక్యూరిటీ గార్డ్, సేల్స్ ఆఫీసర్, స్కాన్ కోడ్ అసిస్టెంట్, డెలివరీ బాయ్స్ మొదలగు సుమారు 10 వేల ఉద్యోగాలకుపైగాప్రైవేట్ సంస్థల ద్వారా భర్తీ చేసి రాష్ట్రంలోని వివిధ పట్టణ ప్రాంతాలలో నెలకొని ఉన్న ప్రైవేటు కంపెనీలలో ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకుల ద్వారా ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు కంపెనీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ మెగా జాబ్ మేళా అవకాశాన్ని ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

# డైరీ అక్రమాలపై ఆందోళన చేస్తాం

## స్థానిక ఎన్నికల్లో సిపిఐ ఓటరు పోరుకు సిద్ధం: పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి

కరీంనగర్ ప్రతినిధి, జనవరి 4(భారత శక్తి):కరీంనగర్ డైరీ వ్యర్థ పదార్థాల వల్ల ప్రజల ప్రాణాలు హరిస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని, అందుకోసం వారి అక్రమాలపై ఆందోళన చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ ఒంటరి పోరుకు సిద్ధపడుతోందని పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి స్పష్టం చేశారు. బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పైవిధంగా మాట్లాడారు. నగరంలోని




పద్మనగర లోని పాల డైరీ వ్యర్థ పదార్థాల కారణంగా ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోపించారు. డైరీలో సామర్థ్యం ఉన్న యంత్రులు లేకపోవడంతో వ్యర్థాలు బయటకు వస్తూ భూగర్భ జలాల్లో కలిసిపోవడంతో ప్రజలు, గర్భిణీ స్త్రీలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యర్థ పదార్థాలతో పుట్టే పిల్లలు పుట్టుకతోనే వికలాంగులుగా మారే ప్రమాదం ఉందన్నారు. డైరీ కేపాసిటీకి మించి పాలు తయారు చేస్తుండటంతో ఈ వ్యర్థ పధర్తాలు బయటి మురికి కలువల్లోకి వస్తున్నాయని ఆరోపించారు. వెంటనే జిల్లా కలెక్టర్ ను కలిసి డైర్ని పర్యవేక్షించి, చర్యలు తీసుకోవాలని కోరడం జరుగుతుందని చెప్పారు. లేని పక్షంలో ప్రజల ప్రాణాలు కాపాడటానికై సిపిఐ ఉద్యమాలు చేపట్టానికి సిద్ధపడుతుందని హెచ్చరించారు. గతంలో గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్నపుడు డైరికి తక్కువగా టాక్స్ వేసే వరని, ప్రస్తుతం నగర పాలక సంస్థ పరిధిలో ఉందని, డైరీపై ఎంత టాక్స్ వేస్తున్నారో, ఎంత పెరిగిందో , ఎంత చెల్లించారో మేయర్, కమిషనర్ , అధికారులు ప్రజలకు బహిర్గతం చేయాలనీ వెంకటస్వామి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో నేటికీ సిపిఐ స్నేహపూర్వకంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీకి బలమున్న చోట పోటీ చేయడానికి సిద్ధమవుతామను స్పష్టం చేశారు. సిపిఐ 100ఎండ్లలోకి అడుగిడిన నేపథ్యంలో గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేసుకుంటూనే ఒంటరిగా నైన పోటీ చేస్తామన్నారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమ్మె చేస్తున్న వారిని ప్రభుత్వం విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయడాన్ని విరమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు కొయ్యాడ సృజన్ కుమార్ , నాయకులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, టేకుమల్ల సమ్మయ్య, పైడిపల్లి రాజు, కంది రవీందర్ రెడ్డి, బోనగిరి మహేందర్ లు పాల్గొన్నారు.

# మైనారిటీ నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తుల ఆహ్వానం

కడప, భారత శక్తి ప్రతినిధి, జనవరి 4:సీడ్ ఏపీ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ మైనారిటీ యువత నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య తెలియజేశారు. వై.ఎస్.ఆర్. కడప, అన్నమయ్య జిల్లా లోని అర్హులైన ఆసక్తి కలిగిన మైనారిటీ నిరుద్యోగ యువత (ముస్లిం, క్రైస్తవులు, సిక్కులు, బౌద్ధులు, పార్శీలు, జైనులు) తమ వివరాలను లో దరఖాస్తు చేసుకోవలసినదిగా కోరడమైనది. ట్రాన్స్ఫర్టేషన్, కెరీర్ కౌన్సిలింగ్ లో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. దరఖాస్తు తో పాటు సంబంధిత నకలు జతచేసి మూడు కాపీలను కార్యనిర్వాహక సంచాలకులు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్, “%ణ%” బ్లాక్, న్యూ కలెక్టరేట్, కడప. పిన్ కోడ్ 516004 సమర్పించవలెను. ఇతర వివరాలకు కార్యాలయపు పనివేళలో ఫోన్ నెంబర్ 08562 241137 5 సంప్రదించవలసినదిగా కోరడమైనది.

# బహుజన సమాజానికి తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే: సి పి ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



కరీంనగర్ ప్రతినిధి, జనవరి 4(భారత శక్తి):దేశంలో అణగారిన, పేద, బడుగు, బలహీన వర్గాలకు అక్షరాలు నేర్పిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు, అభ్యుదయవాది , సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి కొనియాడారు.సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకుని సీపీఐ జిల్లా కార్యాలయంలో ఆమె చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామితో కలిసి పూల మాలవేసి ఘనంగ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీల అభివృద్ధి అని నమ్మి బాలికల కోసం దేశంలో మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించిన వీర వనిత సావిత్రిబాయి పూలే అన్నారు.మహారాష్ట్రలోని సతరాజిల్లా ఖండాల తాలూకా నయాగం గ్రామంలో 1831 జనవరి 3న సావిత్రిబాయి పూలే జన్మించారని, 9 సంవత్సరాల వయస్సులో జ్యోతిరావు పూలేను 1840 సంవత్సరంలో వివాహం చేసుకొని నిరక్షరాస్యులుగా ఉన్న ఆమెకు భర్త మొదటి గురువుగా మారి ఆమెకు అక్షరాలు నేర్పడంతో అట్టడుగు వర్గాలు మహిళలకు చదువు చెప్పేందుకు ఆమె ఎంతగానో కృషి చేసిందని గుర్తుచేశారు.స్త్రీలను చైతన్య పరచడానికి బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతి సహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిపిందని దేశంలో మహిళలు సావిత్రి బాయి పూలే ను ఆదర్శంగా తీసుకోవాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ సామాజిక ఉద్యమకారినిగా ఉపాధ్యాయురాలిగా సంఘసంస్కర్త గా రచయిత్రిగా సావిత్రిబాయి అనేక రూపాలలో ప్రజలకు సేవ చేసిందని, లక్షలాదిమంది అమ్మాయిలు చదువు ద్వారా తమ జీవితాలను మార్చుకుంటున్నారంటే అందుకు కారణం సావిత్రిబాయి అన్నారు. అడుగడుగున అవాంతరాలను అడ్డంకులను ఎదుర్కొని సావిత్రిబాయి ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. సావిత్రిబాయి జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవం గా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# లక్షల రూపాయల హుజూర్ నగర్ ప్రజల ధనం వృధా

## దర్గాగా ఫుట్‌పాత్ కబ్జా చేసినా పట్టించుకోని మున్సిపల్ అధికారులు

## ఫుట్ పాత్ లపై ఏర్పాటుచేసిన గ్రిల్స్ మాయం











సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 04:సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఫుట్ పాత్ లు కనుమరుగైపోయాయి అనడంలో ఎలాంటి ఆశ్చర్యం లేదు. మున్సిపల్ పాలకవర్గం అధికారంలోకి వచ్చి ఐదు సంవత్సరాలు పూర్తికావస్తున్నా 2021 కరోనా సమయంలో యుద్ధ ప్రాతిపదికన లక్షల రూపాయల ఖర్చు పెట్టి ఫుట్ పాత్ లు నిర్మించి, వాటికి గ్రిల్స్ ఏర్పాటు చేసి చివరకు లక్షల రూపాయల హుజూర్ నగర్ ప్రజల ధనాన్ని వృధా చేశారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఫుట్ పాత్ లపై అక్రమ వ్యాపారాలు ఒకవైపు, మరోపక్క వ్యాపార సముదాయాలకు అండగా ఫుట్ పాత్లు ఉపయోగపడుతున్నాయే కానీ హుజూర్ నగర్ మున్సిపల్ ప్రజలకు ఉపయోగపడిందే లేదు. మున్సిపల్ అధికారులకు మౌఖికంగా ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలే లేవు. మున్సిపాలిటీలో పని చేసే అధికారులు కూడా పాలకవర్గం మన్ననలు పొందటానికి మాత్రమే పనిచేయడం కళ్ళకు కట్టినట్టుగా కనబడుతుంది. ప్రతిరోజు రోడ్లు శుభ్రం చేసేటప్పుడు చెత్త సేకరణ చేసేటప్పుడు, వివిధ రకాల పనులు నిమిత్తం మున్సిపల్ సిబ్బంది ఇదే రోడ్లపై తిరుగుతున్న వారి కళ్ళకు ఫుట్ పాత్ ల ఆక్రమణలు కనబడక పోవటం శోచనీయం.మీడియా ప్రతినిధులు ఫోన్ చేసి అడిగితే ఆక్రమణలు తొలగించడం జరుగుతుందని అంతటితో కథ సమాప్తం అవడం పరిపాటిగా మారాయి. ఎక్కడ అక్రమాలు జరిగినా అక్కడ మున్సిపల్ కౌన్సిలర్ చెప్పలేదని, కౌన్సిలర్ ఆపమన్నాడని, ప్రజా ప్రతినిధి షాపులంటూ చెప్పుకుంటూ స్థానిక హుజూర్ నగర్ ప్రజలకు సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు.ఆక్రమణ వల్ల ప్రజల రాక పోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది.నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్లో అనేక షాపింగ్ కాంప్లెక్స్ లకు అసలు పార్కింగ్ సౌకర్యమే లేకపోవడం, ఫుట్ పాత్ యదేచ్ఛగా ఆక్రమణ జరగడం, వినియోగదారులు రోడ్డుకు ఇరువైపులా తమ టూ వీలర్స్ పార్కింగ్ చేయడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలతో తరచూ ప్రమాదాలతో పాదాచారులు,వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నా మున్సిపల్ అధికారులకు కనబడకపోవడం, మున్సిపాలిటీ పరితనానికి నిదర్శనమని చెప్పవచ్చు. మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు ఫుట్ పాత్ లను ఆక్రమించి తమ వస్తు సామగ్రిని బోర్డులను ఫుట్ పాత్ పైన పెట్టుకొని మున్సిపాలిటీ స్థలాన్ని తమ సొంత జాగీరులా అనుభవిస్తూ వ్యాపారాలు సాగించడంతో ట్రాఫిక్ సమస్యలతోప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు హుజూర్ నగర్ పట్టణంలోని కొత్త బస్ స్టాండ్, ఇందిరా చౌక్, పబ్లిక్ క్లబ్, కోర్టు, పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, పాత బస్ స్టాండ్, ఉస్మానియా మస్జిద్ కాంప్లెక్స్ తో పాటు లింగగిరి రోడ్డులో 90 శాతం వరకు ఫుట్ పాత్ లను ఆక్రమించి గ్రిల్స్ లను తొలగించియదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపై ట్రాఫిక్ కిక్కిరిసిపోయి స్కూల్ విద్యార్థులు, ఉద్యోగస్తులు,సామాన్య ప్రజల బాధ వర్ణనాతీతం. స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండల తోనే ఫుట్ పాత్ వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జా దారులు ప్రభుత్వ స్థలం ఆక్రమించి దర్జాగా ఫుట్ పాత్ వ్యాపారాలు చేసుకుంటున్నా మున్సిపల్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఫుట్ పాత్ లపై వెలుస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలకు సక్రమ విద్యుత్ మీటర్లు ఎలా ఇస్తారని విద్యుత్ శాఖా అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ఫుట్ పాత్ పై వ్యాపారాల కట్టడికి చేసి ప్రజలు ఫుట్ పాత్ ల పై నడిచే విధంగా తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# స్ప్రింగ్ ఫెస్ట్ తన 66వ ఎడిషన్‌తో తిరిగి వచ్చింది.











ఐ ఐ టి ఖరగ్ పూర్, ప్రత్యేక ప్రతినిధి, జనవరి 4:స్ప్రింగ్ ఫెస్ట్ భారతీయ సాంకేతిక సంస్థ ఖరగ్‌పూర్ యొక్క వార్షిక సాంస్కృతిక మరియు సామాజిక ఉత్సవం. ఆన్‌లైన్‌లో 2 మిలియన్లకు పైగా చేరుకతో, స్ప్రింగ్ ఫెస్ట్ ఆసియాలో అత్యంత భారీ సాంస్కృతిక ఉత్సవాలలో ఒకటిగా విద్యార్థులచే పూర్తిగా నిర్వహించబడుతుంది. దేశంలోని 800కు పైగా ప్రధాన కాలేజీల నుండి ఉత్సాహభరితమైన విద్యార్థులు ఈ మూడురోజుల మజిలీ కోసం ఖరగ్‌పూర్‌కు తరలివస్తారు. స్ప్రింగ్ ఫెస్ట్ 2024, 26-28 జనవరి 2024 తేదీల్లో, తన 65వ ఎడిషన్‌ను ఘనంగా జరుపుకుంది. స్ప్రింగ్ ఫెస్ట్ 66వ ఎడిషన్ జనవరి 24 నుండి జనవరి 26, 2025 వరకు జరగనుంది.స్ప్రింగ్ ఫెస్ట్ విజయవంతంగా "హిచ్ హైక్" అనే దేశవ్యాప్త ప్రిలిమినరీ రౌండ్‌ను నిర్వహించింది, ఇది నృత్యం, నాటకం, సంగీతం, ఫ్యాషన్ మొదలైన అనేక కళాత్మక కార్యక్రమాలను కలిగి ఉంది. ఈ ఉత్సాహభరిత ఈవెంట్ దేశంలోని 10 ప్రముఖ నగరాల్లో జరిగింది: ఢిల్లీ, ముంబై, పుణే, బెంగళూరు, హైదరాబాదు, అహ్మదాబాద్, విశాఖపట్నం, లక్నో, జైపూర్, చండీగఢ్. ఈ ప్రిలిమ్స్‌కు తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించిన న్యాయమూర్తులకు స్ప్రింగ్ ఫెస్ట్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుంది. పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహం మరియు నిర్వాహక బృందం కృషితో ఈ వేడుక మరింత రసవత్తరంగా సాగింది..ప్రిలిమ్స్ అనంతరం, నృత్యం, నాటకం, సంగీతం, ఫ్యాషన్, సాహిత్య పోటీలు తదితర అంశాలకు కోల్‌కతా, భువనేశ్వర్, పట్నా, రాంచీ, గౌహతి, రాయ్‌పూర్ నగరాల్లో ఎలిమినేషన్ రౌండ్లు నిర్వహించబడతాయి. ఈ పోటీల్లో పాల్గొనాలని ఆసక్తి కలిగిన విద్యార్థులు లేదా సాంస్కృతిక అకాడమీలు వెబ్‌సైట్‌ను సందర్శించి ముందుగానే తమను తమ ఇష్టమైన ఈవెంట్లకు నమోదు చేసుకోవచ్చు.ఇందులో ప్రత్యేకంగా, దేశవ్యాప్త రాక్ బ్యాండ్ పోటీ %-% "బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ %-% వైల్డ్‌ఫైర్" గురించి తెలియజేస్తున్నాం. ఇది ముంబై, బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా, షిల్లాంగ్ నగరాల్లో జరగనుంది, మరియు విజేతలకు 1.5 లక్షల రూపాయల నగదు బహుమతి ఉంది. తమ ప్రతిభను ప్రదర్శించి, స్ప్రింగ్ ఫెస్ట్ చరిత్రలో గుర్తింపు పొందాలనుకునే బ్యాండ్లు ద్వారా తమను నమోదు చేసుకోవచ్చు.

స్ప్రింగ్ ఫెస్ట్‌లో మొత్తం 13 వర్గాలకు చెందిన 130కిపైగా పోటీలు జరుగుతాయి, ఇందులో దేశంలోని అత్యుత్తమ ప్రతిభావంతులు పాల్గొంటారు. ఈ పోటీల మొత్తం బహుమతి విలువ రూ. 35 లక్షలు. ప్రతి ఏడాదీ, స్ప్రింగ్ ఫెస్ట్ కొత్త కార్యక్రమాలను పరిచయం చేస్తుంది, అవి మీ సృజనాత్మకతను పదిలపరచడమే కాకుండా మీలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో సహాయపడతాయి. గత ఏడాది, స్ప్రింగ్ ఫెస్ట్ సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమం "ప్రబల్ %-% ఫైటింగ్ స్ట్రాంగర్, వన్ సెల్ అట్ ఎ టైమ్" ప్రారంభించి సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో ముందడుగు వేసింది.స్ప్రింగ్ ఫెస్ట్ యొక్క ప్రధాన ఆకర్షణ స్టార్ నైట్స్. శాన్, సునిధి చౌహాన్, విశాల్-షేఖర్, కింగ్, న్యూక్లియా, ఫర్హాన్ అక్తర్, అమిత్ త్రివేది వంటి ప్రఖ్యాత గాయకులు మరియు అంతర్జాతీయ బ్యాండ్లతో ఇంతకుముందు స్ప్రింగ్ ఫెస్ట్ విజయవంతమైన ప్రదర్శనలు జరిపింది. ఈ సాంస్కృతిక పండుగను మిస్ కావడం మీకో పెద్ద నష్టమే అవుతుంది.మరిన్ని వివరాల కోసం వెబ్‌సైట్‌ను లేదా స్ప్రింగ్ ఫెస్ట్ ఫేస్‌బుక్ పేజీని సందర్శించండి.

# కక్షపూరితంగా కిరాయిదారులకు కృషిభవన్ నిర్వహణదారులదే ఆటంకం

## వేధింపులకు గురి చేస్తున్నారని కిరాయిధారుల ఆవేదన



కరీంనగర్ ప్రతినిధి, జనవరి 4(భారత శక్తి):ఎన్నో ఏళ్లుగా ఈ షట్టర్లలో కిరాయికి ఉంటున్నారు.. మీరు కాలిచేయాలని మూడు నెలల ముందు నోటీసులు ఇచ్చి తెలియజేయాలి.అది లేదు అతీగతీ లేదు.అర్ధంతరంగా కాలిచేయాలని వేధింపులకు గురిచేస్తు మా పనులకు ఆటంకం కలిగిస్తున్నారు.వారు మాపై కక్షపూరితంగా కిరాయుధారులు ఎట్లైన కాలిచేయలని కంకణం కట్టుకొని వెళ్లగొట్టడానికి నాన ప్రయత్నాలు చేస్తున్నారు...ఈ మానవ విలువలు మంట కలిపిన కృషి భవన్ నిర్వహణదారులపై ప్రత్యేకంగా అందిస్తున్న వివరాలు.కరీంనగర్ నగరంలోని కలెక్టరెట్ రోడ్డులో ఉన్న కృషి భవన్ లో కిరాయికి ఉన్న కిరాయి దారులను ఆటంకాలు కలిగిస్తూ మనోవేదనకు గురి చేస్తున్నారు. శనివారం రోజున ఆ






యొక్క షట్టర్ లను, నీళ్లతో నిండిన రూములను, నీళ్లు పడి చెడిపోయిన కంప్యూటర్లను, ఫర్నిచర్ ఇతర సామాగ్రి పూర్తిగా నీళ్ళతో నిండిపోయిందనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..ఈ చేయిపోయిన పరికరాలను చూసి అక్కడి వారు అచ్చర్యానికి గురికావడం జరిగింది. మానవ విలువలు పూర్తిగా మంటగలిసే విధంగా షట్టర్ పై కప్పుకు రంధ్రం చేసి అందులో నుండి నీళ్లు వదిలిపెట్టి ఆఫీసులోని సామాగ్రి విలువైన పేపర్స్ డాక్యుమెంట్ను పూర్తిగా నీటి మయం చేయడం ఎంతవరకు సబబని ఆరోపిస్తున్నారు. ఇలచేయడాన్ని తీవ్రంగా ఖండించాలని ప్రజలు అంటున్నారు. ఒక షెటర్లో పొల్యూషన్ సెంటర్, మరో షటర్ లో ఆటో కన్సల్టెన్సీ కార్యాలయం ఉందని వీరు ఉపాధి లేక స్వయం ఉపాధితో పనిచేసుకుంటూ జీవనం గడుపుతున్నారని వీరి యొక్క పనులకు ఆటకం కలగజేస్తూ గత 3 నెలల నుండి మానసికంగా వేధింపుల కు గురి చేస్తూ, ఒత్తిడీలు, భయభ్రాంతులకు కలుగజేస్తూ మానవత్వన్ని పూర్తిగా మరిచిపోయి నిర్ధాక్షణంగా ప్రవర్తిస్తున్న కృషి భవన్ నిర్వహణదారులపై జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దీంతో పాటు వీరి షట్టర్ల ముందు చెత్తాచెదారం,షెటర్ కు అడ్డంగా ఇటుకలు, గోవా కట్టలు కట్టి పూర్తిగా షట్టర్ కనబడకుండా మూసివేసే కుట్రలు చేయడం దుర్మార్గమైన చర్య అని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో కిరాయిదారులు పలుమార్లు కలెక్టర్ కి విన్నవించిన పట్టించుకునే నాధుడు లేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్థలము ఇచ్చి భవనానికి నిధులు కేటాయించి నిర్మిస్తే కొందరు వ్యవసాయ శాఖ రిటైర్ ఉద్యోగ సంఘం నాయకులు తమదే నడవాలని పెత్తనం చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి ఈ యొక్క సమస్యను పరిష్కరించి నిరుద్యోగుల జీవితాలను కాపాడాలని కోరుతున్నారు.కిరాయిదారులను ఇబ్బందులు గురిచేస్తున్న వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలోసిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు.అలాగే జిల్లా అధకారులు దృష్టి సారించి బాధితులను ఆదుకోవాలని కసిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజులు డిమాండ్ చేశారు.

# చాయ్ అదుర్స్: పొంగులేటి

**- ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీ స్టాల్ ను ప్రారంభించిన మంత్రి**

ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 04:ఏరా చెల్లమ్మ... నీదేనా రా షాప్... ఏం రెడీ చేసావ్.... టీ చేశావా....ఇవ్వు ... వాహ్ భలే ఉంది రా చాయ్ అంటూ ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో టీ స్టాల్ ఏర్పాటు చేసిన మహిళను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభినందించారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన ఆ టీ స్టాల్ ను శనివారం మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘు రాం రెడ్డి తో కలిసి ప్రారంభించారు. మహిళలు స్వశక్తి తో ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పేరుతో రుణాలు ఇప్పించి ప్రోత్సహిస్తుందని తెలిపారు.



# ప్రభుత్వ వెనుక బడిన తరగతుల బాలుర వసతి గృహం మాచారెడ్డిలో హెల్త్ క్యాంపు



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 04: శనివారం ఉదయం 10.00 గ. సమయంలో ప్రభుత్వ వెనుక బడిన తరగతుల బాలుర వసతి గృహం మాచారెడ్డి నందు డాక్టర్ ఆదర్శ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో (46) మంది విద్యార్థులు, హెచ్ డబ్ల్యూ ఒ చక్రధర్, హాస్పిటల్ సూపరిండెంట్ వెంకటేశ్వరరావు , ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి :సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 04:సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ సమస్యల పరిష్కారం కొరకు రాష్ట్ర సివిల్ సప్లై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గత నాలుగు రోజుల నుండి సివిల్ సప్లై హమాలీ ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలు కొనసాగుతుండగా శనివారం హుజూర్ నగర్ సివిల్ సప్లై హమాలీ లు చేస్తున్న సమ్మెకు భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ సమితి సంఘీభావం మద్దతు తెలియజేసింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కంబాల శ్రీనివాస్ మాట్లాడుతూ వారి న్యాయమైన కోరికలను తక్షణమే తీర్చాలని, గత సంవత్సరం జరిగిన వడంబడిక ప్రకారం ఆనాడు ఎలుబడిన జీవోని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే ప్రజా పంపిణీ వ్యవస్థ రాష్ట్రంలో నాలుగు రోజులుగా ఎలాంటి పంపిణీ చేయకపోవడంతో నిరుపేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు, తమ ఆరోగ్యం బాగో లేకుంటే ఆరోగ్యం బాగు చేసుకోవడం కొరకు ఈఎస్ఐ కార్డు కావాలని కోరటం సామాన్యమైన కోరిక అని వారన్నారు.




న్యాయమైన కోరికలను సివిల్సప్లై మంత్రివర్యులు జోక్యం చేసుకొని సమస్యల పరిష్కరించి ప్రజా పంపిణీ కార్యక్రమాన్ని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సిజిల్లా అధ్యక్షులు జడశ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, బానోత్ సైదులు, జక్కుల మల్లయ్య,పానుగోతు గోపి, బానోత్ బిక్షం, బెల్లంకొండ రామ్మూర్తి, చక్రాల వెంకటేశ్వర్లు,గొల్ల గోపు వీరేశం, ములకపల్లి రాము తదితరులు పాల్గొన్నారు.

# జిఎం ను కలిసిన టీబీజీకేఎస్ నాయకులు.



మందమర్రి (భారత శక్తి) జనవరి 4:టీబీజీకేస్ ఏరియా ఉపాధ్యక్షులు మేడిపల్లి సంపత్ ఆధ్వర్యంలో శుక్రవారం మందమర్రి ఏరియా జిఎం దేవేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మందమర్రి ఏరియా మనుగడ కొరకు ఏరియాలో నూతన గనుల ఏర్పాటు, మందమర్రి ఏరియాలో గనుల ఓసి లలో ఉన్న పలు సమస్యలను కార్మికుల సొంతింటి కళ నెరవేర్చాలని జిఎం దృష్టికి తీసుకెళ్లాడం జరిగిందని అన్నారు. జిఎం సానుకూలంగా స్పందించారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జంగిల్ రవీందర్, సెంట్రల్ కమిటీ మెంబర్లు బాపూరావు, రమణ, వర్క్ షాప్ ఫిట్స్ సెక్రెటరీ కొండలరావు, సీనియర్ నాయకులు దాసరి శ్రీనివాస్,ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి: వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)జనవరి 4: ప్రజలు అందించే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం లింగాల ఘన్పూర్ పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరుచేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.

ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసుల వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ను అడిగి తెలుసుకున్నారు.

అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణ కై రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాల్లో హెచ్చరిక సైన్ బోర్డులను



ఏర్పాటు చేయాలని, అలాగే దొంగతానాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని. కేసుల దర్యాప్తు విషయం అలసత్వం వహించొద్దని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగించాలి. ఫిర్యాదు వచ్చి వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గాటుగానే పోలీసులు. నీజాయితీ తో పనిచేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. చివరగా పోలీస్ కమిషనర్ చేతులమీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ తనిఖీల్లో డీసీపీ రాజమహేంద్రనాయక్, ఘన్పూర్ ఏసీపీ భీం శర్మ , సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్.ఐ శ్రవణ్ కుమార్ తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# రన్నింగ్ పోటీలో కామారెడ్డి జిల్లా తరపున ఉత్తమ ప్రతిభ కనబర్చిన గెరిగంటి లక్ష్మినారాయణ

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 04: 11వ



తెలంగాణ స్టేట్ నేషనల్ రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ - 2025 పోటీల్లో భాగంగా ఈరోజు హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీలలో భాగంగా శనివారం ఉదయం జరిగిన 10 కిలోమీటర్ల రన్నింగ్ పోటీలో పాల్గొన్న గెరిగంటి లక్ష్మినారాయణ, కామారెడ్డి జిల్లా తరపున 45ంవయస్సు వారిలో 10 కిలోమీటర్ల దూరాన్ని 47 నిమిషాల్లో కంప్లీట్ చేసి రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న 33 జిల్లాల వారిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి 4వ స్థానంలో నిలిచారు.

# కలెక్టరేట్ లో లూయిూ బ్రెల్ 216 వ జన్మదిన వేడుకలను నిర్వహించిన జిల్లా కలెక్టర్

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, జనవరి 04: శనివారం కలెక్టరేట్ లో లూయిూ బ్రెల్ 216 వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల సౌకర్యార్థం విద్యను అభ్యాసించుటకు బ్రెయిలీ లో అక్షరాలను కనుగొన్న వ్యక్తి అని అన్నారు. దివ్యంగులకు, అంధులకు ప్రభుత్వం చేయూత నిస్తున్నదని తెలిపారు. ఎన్నికల్లో అంధులు తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు బ్రెయిలీ లిపి లో బ్యాలెట్ పేపర్ ను కూడా ఎన్నికల కమీషన్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా గ్రంథాలయం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తెలంగాణా రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ వారిచే బ్రెయిలీ లిపి లో ప్రచురించబడిన బ్రేల్ క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి.డి.పి.ఒ. రోచిష్మ , దివ్యంగుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు: రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్

## -రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి

## -జిల్లా హెడ్ క్వార్టర్ లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై భారీ ర్యాలీ





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), జనవరి 04:రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లిమంత్రి మాట్లాడుతూ,లి గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. లిరోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ,లి జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. సమీక్ష లో లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో నెల రోజుల క్రితం రోడ్డు భద్రత ప్రమాణాలపై సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రారంభించామని అన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ క్రాసింగ్ మొత్తం మ్యాప్ చేసుకున్నామని, పిల్లలు రోడ్డు క్రాస్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి టీచర్లకు, పాఠశాలలకు మార్గదర్శకాలు జారీ చేశామని అన్నారు.జిల్లాలోని ఆటో డ్రైవర్ లకు హెల్త్ క్యాంప్ నిర్వహించామని, రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించామని అన్నారు. షాపింగ్ మాల్స్ లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై ప్రచారం చేస్తున్నామని అన్నారు. నూతన నిర్మాణాలకు పార్కింగ్ లేనిది అనుమతి ఇవ్వడం లేదని, షాపింగ్ మాల్స్ లో సెల్లార్లు మాత్రమే పార్కింగ్ చేసేలా చర్యలు చేపట్టామని అన్నారు. జాతీయ రహదారులలో స్పీడ్ లిమిట్ బోర్డులు చేయనున్నట్లు తెలిపారు.అనంతరం జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025 కు సంబంధించిన గోడప్రతిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ వీడియో సమావేశంలో అదనపు డిసిపి నరేష్ కుమార్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, ఆర్ అండ్ బి ఎస్.ఈ. ఎం.బి. హేమలత, ఎన్.హెచ్. ఈఈ యుగంధర్, ఆర్డీఓ జి. నరసింహారావు, ఆర్ అండ్ బి ఈ.ఈ. తానేశ్వర్, నేషనల్ హై వే అధికారిణి కె. దివ్య, మధిర మునిసిపల్ కమిషనర్ ఏ. సంపత్ కుమార్, సత్తుపల్లి, మధిర టి.పి.ఎస్. శ్రీనివాస్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 12,13,14 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ఆశీర్వద సువార్త స్వస్థత సభల గెట్ టూ గెదర్ లో పాంప్లెట్స్ విడుదల

## బిషప్ సాల్మాన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. బి. జోవహర్ పాల్,రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. డా. జలగం జేమ్స్

సూర్యాపేట జిల్లా బ్యూరో (భారత శక్తి) జనవరి 04 :సూర్యాపేట పట్టణ కేంద్రంలోని రెవ. డా. పి. జాన్ మార్క్ డబ్ల్యూ.యం.ఇ చర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ మరియు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభల నిమిత్తం గెట్ టూ గెదర్ మీటింగ్ ఏర్పాటు చేయగా సమావేశం లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, పాస్టర్ బి. జోవహర్ పాల్,రెవ. మిట్టగడుపుల హాజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం




జేమ్స్, రెవ. డా ధరవత్ లాకు నాయాక్ లు ప్రార్ధించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పాంప్లెట్స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్,పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు,పాస్టర్ వి. పిలిఫ్, రెవ. డా. పంది మార్క్,చివ్వేంల అధ్యక్షులు రెవ. గుగులోత్ బాలాజీ నాయక్, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్,పెన్ పహాడ్ అధ్యక్షులు రెవ. డా. డి. జాన్ ప్రకాష్,పాస్టర్ తలకప్పల దయాకర్, పాస్టర్ బానోత్ శామ్యూల్,బానోత్ సుధాకర్,ధరవాత్ నాగు నాయక్,పాస్టర్ యం.రూబెన్,పాస్టర్ కొండేటి లాజర్,సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్త్...ఎవరికి... బెర్త్... ఎవరికి

విజయవాడ, జనవరి 4,రాష్ట్రంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చి ఆరు నెలల పాలనను పూర్తి చేసుకుంది. ఇంకా ఏడాది కూడా కాలేదు. అయితే అప్పుడే రాష్ట్రంలోని మంత్రులను మార్చుతారా? కొంతమందికి ఉద్వాసనం పలికి, కొత్తవారికి అవకాశం ఇస్తారని చర్చ రాష్ట్రంలో ఊపందుకుంది.ఇదే విషయంపై ఇటు కూటమి పార్టీల్లోనూ, అటు ప్రజల్లోనూ విస్తృత చర్చ జరుగుతోంది. దీంతో కూటమి ప్రభుత్వంలోని ప్రధానంగా టీడీపీ మంత్రుల్లో కొంతమందికి గుండెల్లో భయం మొదలైంది. తమ పోస్టు ఉంటుందో, ఊడుతోందని అభద్రతా భావంలో ఉ న్నారు. అయితే రాష్ట్రంలో మంత్రులను మార్చుతారనే చర్చ మంత్రి పదవులు ఆశావహులకు మాత్రం సంతోషాన్ని కలిగిస్తోంది.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పది నెలలు కాకుండానే ఈ చర్చ తెరపైకి వచ్చింది. అయితే దీనికి కొన్ని కారణాలు లేకపోలేదు. రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జలవనరుల శాఖ మంత్రి నిమ్మలరామానాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తదితరులు పనితీరు బాగానే ఉన్నప్పటికీ? కొంత మంది మంత్రులు పనితీరు సరిగ్గా లేదని చర్చ జరుగుతోంది.కొంత మంది మంత్రులను వివాదాలు కూడా వెంటాడుతున్నాయి. విజయనగరం జిల్లాకు చెందిన గజపతినగరం ఎమ్మెల్యే, పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కోనసీమ జిల్లాకు చెందిన రామచంద్రాపురం ఎమ్మెల్యే, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కృష్ణా జిల్లాకు చెందిన నూజివీడు ఎమ్మెల్యే, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వంటి వారిని ఇటీవల వివాదాల చుట్టుముట్టాయి. అన్నమయ్య జిల్లాకు చెందిన రాయచోటి ఎమ్మెల్యే, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వంటి వారు కూడా గతంలో వివాదాలకు కేంద్రం అయ్యారు. దీంతో రాష్ట్రంలో మంత్రుల మార్పు జరుగుతోందని చర్చ జరుగుతోంది.రాష్ట్ర మంత్రివర్గం 26 మందితో ఉండాల్సి ఉండగా, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబుతో సహా 25 మందితో మంత్రి వర్గం ఉంది. ఒక స్థానం ఖాళీగా ఉంది. అది జనసేన స్థానం. దాన్ని జనసేన నేత నాగబాబుతో భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. దీంతో త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగుతోందని చర్చ జరుగుతోంది. ఈ మంత్రి వర్గ విస్తరణలోనే కొంత మందికి మంత్రి పదవి ఉద్వాసన పలికే అవకాశముందని?. కొత్త వారికి మంత్రివర్గంలో చోటు కల్పించనున్నట్లు తెలుస్తోంది.



ఏ సామాజిక వర్గం నుంచి మంత్రిని తొలగిస్తే, ఆ సామాజిక వర్గం నుంచే మరొకరికి మంత్రి పదవి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మంత్రులను మార్చాల్సి వస్తే ఇప్పుడున్నవారిని తొలగించి? టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మాజీ మంత్రులు కళా వెంకట్రావు, పితాని సత్యనారాయణ వచ్చే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది.రాష్ట్రంలో కొంతమంది మంత్రుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం అవుతుంది. ఇటు కార్యకర్తలు, అటు ప్రజలు మంత్రుల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునే సందర్భంలో కొంత మంది మంత్రుల పనితీరు ఆశించినంతగా లేదని స్పష్టం అయింది. అందువల్లనే పట్టుమని పది నెలలు కూడా గడవక ముందే కొంత మంది మంత్రుల పట్ల వ్యతిరేకత మొదలైంది. ఇది ప్రభుత్వానికి, టీడీపీ పార్టీకి నష్టంగా ఉండొచ్చని అభిప్రాయం వ్యక్తం అవుతోంది. వాటిని సరిచేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారు.ఇప్పటికే మంత్రుల పనితీరుపై కూడా ఆయన దృష్టి పెట్టినట్లు సమాచారం. ఎందుకంటే మంత్రి సుభాష్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు క్లాస్ పీకినట్లు ఆడియో రికార్డు సోషల్ మీడియాలో కూడా కొద్దిరోజుల కిందట వైరల్ అయింది. ఇలా మంత్రివర్గ సమావేశాల్లోనూ, ఇతర సమయాల్లో పనితీరు బాగోలేని మంత్రులకు, వివాదాలకు కేంద్ర బిందువు అయిన మంత్రులకు క్లాస్ తీసుకుంటున్నారని తెలుస్తోంది.మంత్రితీరు పని ఎలా ఉ ంది? పని చేయని మంత్రులెవరని సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రిపోర్టు తెప్పించుకున్నట్లు సమాచారం. ఆ నివేదిక ఆధారంగానే ఇద్దరు మంత్రులను తొలగించే అవకాశం ఉందని టీడీపీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది.

# సంక్రాంతికి వస్తున్నారా...రావట్లేదా

విజయవాడ, జనవరి 4, కాలర్ ఎగరేసుకుంటూ తిరిగే కొడాలి నాని ఇప్పుడు కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆయన ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు దూరంగా వెళ్లారు. ఎంతగా అంటే ఆయన కనిపించి కొన్ని నెలలు అవుతుంది. ఓటమి పాలయిన తర్వాత కొత్తలో కనిపించి కొంత హడావిడి చేసినట్లు కనిపించినా తర్వాత మాత్రం ఆయన మళ్లీ గాయబ్ అయ్యారు. ఆయన హైదరాబాద్ కే పరిమితమయ్యారంటున్నారు. ఆయన సన్నిహితులు, అనుచరులు ఎవరైనా కలవాలని భావించినా హైదరాబాద్ కు రావాలని సూచిస్తున్నారంట.ఆయన గుడివాడకు వచ్చికూడా చాలా రోజులయింది. ఇక సంక్రాంతి పండగకు కొడాలి నాని వస్తారా? రారా? అన్న చర్చ కూడా గుడివాడ ప్రాంతంలో జోరుగా సాగుతుంది. ఇక తాజాగా కొడాలి నాని ప్రధాన అనుచరుడు కాళిని పోలీసులు అరెస్ట్ చేయడంతో ఆయనను కూడా అరెస్ట్ చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. గుడివాడలో గెలుపుకోసం తనకు తిరుగులేదనుకున్న కొడాలి నానికి మొన్నటి ఎన్నికల్లో తొలిసారి ఓటమి ఎదురయింది. పార్టీలు మారినా గుడివాడ ప్రజలు కొడాలి నానిని ఆదరించారు. కానీ మొన్నటి ఎన్నికల్లో మాత్రం ఆయనకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. నిజానికి ఆ ఓటమిని తాను కూడా ఊహించలేదు. గుడివాడ ప్రజలు తనను వదులుకోరని కొడాలి నాని పూర్తి విశ్వాసంతో ఉన్నారు. కానీ ప్రజలు మార్పు కోరుకుంటే ఎలాంటి ఫలితాలు వస్తాయో మొన్నటి ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయి. దీనికి ప్రధాన కారణం అభివృద్ధి పనులను పక్కన పెడితే ఆయన వాడిన భాష రాష్ట్ర స్థాయిలో జనంలో పెద్ద చర్చగా మారింది. రచ్చగా మారి అది ఓటర్లపై ప్రభావం చూపిందంటున్నారు.2004 కొడాలి నాని టీడీపీ నుంచి తొలిసారి గుడివాడ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లోనూ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 2014 ఎన్నికలకు వచ్చేసరికి వైసీపీలోకి వెళ్లారు.ఆ ఎన్నికలలో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో మాత్రం వెనిగండ్ల రాము చేతిలో ఓటమి పాలయ్యారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు దాదాపు రెండున్నరేళ్లు మంత్రిగా పనిచేశారు. అయితే ఆయన చంద్రబాబు నాయుడు, ఆయన కుటుంబ సభ్యులపై చేసిన విమర్శలతో జనంలోకి చొచ్చుకుని మరింతగా వెళ్లవచ్చునని అనుకున్నారు కానీ అది రివర్స్ అయింది.




ఆయన మాటలు, బూతులు విన్న వారంతా ఆయనకు వ్యతిరేకంగా ఓటు వేశారు. అందుకే కౌంటింగ్ జరుగుతున్నసమయంలోనే కౌంటింగ్ కేంద్రం నుంచి వెనుదిరిగి వెళ్లిపోయారు. ఇక అప్పటి నుంచి కొడాలి నాని పెద్దగా యాక్టివ్ గా లేరు. ఎందుకంటే ఆయనకు కేసుల భయం పట్టుకుంది. తనను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదు చేస్తారని తెలుసు. ఇప్పటికే కొడాలి నాని అనుచరులు అనేక కేసుల్లో అరెస్ట్ అయ్యారు. ఇదేజిల్లాలో మరో మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబంపై కూడా కేసులు నమోదు అయ్యాయి. దీంతో కొడాలినాని కూడా కొంత కేసుల భయం పట్టుకుందని చెబుతున్నారు. ఇప్పటికే తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తల నుంచి కొడాలి నాని విషయంలో వెనక్కు వెళ్లవద్దంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వత్తిడులు కూడా ఎక్కువయ్యాయంటున్నారు. అదే సమయంలో నారా లోకేష్ రెడ్ బుక్ లోనూ కొడాలి నాని పేరు మొదటి పేజీలో ఉందన్న కామెంట్స్ ఆయనకు నిద్రలేకుండా చేస్తున్నాయి.

# బీజేపీ వర్సెస్ టీడీపీ

అనంతపురం, జనవరి 4, (నజేసీ ప్రభాకర్ రెడ్డి వర్సెస్ నటి మాధవీలత మధ్య మాటల యుద్ధం సాగుతున్న విషయం తెల్సిందే. ఆ యుద్ధం మాధవీలతపై కేసు నమోదు వరకు దారితీసింది. ఈ విషయం ఇప్పుడు ఏపీ పొలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారింది. తాజాగా ఏపీ మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడ స్పందించారు. మాధవీలతకు మద్దతు పలికిన మంత్రి సత్యకుమార్, జేసీకి ఒకరకంగా వార్నింగ్ ఇచ్చారు. అయితే ఉ దయం నుండి జేసీ వర్సెస్ మాధవీలత గురించి మీడియా, సోషల్ మీడియాలో వార్తలు హల్చల్ చేస్తున్నాయి. సోషల్ మీడియాలో అయితే అదిగో అరెస్ట్, ఇదిగో అరెస్ట్ అంటూ వదంతులు వ్యాపిస్తున్నాయి. ఇలా ఈ విషయం హాట్ టాపిక్ గా మారింది.ఇంత జరుగుతుంటే మాధవీలత మాత్రం బాగా నిద్రపోయారట. అదికూడ నిద్ర లేచి చూసేసరికి ఫోన్ నిండా మిస్డ్ కాల్స్ ఉన్నాయట. తన ఫేస్ బుక్ అకౌంట్ ద్వార మాధవీలత స్పందిస్తూ.. తనకు బాగా మైగ్రేన్ తలనొప్పి ఉందని, అందుకు బాగా నిద్రపోయానని ప్రకటించారు. అలాగే తన ఫోన్ కు ఎందరో మీడియా ప్రతినిధులు ఫోన్లు చేశారని, నిద్ర లేచి ఫోన్ చూసి ఖంగుతిన్నట్లు తెలిపారు. వాట్సప్ ఓపెన్ చేసినా కూడ, తన న్యూస్ లే తనకు కనిపిస్తున్నాయని ఇదెక్కడి రాద్ధాంతమంటూ ఆమె తన అభిప్రాయం వ్యక్తం చేశారు. తాడిపత్రిలో దివాకర్ ట్రావెల్స్ కుచెందిన బస్సులు తగలబడటం వెనుక బీజేపీ నేతలున్నారని జేసీప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. డిసెంబర్ 31వ తేదీన మహిళలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తే బీజేపీ నేతలు విమర్శలు చేశారని.. అయినా తాను నిర్వహించానని అందుకే బస్సులు తగులబెట్టారన్నారు. ఈ క్రమంలో ఆయన బూతులు అందుకోవడంతో బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాడిపత్రిలోని పెన్నా నది ఒడ్డున జేసీ పార్కులో డిసెంబర్ 31న వేడుకలు నిర్వహించారు. ఈ పార్కులో నిర్వహించే వేడుకలకు వెళ్లవద్దని మాధవీలత ఓ వీడియో రిలీజ్ చేశారు. అక్కడ మహిళలకు భద్రత లేదని .. జేసీ పార్కు వద్ద గంజాయి, డ్రగ్స్ బ్యాచ్‌లు ఉంటాయని ఆరోపించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ పూర్తి చేసుకుని వెళ్లే సమయంలో మత్తులో వాళ్లు ఏమైనా చేయవచ్చని అన్నారు. మాధవీలత వ్యాఖ్యలపై జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పట్టణ మహిళలకు అవమానం జరిగేలా మాట్లాడారని అన్నారు. మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మాధవీలతపై తాడిపత్రిలో పోలీసు స్టేషన్‌లో రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ డైరెక్టర్ కుంకుం కమలమ్మతో పాటు టీడీపీ మహిళా కౌన్సిలర్లు ఫిర్యాదు చేశారు. ఆమెపై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని కోరారు. జనవరి 2వ తేదీన తెల్లవారిజామున జేసీ బస్సులు దగ్ధమయ్యాయి. షార్ట్ సర్క్యూట్ వల్ల ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తేల్చారు. కానీ ఇది బీజేపీ నాయకుల పనే అని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. జగనే నయం అని.. జగన్ కేవలం తన బస్సులను సీజ్ చేయించారని.. కానీ మీరు మాత్రం బస్సులు తగలబెడుతున్నారంటూ బీజేపీ నాయకులపై ఆరోపణలు చేశారు. ఈ ఘటనపై తాను ఫిర్యాదు చేయనని.. పోలీసులే సుమోటోగా కేసు దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. కూటమిలో ఉంటూ ఇలా మాట్లాడటం తగదని బీజేపీ నేతలు జేసీ ప్రభాకర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ బీజేపీపై జేసీ ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదని మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి ఏం మాట్లాడతారో ఆయనకే తెలీదని విమర్శించారు. జేసీ వ్యాపారాలపై గతంలో ఎన్నో ఆరోపణలు వచ్చాయన్నారు. కూటమిలో ఉన్న బీజేపీపై జేసీ ప్రభాకర్‌రెడ్డి అర్థంలేని వ్యాఖ్యలు చేయడం సరికాదని మంత్రి సత్యకుమార్ తెలిపారు. జేసీ ఆయన వయసుకు తగిన విధంగా నడుచుకోవాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు.

# ఒకరికి ఒకరు.... కొనసాగుతున్న స్నేహబంధం

కాకినాడ, జనవరి 4, ఆంధ్రప్రదేశ్ లో శాసనసభ ఎన్నికలకు ముందు అనేక ఊహాగానాలు వినిపించాయి. చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ కలవబోరని దాదాపు చాలా మంది అంచనా వేశారు. బీజేపీ ఏదో ఒకటి చేసి కూటమి ఏర్పాటు కాకుండా చూసుకుంటుందన్నభరోసాలో దిలాసాగా వైసీపీ నేతలు కూడా ఉన్నారు.చివరకు పట్టుబట్టి సాధించి మరీ కూటమిని ఏర్పాటు చేశారు. అయితే కూటమి ఏర్పాటు తర్వాత కూడా దీనిపై అనేక రకాలుగా ప్రచారం సాగింది. అభ్యర్థుల ఎంపికలోనూ, సీట్ల కేటాయింపుల్లోనూ విభేదాలు తలెత్తుతాయని భావించారు.కానీ ఎన్నికలకు చాలా కంఫర్ట్ గా మూడు పార్టీలు కలిసి వెళ్లడంతో ఆశలు పెట్టుకున్నవాళ్లంతా అవాక్కయ్యారు. ఇక అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఈరకమైన ప్రచారం జరిగింది. మంత్రి వర్గం ఏర్పాటు దగ్గర నుంచి మొదలయిన ఈ ప్రచారం ఇంకా సాగుతూనే ఉంది. అసంతృప్తులు బయలుదేరుతాయని ఎవరికి వారు ప్రత్యర్థులు అంచనా వేసుకున్నారు. కానీ అంతా సాదాసీదాగా, సాఫీగా జరిగిపోయింది. ఇక నామినేటెడ్ పోస్టుల భర్తీ సమయంలోనూ అనేక వదంతులు షికార్లు చేశాయి. నామినేటెడ్ పోస్టుల కోసం ఇటు జనసేన, అటు బీజేపీ పట్టుబడుతుందన్న ఊహాగానాలు చెలరేగినా అవి ఊహలకే పవన్, చంద్రబాబులు పరిమితం చేశారు. నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసినప్పటికీ ఎలాంటి అసంతృప్తులు రాలేదు. ఒకవేళ పార్టీ నేతల్లో ఉన్న ఇంకా అనేక పదవులు వచ్చేవి ఉండటంతో మౌనంగా ఉన్నారన్నా అనుకోవాలి. కానీ ఇక్కడ ఒక విషయం మాత్రం గుర్తుంచుకోవాలి... అగ్రనేతలు అందరూ కలసి కట్టుగానే ఈ ఏడు నెలల నుంచి ప్రయాణం సాగిస్తున్నారు. ఎక్కడా కొద్దిగా కూడా పొరపొచ్చాలు రాలేదు. అనేక నిర్ణయాలు తీసుకున్నా ఇటు పవన్ కల్యాణ్ నుంచి కూడా పెద్దగా వ్యతిరేక వ్యాఖ్యలు వెలువడలేదు. ఒకహోంశాఖపైనే ఆయన నేరుగా కామెంట్ చేయడం కొంత కలకలం రేపింది. ఎందుకంటే హోంశాఖను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు



పర్యవేక్షిస్తుండటంతో తేడా కొట్టిందన్న కామెంట్స్ వినపడ్డాయి. కానీ చంద్రబాబు వెంటనే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పెట్టి తామిద్దరమూ ఒక్కటేనన్న సంకేతాలను ఇటు పార్టీ నేతలకు, అటు ప్రత్యర్థులకు బలంగా పంపగలిగారు. ఇద్దరూ ఇప్పటి వరకూ ఏ అంశంపైనా విభేదించుకున్న దాఖలాలు లేవు. ఇకముందు కూడా ఉండవన్న ధీమా ఆ పార్టీల క్యాడర్ లో కనపడుతుంది. ఎందుకంటే పవన్ అడిగింది చంద్రబాబు కాదనడం లేదు.. అలాగే చంద్రబాబు చెప్పినదానికి పవన్ కల్యాణ్ ఓకే అని చెబుతుండటమే ఇందుకు ప్రధాన కారణం. పట్టు విడుపులతో ఇద్దరు ప్రయాణిస్తున్నారు. రాజకీయంగా జగన్ ను ఎదుర్కొనాలంటే కలసి ప్రయాణంచేయడం ఒక్కటేనన్న అభిప్రాయానికి ఇద్దరు నేతలు వచ్చారు. అందుకే ఎవరేమి అన్నా, ఏ విషయంలోనైనా ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకునే పరిస్థితి కనిపించడం లేదు. పైగా పవన్ కల్యాణ్ ఏకంగా పదేళ్లు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఉండాలని ఆకాంక్షించారంటే ఆయన ఏ రేంజ్ లో చంద్రబాబు అంటే గౌరవమో చెప్పకనే తెలుస్తోంది. సో.. ఇద్దరూ విడిపోతారన్న ఆశలు ఎవరు పెట్టుకున్నా అవి అడియాసలు కాక తప్పవు బ్రదరూ.

# కమలానికి సేనాని ఎవరు...

ఒంగోలు, జనవరి 4, బీజేపీలో దేశవ్యాప్తంగా సంస్థాగత ఎన్నికలు జోరుగా సాగుతున్నాయి. జనవరి మొదటి వారానికి ఈ అంకం ముగియనుంది. సెకండ్ వీక్‌లో కొత్త అధ్యక్షుడ్ని ఎంపిక చేయాలని భావిస్తోంది. సంక్రాంతి తర్వాత రాష్ట్ర పార్టీ అధ్యక్షుడ్ని ప్రకటించాలనే ఆలోచన చేస్తోంది హైకమాండ్. అధ్యక్ష పీఠం కోసం నలుగురు నేతలు పోటీపడుతున్నారుదక్షిణాదిలో తన బలని మరింత పెంచుకునేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది బీజేపీ హైకమాండ్. పార్టీలో బలమైన ట్రాక్ రికార్డు ఉన్న నాయకుడి కోసం వెతుకుతోంది. ఆ తరహా నాయకుల కోసం సెర్చింగ్ చేస్తోంది. ఈ క్రమంలో నలుగురు పేర్లు బయటకు వచ్చాయి. ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, సీనియర్ నేత రఘురామ్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి.పార్టీ అధ్యక్షుడిగా పార్థసారథి లేదా సుజనా చౌదరిలో ఎవరినైనా ఎంపిక చేయవచ్చు. కానీ, బీజేపీ ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్)తో సంబంధాలున్న వ్యక్తులకు ప్రాధాన్యతనిస్తే బాగుంటుందని ఆలోచన చేస్తోంది. వారంతా పార్టీకి అనుకూలంగా పని చేస్తారని ఆలోచన చేస్తోంది. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్సీ మాధవ్, రఘురామ్ పేర్లు వచ్చాయి.పార్టీ హైకమాండ్‌తోపాటు ఆర్ఎస్ఎస్‌తో ఎమ్మెల్యే డాక్టర్ పీవీ పార్థసారథి మంచి సన్నిహిత సంబంధాలున్నాయి. రాష్ట్ర అధ్యక్ష పదవికి బలమైన పోటీదారుగా కనిపిస్తున్నారాయన. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతం నుంచి వాల్మీకి సామాజికవర్గానికి చెందిన వ్యక్తి. ఈ ప్రాంతం నుంచి పార్టీ నాయకత్వం వహించడానికి ఇప్పటివరకు నేతలు లేరు. ఆయనైతే బాగుంటుందన్నది పార్టీ వర్గాల ఆలోచన.విభజన తర్వాత బీజేపీలో చేరారు మాజీ కేంద్ర మంత్రి పురందేశ్వరి. రెండేళ్ల కిందట ఆమె ఏపీ పార్టీ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టారు.

# దేవుడిచ్చిన 11...

కడప, జనవరి 4,మాజీ సీఎం జగన్ కు 11 సెగ మాత్రం ఇప్పుడిప్పుడే వదిలేలా లేదు. ఏపీలో ఎన్నికలు ముగిసి 7 నెలలు కావస్తున్నా, 11 నెంబర్ మాత్రం వైసీపీని వదలట్లేదు. సోషల్ మీడియాలో 11 నెంబర్ కు ఒక క్రేజ్ తెచ్చేలా మీమ్స్ కూడ వైరల్ గా మారాయి. ఆ మీమ్స్ ఓ రేంజ్ లో ఉండడంతో వైసీపీకి పెద్ద తలనొప్పులు పుట్టిస్తున్నాయని చెప్పవచ్చు. ఇటీవల ఓ కారుకు గల నెంబర్ తో ట్రోలర్స్ విపరీతంగా ట్రోలింగ్ చేస్తుండడం విశేషం.ఏపీలో ఎన్నికల ఫలితాలు కూటమి, వైసీపీ పార్టీలకు పెద్ద షాక్ ఇచ్చాయి. కూటమికి ఊహించని రీతిలో 164 సీట్లు రాగా, వైసీపీకి 11 సీట్లు దక్కాయి. ఫలితాలు విడుదలైన సమయం కాస్త ట్రోలింగ్ అంతగా లేదని చెప్పవచ్చు. రాను రాను 11 నెంబర్ పై మాత్రం పరోక్షంగా ట్రోలర్స్ తమ సత్తా చాటుతూ, సోషల్ మీడియాను ఒక ఊపు ఊపేస్తున్నారు. కూటమికి వచ్చిన 164 నెంబర్ ని కూడితే 11 వస్తుంది. అదే వైసీపీకి దక్కిందని కొందరు విపరీతంగా సోషల్ మీడియా వేదికగా ప్రచారం సాగించారు.అంతేకాదు జబర్దస్త్ లాంటి కామెడీ షోలలో కూడ హైపర్ ఆది వంటి కమెడియన్స్ తమ స్కిట్ లలో 11 గురించి ప్రస్తావించి నవ్వులు పూయించారు. ఇలా ఏపీలో 11 నెంబర్ అంటేనే వైసీపీ గుర్తొచ్చేలా సోషల్ మీడియా పరోక్షంగా కోడై కూస్తోంది. ఇది ఇలా ఉంటే తాజాగా ఉండి ఎమ్మెల్యే త్రిబుల్ ఆర్ ( రఘురామ కృష్ణంరాజు ) వాహనం నెంబర్ ను ఉద్దేశించి, 11 నెంబర్ మరోమారు తెరపైకి వచ్చింది. సోషల్ మీడియాలో ఈ కారు నెంబర్ ఇప్పుడు ట్రెండింగ్ లో ఉంది. అందుకు ప్రధాన కారణం ఆ కారు నెంబర్ ఏపీ 11 ఏపీ 1111 కావడమే.ఏపీ డిప్యూటీ స్పీకర్ హోదాలో గల ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజుకు చెందిన కారుగా ఇది ప్రచారం సాగుతోంది. కాగా పదేళ్ల క్రితం త్రిబుల్ ఆర్ ఈ కారు నెంబర్ ను పొందినట్లు సమాచారం. యాదృచ్ఛికంగా ఆ కారు నెంబర్ లో అన్నీ 11 లు ఉండడంతో, రాజు గారూ.. మీరు సూపర్ టీడీపీ కార్యకర్తలు కామెంట్స్ చేస్తున్నారు. వైసీపీకి కేవలం 11 సీట్లు దక్కినా, రాజకీయాల్లో ఏదీ శాశ్వతం కాదని, ఇలా ట్రోలింగ్ చేయడం కూడ సబబు కాదని పలువురి అభిప్రాయం. ఏదిఏమైనా వైసీపీకి 11 నెంబర్ సెగ మాత్రం ఇప్పుడిప్పుడే వదిలేలా లేదని చెప్పవచ్చు.

# కేటీఆర్ అరెస్ట్ తప్పదా...

హైదరాబాద్, జనవరి 4, ఫార్ములా ఈ రేస్ కేసు దర్యాప్తును ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వేగవంతం చేసింది. ఈ నేపథ్యంలో ఫార్ములా ఈ రేస్ కేసులో ప్రమేయం ఉన్న వారి దర్యాప్తు ఒక్కొక్కటిగా జరగనుంది. ఈ నేపథ్యంలో హెచ్ఎండీఏ మాజీ చీఫ్ బీఎల్ఎన్ రెడ్డి త్వరలోనే ఈడీ ముందు హాజరు కాబోతున్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ ఈడీ ముందు హాజరు అయ్యారు. అలాగే ఈ నెల 7న ఈడీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. ఈ విషయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఫెమా చట్టాన్ని ఉల్లంఘించి హెచ్ఎండీఏ నిధులను విదేశీ కంపెనీకి బదిలీ చేసినట్లు ఈడీ ఆధారాలు సేకరించినట్లు సమాచారం. ఈ కేసులో ఆయన తాత్కాలిక బెయిల్ కోసం ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అలాగే ఫార్ములా-ఇ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై విచారణను హైకోర్టు ముగించింది. తీర్పు వెలువడే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయకూడదని ఆదేశిస్తూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను పొడిగించింది. ఈ క్రమంలో కేటీఆర్ కు ఏసీబీ నోటీసు జారీ చేసింది. ఈ నెల 6న విచారణకు హాజరు కావాలని నోటీసులలో పేర్కొన్నారు. కేటీఆర్ తో పాటు, ఈ కేసులో అధికారులకు కూడా నోటీసులు జారీ చేసింది. అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలకు కూడా నోటీసులు జారీ చేసింది. 7న విచారణకు హాజరు కావాలని వారిని ఆదేశించారు. ఈ కేసులో ఏసీబీ నమోదు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కేటీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఫార్ములా ఇప్పటికే రిజర్వ్ చేసిన విషయం తెలిసిందే. మరోవైపు ఇదే కేసులో ఈడీ ఈ నెల 7న విచారణకు హాజరు కావాలని కేటీఆర్ కు సమన్లను పంపింది. దీంతో ఈ నెల 6న ఏసీబీ విచారణకు హాజరు కానున్న కేటీఆర్..ఆ తర్వాత రోజే ఈడీ విచారణకు హాజరు కావాల్సి ఉంది. దీంతో కేటీఆర్ ఏసీబీ, ఈడీ విచారణలకు హాజరవుతారా లేక కోర్టును ఆశ్రయిస్తారా అనేది తెలియాల్సి ఉంది. ఈ కేసులో ఏసీబీ సేకరించిన ఆధారాలను తీసుకుని ఈడీ విచారణ జరపాల్సి ఉంది. దీంతో ఏసీబీ విచారణ తర్వాత అవే ఆధారాలతో ఈడీ కేటీఆర్ ను ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. విచారణలో వాస్తవాలు వెల్లడి అయితే కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశం ఉందని కొందరు విశ్లేషిస్తున్నారు. అసలు కేటీఆర్ అరెస్ట్ గత కొంత కాలంగా తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఈ కేసులో ఆయనపై అనేక ఆరోపణలు నమోదుకాగా, గవర్నర్ నుంచి విచారణకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీంతో కేసు మరింత వేడెక్కింది. కేసీఆర్ ఈ వ్యవహారంపై



ఇంకా ఎలాంటి ప్రకటన చేయకపోయినా పార్టీలోని నేతలు మాత్రం ఈ పరిస్థితి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. కేటీఆర్ అరెస్ట్ జరిగితే పార్టీకి ఎదురయ్యే ప్రతికూల పరిస్థితులను నియంత్రించేందుకు ప్రత్యామ్నాయ కార్యాచరణలపై బీఆర్ఎస్ హైకమాండ్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. కేటీఆర్ స్థానాన్ని దక్కించుకునే అవకాశం ఎవరికుంటుంది అన్న ప్రశ్న పార్టీ వర్గాల్లో విస్తృతంగా వినిపిస్తుంది. కవిత రీఎంట్రీ పై పార్టీలోనూ, రాష్ట్ర రాజకీయవర్గాల్లోనూ చర్చ జరుగుతోంది. న్యాయపరమైన చిక్కుల మధ్య కేటీఆర్ రాజకీయ భవిష్యత్తుపై అనిశ్చితి నెలకొనే అవకాశం ఉంది. ఇదే టైంలో పార్టీలో కవిత పాత్ర కీలకంగా మారే ఛాన్స్ ఉంది. కవిత రీఎంట్రీ పార్టీ బలోపేతంతో పాటు పునర్నిర్మాణ ప్రయత్నాలకు తోడ్పాటుగా ఉంటుందని కొందరు విశ్లేషిస్తున్నారు. హరీశ్ రావు కూడా అసెంబ్లీలో ప్రభుత్వం చేస్తున్న దాడులను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం కేటీఆర్‌కు ఎదురవుతున్న పరిస్థితులు బీఆర్ఎస్ పార్టీకి కొత్త సవాళ్లను విసురుతున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీసుకోబోయే నిర్ణయాలు పార్టీ భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేయనున్నాయి. ఈ సంక్షోభాన్ని గులాబీ పార్టీ ఎలా ఎదుర్కుంటుందో చూడాలి. ఎంతటి వారైనా ఊచలు లెక్కపెట్టాల్సిందేనని.. గవర్నర్ పర్మిషన్ ఇవ్వగానే కేటీఆర్ మీద చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. నేడు ఏసీబీ నోటీసులు ఇచ్చి విచారణకు కేటీఆర్ రావాలని ఆదేశాలు జారీ చేసింది. ఇప్పుడు కనుక కేటీఆర్ ను అరెస్ట్ చేస్తే రేవంత్ రెడ్డి అనుకున్నది నిజం చేసినట్లే అవుతుందని కొందరు అంటున్నారు. కేటీఆర్ గనుక అరెస్ట్ అయితే దూకుడుగా ప్రభుత్వాన్ని ఎదిరిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలినట్లే. రేవంత్ కు దాదాపు ఎదురుండదనే చెప్పుకోవాలి.

# 5 నెలల తర్వాత ఎట్టకేలకు

## దివి నుంచి దిగిన సునీతా విలియమ్స్

న్యూయార్క్, జనవరి 4, (న అంతరిక్షం అనేది రహస్యాలతో నిండిన మన విశ్వంలో ఒక భాగం. కొన్ని రహస్యాలను మానవులు ఛేదించారు. అయితే చాలా రహస్యాలు పజిల్‌లుగా మిగిలిపోయాయి. ఈ పజిల్స్ పరిష్కరించడానికి, శాస్త్రవేత్తలు నిరంతరం మానవులను అంతరిక్షంలోకి పంపుతున్నారు. సుమారు 5 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకున్న వారిలో భారతీయ సంతతికి చెందిన అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ కూడా ఒకరు. సునీతా విలియమ్స్‌ను తిరిగి తీసుకురావడానికి నాసా నిరంతరం ప్రయత్నాలు చేస్తోంది. ఫిబ్రవరి-మార్చి నాటికి వారు తిరిగి వచ్చే అవకాశం ఉంది. అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన తర్వాత సునీతా విలియమ్స్, ఆమె భాగస్వామి బుచ్ విల్మోర్ శారీరకంగా ఫిట్‌గా తయారవుతారు.. కాకపోతే ఎన్ని రోజులు పడుతుందనేది మాత్రం పెద్ద ప్రశ్న. ఎందుకంటే అంతరిక్షం నుంచి తిరిగొచ్చే వ్యోమగాముల్లో శారీరకంగా, మానసికంగా అనేక మార్పులు సంభవిస్తాయి. నెలల తరబడి వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతున్నారు. 2022 సంవత్సరం ప్రారంభంలో ఫ్రాంటియర్ న్యూరల్ సర్క్యూట్‌లలో ఒక అధ్యయనం ప్రచురించబడింది. దీని టాపిక్ 'బ్రెయిన్స్ ఇన్ స్పేస్-ఎఫెక్ట్ ఆఫ్ స్పేస్ లైట్ ఆన్ హ్యూమన్ బ్రెయిన్'లో పేర్కొన్నారు. 6 నెలలకు పైగా అంతరిక్షంలో గడిపి తిరిగి వచ్చిన 12 మంది వ్యోమగాములపై ఈ అధ్యయనం జరిగింది. ఈ అధ్యయనంలో అంతరిక్షం నుంచి తిరిగొచ్చే వ్యోమగాముల మెదడుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే దానిపై పరిశోధనలు జరిగాయి. అంతరిక్షంలో రేడియేషన్‌ను నివారించడానికి, మెదడు భిన్నంగా పనిచేయడం ప్రారంభిస్తుందని పేర్కొంది. చాలా కాలం గడిపిన తర్వాత తిరిగి వచ్చే వ్యోమగాములు



మాట్లాడటం, నడవడం, ప్రజలను కలవడంలో కూడా సమస్యలను ఎదుర్కొంటారని అధ్యయనంలో చెప్పబడింది. వారి కళ్లు కూడా బలహీనమవుతాయి. అంతరిక్ష యాత్ర నుండి తిరిగి వచ్చిన అమెరికన్ వ్యోమగామి డొనాల్డ్ పెటిట్, అతను తన కళ్లు మూసుకున్న వెంటనే దేవకన్యలు, గ్రహాంతరవాసులను చూస్తానని చెప్పాడు. చాలా మంది వ్యోమగాములు ఇలాంటి ఫిర్యాదులు చేశారు. వ్యోమగామి అంతరిక్షంలో ఉన్నప్పుడు, గురుత్వాకర్షణ అదృశ్యమవుతుంది, దీని కారణంగా శరీరం మొత్తం బరువు కూడా తగ్గిపోతున్న అనుభవాన్ని పొందుతారు. వారి మెదడు శరీరాన్ని నియంత్రించడానికి వివిధ మార్గాల్లో పనిచేస్తుంది. గురుత్వాకర్షణ శక్తికి దూరంగా ఉన్నప్పుడు మనిషి ఎముకల బరువు చాలా వేగంగా తగ్గుముఖం పడుతుందని అంతరిక్ష సంస్థ నాసా తెలిపింది. వ్యోమగాములు కూడా అంతరిక్ష రక్తహీనతకు గురవుతారు. అంతరిక్షం నుంచి తిరిగి వచ్చిన 14 మంది వ్యోమగాముల శరీరంలోని 54 శాతం ఎర్ర రక్తకణాలు నాశనమయ్యాయని ఒక అధ్యయనంలో తేలింది.

# చైనా నుంచి మరో వైరస్

బీజింగ్, జనవరి 4, (కొవిడ్-19 (కరోనా) ఎంత పెద్ద విపత్తు తెచ్చిందో ప్రపంచం మరచిపోలేదు. 2019లో చైనా కేంద్రంగా ప్రారంభమైన కరోనా వ్యాప్తి, తీవ్రతను పెంచుకుంటూ పోయింది. ఎంతలా అంటే ప్రపంచంలోని మారుమూల, ఎడారి, సముద్రం ఇలా తేడా లేకుండా అంతటికీ వ్యాపించుకుంట వెళ్లింది. ఇది అంటు వ్యాధి, గాలి ద్వారా వ్యాపించే వ్యాధి కావడంతో లాక్ డౌన్ తప్పలేదు. దీంతో ప్రపంచం ఆర్థికంగా కూడా తీవ్రంగా నష్టపోయింది. అలాంటి మరో లాక్ డౌన్ ఇప్పుడు రాబోతోందా? అంటే అవుననే సంకేతాలు వస్తున్నాయి. చైనా కేంద్రంగా మరో వైరస్ విజృంభిస్తోంది. ఇది కూడా శ్వాసకోస వ్యాధులు తెచ్చిపెడుతుందని నిపుణులు చెప్తున్నారు. ఈ వైరస్ పేరు హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ (హెచ్ఎంపివి) శ్వాసకోశ వైరస్ అనేక ఆసియా దేశాలను పీడిస్తున్న ప్రాంతంలోని ఇతర ప్రాంతాల్లో వ్యాప్తి చెందడం గురించి ఆందోళన చెందుతున్నారు. చైనా ఆరోగ్య అధికారులు చెప్తున్న దాని ప్రకారం.. 'దేశంలోని ఉత్తర ప్రాంతాల్లో ఈ వైరస్ విస్తరిస్తోంది. వ్యాధి నియంత్రణ, నివారణ కోసం చైనీస్ సెంటర్ ఉత్తర చైనా వేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. అన్ని వయసుల వారికి సోకే హెచ్ఎంపివి, పిల్లలలో సర్వసాధారణం, ఇది మరింత ప్రజారోగ్య సమస్యలను పెంచుతుంది. సోషల్ మీడియా నివేదికలు క్లిష్ట పరిస్థితిని వివరించినప్పటికీ, చైనా అధికారులు లేదంటే ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ దశలో అత్యవసర పరిస్థితిని ప్రకటించలేదు. 20 ఏళ్ల క్రితం కనుగొనబడిన ఈ వైరస్‌కు ఇంకా వ్యాక్సిన్ కనిపెట్టలేదు. ముఖ్యంగా వైరస్ దాదాపు రెండు దశాబ్దాలుగా తెలిసినప్పటికీ హెచ్ఎంపివికి ఎటువంటి వ్యాక్సిన్ కనిపెట్టలేదు. వైరస్ వ్యాప్తిని అరికట్టేందుకు అప్రమత్తంగా ఉండాలని, ప్రజారోగ్య మార్గదర్శకాలను పాటించాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. చేతులు కడుక్కోవడం, మాస్కులు ధరించడం, వ్యక్తిగత దూరం పాటించడం చేయాలని అధికారులు సూచిస్తున్నారు.

చైనాలో ఈ ఫ్లూ వ్యాప్తిని ఆసియా అంతటా ఆరోగ్య నిపుణులు నిశితంగా గమనిస్తున్నారు. చైనా ఈ వైరస్ వ్యాప్తి నివారణకు కఠినమైన చర్యలను అమలు చేస్తుంది. హాంకాంగ్‌లో తక్కువ కేసులు నమోదయ్యాయి. జపాన్ ఆరోగ్య అధికారులు ఈ సమస్యపై వేగంగా స్పందించారు. జపాన్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ ప్రకారం.. దేశ



వ్యాప్తంగా 5 వేల ఆసుపత్రులు, క్లినిక్‌లలో డిసెంబర్ 15 వరకు వారంలో 94,259 ఫ్లూ రోగులు చికిత్స కోసం చేరారు. ప్రస్తుత సీజన్‌లో జపాన్‌లో కేసుల సంఖ్య 718,000కి చేరుకుంది. చైనీస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (చైనా అఆఅ) ప్రకారం.. న్యూమోవిరిడే, మెటాప్‌న్యూమో వైరస్ జాతికి చెందిన హ్యూమన్ మెటాప్ న్యూమోవైరస్ (హెచ్ఎంపివి), ఒక ఎన్వలప్డ్ సింగిల్ స్ట్రాండెడ్ నెగటివ్-సెన్స్ ఖీఔం వైరస్. 2001లో తెలియని వ్యాధికారక కారకాల వల్ల శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు ఉన్న పిల్లల నాసోఫారింజియల్ ఆస్పిరేట్ శాంపిల్స్‌లో డచ్ వారు దీన్ని మొదటిసారిగా గుర్తించారు. సెరోలాజికల్ అధ్యయనాల ప్రకారం ఇది 60 సంవత్సరాలు ఉనికిలో ఉందని తేలింది,

పిల్లలు, రోగనిరోధక శక్తి లేని జనాభా, వృద్ధులు ఈ వ్యాధికి గురవుతారు. హెచ్ఎంపివితరచుగా సాధారణ జలుబు లక్షణాలను కలిగిస్తుంది, దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాసలో గురక వంటివి లక్షణాలు. అయితే, కొన్నిసార్లు ఇది తీవ్రమైన సందర్భాల్లో బ్రోన్కైటిస్, న్యుమోనియాకు దారి తీస్తుంది. ఏవైనా వ్యాధులతో బాధపడే వారిలో హెచ్ఎంపివి సంక్రమణ మరణానికి దారితీయవచ్చు. 2021లో లాన్సెట్ గ్లోబల్ హెల్త్‌లో ప్రచురించిన కథనం నుంచి వచ్చిన డేటా ఆధారంగా, ఐదేళ్ల కంటే తక్కువ వయస్సున్న పిల్లలలో తీవ్రమైన లోయర్ రెస్పిరేటరీ ఇన్‌ఫెక్షన్-సంబంధిత మరణాలల్లో ఒక శాతం హెచ్ఎంపివికి కారణమని చెప్పవచ్చు. ప్రస్తుతం, హెచ్ఎంపివిని అరికట్టేందుకు ఎలాంటి మందులు గానీ, టీకాలు గానీ లేవు. ఇక చికిత్స అంటే లక్షణాలను తగ్గించడంపై దృష్టి సారిస్తుం

# నెంబర్ 2 పొంగులేటేనా...

ఖమ్మం, జనవరి 4,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో పొంగులేటి శ్రీనివాసులురెడ్డికి ఇస్తున్న ప్రాధాన్యత అంతా ఇంతా కాదు. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి వచ్చినా ఆయన మిగిలిన నేతలను మించిపోయారు. . పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తెలంగాణ కేబినెట్ లో కీలకమైన మంత్రిగా చెబుతారు. ఒకరకంగా చెప్పాలంటే మల్లు భట్టి విక్రమార్క తర్వాత పొంగులేటికే పార్టీ హైకమాండ్ కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ ప్రయారిటీ ఇస్తారంటారు. అందుకు అనేక కారణాలున్నాయంటున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దామోదర రాజనరసింహ, శ్రీధర్ బాబు వంటి వారికంటే పొంగులేటి ఒక అడుగు ముందే ఉన్నారన్నది కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. పొంగులేటి శ్రీనివాసులురెడ్డి తొలుత వైసీపీలో ఉన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు అత్యంత సన్నిహితులు. ప్రముఖ పారిశ్రామికవేత్త. ఆర్థికంగానే కాదు సామాజికవర్గంగా కూడా బలమైన నేత. ఆయన 2014లో వైసీపీ నుంచి ఖమ్మం పార్లమెంటుకు పోటీ చేసి విజయం సాధించారు. అయితే రాష్ట్ర విభజన తర్వాత ఆయన వైసీపీకి కొంత కాలం టీవైసీపీ అధ్యక్షుడిగా పనిచేసినా తర్వాత పార్టీకి రాజీనామా చేసి అప్పటి అధికార బీఆర్ఎస్ పార్టీలో చేరిపోయారు. అయితే బీఆర్ఎస్ పార్టీలో ఆయనకు అంత ప్రాధాన్యత లభించలేదు. అక్కడ పువ్వాడ అజయ్ కు ఇచ్చిన ప్రాధాన్యత బీఆర్ఎస్ హైకమాండ్ పొంగులేటికి ఇవ్వలేదు. 2019 ఎన్నికల్లోనూ ఆయనకు ఖమ్మం పార్లమెంటు టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో 2023 ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. ఆయనతో పాటు మరో మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా చేరారు కేబినెట్ లో ప్రధానమైన శాఖను కూడా పొంగులేటి శ్రీనివాసులురెడ్డికి కేటాయించారు. రెవెన్యూ శాఖతో పాటు కీలకమైన సమాచారశాఖను కూడాపొంగులేటికి రేవంత్ రెడ్డి కట్టబెట్టారు. అంటే ఆయనపై ఎంత నమ్మకం ఉంచారో ఇలాగే అర్థం అవుతుంది. ఇక ముఖ్యమైన మంత్రి వర్గ ఉప సంఘాల్లో కూడా ఆయనను సభ్యుడిగా నియమించారు. ఏదైనా బహిరంగ సభ నిర్వహణ బాధ్యతను కూడా



రేవంత్ రెడ్డి పొంగులేటికి అప్పగిస్తారని పార్టీ నేతలు చెబుతున్నారు. అందుకు కారణాలు ఆర్థికంగా పార్టీకి ఖర్చు చేయడమే కాకుండా ప్రభుత్వ పరంగా కూడా పొంగులేటి ఎటువంటి నిబంధనలకు అతిక్రమించకుండా ఉంటారని కీలకమైన బాధ్యతలను ఆయనకు అప్పగించారంటున్నారు. అయితే ఇక్కడ మంత్రులలో తమకు దక్కని ప్రాధాన్యత పొంగులేటికి దక్కుతుండటంపై మిగిలిన మంత్రుల్లో ఒకింత అసహనం, అసంతృప్తి వ్యక్తమవుతున్నా బయటపడటం లేదు. ఐదేళ్ల పాటు పార్లమెంటు సభ్యుడిగా పనిచేయడంతో ఢిల్లీలో ఆయన లాబీయింగ్ చేయగలడన్న నమ్మకం రేవంత్ లో ఉందని చెబుతున్నారు. నిజానికి పొంగులేటి లేట్ గా జాయిన్ అయి... లేటెస్ట్ గా పాతుకు పోయాయంటున్నాయి పార్టీ వర్గాలు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులున్నప్పటికీ తుమ్మల నాగేశ్వరరావుతో రేవంత్ రెడ్డికి తెలుగుదేశం పార్టీ నుంచి పరిచయాలున్నప్పటికీ పొంగులేటికే ఫస్ట్ ప్రయారిటీ అంటున్నారు. అందుకే కాంగ్రెస్ కింది స్థాయి నేతలు కూడా ఏదైనా పదవి కావాలనుకుంటే పొంగులేటి చుట్టూ ప్రదిక్షిణలు చేస్తున్నారట. ఇంకా ఒకటుంది. తెలంగాణ కాంగ్రెస్ లో పొంగులేటి నెంబరు 2గా చెలామణి అవుతున్నారన్న వారున్నా అందులో వాస్తవం లేదంటున్నారు మరికొందరు.

# కమలంపై గులాబీ సాఫ్ట్ కార్నర్...

హైదరాబాద్ , జనవరి 4, బీజేపీతో వైరం పెంచుకోవద్దని బీఆర్ఎస్ భావిస్తున్నదా? అనే చర్చ ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. అధికారంలో ఉన్నంతకాలం బీజేపీని తూర్పారబట్టిన గులాబీ పార్టీ అధినేత కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క స్థానం కూడా గెలవకపోవడంతో సైలెంట్ అయిపోయారు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితపై ఈడీ (ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్) కేసు నమోదు చేసినప్పుడు రాజకీయంగా బీఆర్ఎస్‌ను ఎదుర్కోలేక ఆడపిల్లపై బీజేపీ కేసు పెట్టించింది, బెదిరింపులకు భయపడేది లేదు, చిల్లర రాజకీయాలతో ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయలేరు అంటూ కేసీఆర్, కేటీఆర్ అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. కవిత సైతం బీజేపీ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ, అదే ఈడీ ఇప్పుడు కేటీఆర్‌పైన ఫార్ములా ఈ ? రేస్ వ్యవహారంలో ఎఫ్ఐఆర్ (ఈసీఐఆర్) నమోదు చేసి విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసు జారీ చేస్తే ఒక్క మాట కూడా అనలేదు. ఇదే ఇప్పుడు గులాబీ లీడర్లలో చర్చకు దారితీసిందిఏసీబీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ పార్టీని కేటీఆర్ తరచూ మీడియా సమావేశాల్లో, చిట్‌చాట్‌లలో విమర్శిస్తున్నారు. కానీ, ఈడీ కేసు పెట్టిన విషయంలో, నోటీస్ ఇచ్చిన అంశంలో మాత్రం బీజేపీని పల్లెత్తు మాట అనడం లేదు. కేటీఆర్ మాత్రమే కాకుండా హరీశ్ రావు, బీఆర్ఎస్ నేతలెవ్వరూ బీజేపీపై ఈ విషయంలో కామెంట్ చేయలేదు. భవిష్యత్తులో మరిన్ని ఈడీ కేసులు వస్తాయేమో, బీజేపీని ఇప్పుడు విమర్శిస్తే ఇబ్బందులుంటాయేమో అన్న భయంలో, ఆ పార్టీకి దగ్గర కావాలన్న ఉద్దేశంతో ఇప్పుడు విమర్శలు చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారేమో అని గుసగుసలు వినిపిస్తున్నాయి. జనగణనలో కులగణన చేయాలని బీజేపీని డిమాండ్ చేస్తూ ఎమ్మెల్సీ కవిత ఒత్తిడి పెంచుతున్నా బీఆర్ఎస్ నేతలెవ్వరూ బీజేపీని కనీసంగా కూడా ప్రస్తావించడం లేదు. ఢిల్లీ లిక్కర్ కేసులో ఈడీ తీరును తప్పుపట్టిన బీఆర్ఎస్, ఇప్పుడు ఫార్ములా ఈ ? రేస్ విషయంలో భిన్న వైఖరి తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. కేటీఆర్‌ను ఈడీ చర్యల నుంచి కాపాడుకునే ప్రయత్నంలో భాగంగానే బీజేపీకి ఆగ్రహం కలిగించకుండా ఆచితూచి వ్యవహరిస్తున్నదనే అభిప్రాయాలు గులాబీ లీడర్లలో నెలకొన్నాయి. ఒకే పార్టీలో ఈడీ పట్ల వేర్వేరు సందర్భాల్లో రెండు రకాల పరిణామాలు చోటుచేసుకోవడం పలువురిని ఆచలోనలో పడేసింది. ఎలాగైనా కేటీఆర్‌ను ఈడీ కేసు నుంచి సేవ్ చేసుకోడానికి బీఆర్ఎస్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నదనే మాటలు వ్యక్తమవుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నుంచీ బీఆర్ఎస్, బీజేపీ మధ్య పొత్తు, విలీనం చర్చలు జరుగుతూ ఉన్నాయని ఊహాగానాలు బలంగానే వినిపించాయి. సంధి దశలో బీజేపీపై ఎలాంటి కామెంట్లు చేసినా అది ఇబ్బందికి కారణమవుతుందేమోననే ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగానే ఫార్ములా ఈ ? రేస్ విషయంలో ఈడీని, బీజేపీని విమర్శించడం లేదనే మాటలు వినిపిస్తున్నాయి.

# ఆరాం ఘర్ బ్రిడ్జి ప్రారంభానికి ముహూర్తం

హైదరాబాద్, జనవరి 4,హైదరాబాద్‌లోని ఆరాంఘర్ నుండి జూ పార్క్ వరకు నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభ తేదీ వాయిదా పడింది. దీంతో ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం పొందేందుకు హైదరాబాద్ వాసులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ ప్రారంభమైతే.. ఆరాంఘర్- బహదూర్‌పురా మధ్య ట్రాఫిక్ కష్టాలు తప్పనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించారు. ఫ్లైఓవర్ ప్రారంభోత్సవం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది ఈ ప్రాంతంలో ట్రాఫిక్‌ను తగ్గిస్తుందని అంటున్నారు. ఫ్లైఓవర్ ప్రారంభం అయితే.. కొన్ని సంవత్సరాలుగా ఉన్న గుంతల రోడ్డు నుండి ఉపశమనం లభిస్తుందని చెబుతున్నారు. మొదట డిసెంబర్ 3, 2024న ప్రారంభించాలని జీహెచ్ఎంసీ నిర్ణయించింది. అయితే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీన్ని ప్రారంభించాలని అనుకున్న తర్వాత.. వాయిదా వేశారు. మళ్లీ ఎప్పుడు అనేది ఇంకా ప్రకటించలేదు. ఈ ఫ్లైఓవర్ 4.04 కిలోమీటర్లు ఉంది. ఇది హైదరాబాద్‌లోని రెండో పొడవైన ఫ్లైఓవర్‌గా నిలిచింది. ఆరు లేన్లలో దీన్ని నిర్మించారు. రెండు వైపులా రాకపోకలు సాగించవచ్చు. ఆరాంఘర్ ఫ్లైఓవర్ ప్రారంభించిన తర్వాత.. హైదరాబాద్‌లోని అనేక కీలక ప్రాంతాలలో ట్రాఫిక్ రద్దీ తగ్గనుంది. ముఖ్యంగా ఆరాంఘర్, శాస్త్రిపురం, కాలాపత్తర్, దారుల్ ఉలూమ్, శివ్రాంపల్లి, హసన్‌నగర్ ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలు తగ్గనున్నాయి. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం నగర అభివృద్ధికి ఒక నిదర్శనం అని అధికారులు చెబుతున్నారు. ఇది నగరాన్ని ఆధునికంగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఫ్లైఓవర్ నిర్మాణం వల్ల ఈ ప్రాంతంలోని సామాజిక, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని భావిస్తున్నారు. ఈ ఫ్లైఓవర్‌ను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వ్యూహాత్మక రహదారి అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ)లో భాగంగా నిర్మించారు

==================

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేకు టెక్నికల్ ఎఫెక్ట్...

కరీంనగర్, జనవరి 4, ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం, నిలువ నీడలేని నిరుపేదలకు స్వంత ఇంటి కలను నిజం చేస్తాం'... ఇది కాంగ్రెస్ ప్రభుత్వ హామీ. ఈ హామీని నిలబెట్టుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారుల ఎంపిక కోసం ముమ్మరంగా సర్వే చేపట్టింది. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక యాప్ ద్వారా లబ్దిదారుల ఎంపిక చేసే పనిలో నిమగ్నమయ్యారు.గ్రామీణ ప్రాంతాల్లో నెట్ వర్క్ ప్రాబ్లం ఉండగా పట్టణ ప్రాంతాల్లో దరఖాస్తు చేసుకున్న వారు అందుబాటులో లేకపోవడం అడ్రస్ సరిగా ఉండకపోవడంతో సర్వేకు ఆటంకంగా మారింది. డిసెంబర్ నెలాఖరులోగా సర్వే పూర్తి పూర్తిచేయాలని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకోగా సాంకేతిక సమస్యలతో జనవరి 3 వరకు 75% మాత్రమే సర్వే పూర్తయింది. గ్రామీణ ప్రాంతాల్లో కాస్త పర్వాలేదనుకున్నా పట్టణ ప్రాంతాల్లో మాత్రం 70 శాతం కూడా పూర్తి కాలేదు. లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సర్వే అధికారులు అష్టకష్టాలు పడుతున్నారు.పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఉప్పట్ల లో నెట్ వర్క్ ప్రాబ్లాన్ని అధికమించేలా గ్రామ కార్యదర్శి హరికృష్ణ పొడవాటి కర్రకు సెల్ ఫోన్ కట్టి హాట్ స్పాట్ ఆన్ చేసి ట్యాబ్ కు కనెక్ట్ చేసుకుని యాప్ లో సర్వే డేటా పొందుపర్చి ఇప్పటి వరకు 90 శాతం సర్వే పూర్తి చేశారు. నెట్వర్క్ ప్రాబ్లం, సాంకేతిక సమస్యలతో రోజుకు 10 నుంచి 15 ఇళ్ల కంటే ఎక్కువ సర్వే చేయలేకపోతున్నామని పలు గ్రామల కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ళ కోసం ప్రభుత్వానికి ప్రజాపాలన కార్యక్రమంలో 8054554 దరఖాస్తులు రాగ, ఇప్పటివరకు 5990889 సర్వే నిర్వహించారు. అత్యధికంగా నల్గొండ జిల్లాలో 94 శాతం సర్వే పూర్తయింది. జీహెచ్ఎంసీ పరిధిలో అతి తక్కువగా 16 శాతం దరఖాస్తులపైనే సర్వే జరిగింది. కరీంనగర్ నగరం పాలక సంస్థలో 56 శాతం సర్వే పూర్తయింది. హైదరాబాద్ మినహాయించి మిగతా 32 జిల్లాల్లో వారం పదిరోజుల్లో 100 శాతం సర్వే పూర్తయ్యే అవకాశాలున్నాయి. సర్వేను వేగవంతం చేసి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వే కరీంనగర్ జిల్లాలో 82 శాతం పూర్తయింది. జిల్లా వ్యాప్తంగా 2,10,677 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు గ్రామాల్లో 88 శాతం, మున్సిపాలిటీలైన జమ్మికుంటలో 96.94 శాతం, హుజురాబాద్ లో 90.75 శాతం, చొప్పదండిలో 84.01 శాతం, కొత్తపల్లిలో 72.15 శాతం, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో 56 శాతం సర్వే పూర్తయినట్లు కలెక్టర్ పమెలా సత్పతి ప్రకటించారు.



త్వరగా పూర్తిచేసేలా ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని తెలిపారు.మున్సిపాలిటీలో వార్డు ఆఫీసర్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పొరపాట్లు జరగకుండా పక్కాగా వివరాలు నమోదు చేసి సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. రోజు వారీగా పూర్తయిన సర్వే వివరాలను అందించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా వివరాలు నమోదు చేయాలని సూచించారు.సంక్రాంతి తర్వాత గ్రామసభలు ఏర్పాటు చేసి లబ్దిదారుల జాబితా తయారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో ఇందిరమ్మ కమిటీలు ప్రధాన పాత్ర పోషించనున్నాయి. అనంతరం గ్రామాల వారీగా లబ్దిదారుల ఎంపిక జాబితాలను జిల్లా కలెక్టర్లకు పంపిస్తారు. కలెక్టర్లు పరిశీలించాక ఇన్చార్జి మంత్రులకు పంపిస్తారు. ఇన్చార్జి మంత్రి ఆమోదం తెలిపితే లబ్ధిదారుల ఖాతాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇచ్చే నగదును విడతల వారీగా జమచేస్తారు. ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయడానికి అధికారులు కృషి చేస్తున్నారు.ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకోకున్నా, ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న ఇంటి యాజమాన్ల వివరాలను సైతం సర్వే యాప్ లో పొందుపర్చాలని క్షేత్రస్థాయి అధికారులను కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే? అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపరుస్తున్నామని తెలిపారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటిస్తున్నామని తెలిపారు.

# మంజాపై ఉక్కుపాదం

వరంగల్, జనవరి 4, ( నిషేధిత మాంజా దారం విక్రయిస్తున్న వ్యాపారులపై వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు కొరడా ఝుళిపించారు. చైనా మాంజాను విక్రయిస్తుండటం వల్ల పక్షులకే కాకుండా మనుషలకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అయినా నిబంధనలకు విరుద్ధంగా మాంజా అమ్ముతున్న వ్యాపారులపై పోలీసులు నిఘా పెట్టారు.వరంగల్ సెంట్రల్ జోన్ కాజీపేట పీఎస్ పరిధిలో శుక్రవారం పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కాజీపేట విష్ణుపురి కాలనీలో గాలి పటాలు, చైనా మాంజా బిజినెస్ చేస్తున్న శనిగరపు అరవింద్, ఎండీ ఇస్సాక్, మంద శ్రీనాథ్, ఎండీ సాల్మన్ అనే నలుగురు వ్యాపారులను అరెస్ట్ చేశారు. వారి నుంచి మొత్తంగా రూ.2.30 లక్షల విలువైన 115 బండిళ్ల చైనా మాంజాను స్వాధీనం చేసుకున్నారు. నిందితులతో పాటు స్వాధీనం చేసుకున్న మాంజా దారం బండిళ్లను కాజీపేట పోలీసులకు అప్పగించారు.సంక్రాంతి పండుగ సమయంలో సరదాగా ఎగురవేసే గాలి పటాలు.. జనాల ప్రాణాలు తీస్తున్నాయి. సాధారణ దారాలకు బదులు మార్కెట్‌లో చైనా మాంజా లభిస్తుండటంతో చాలామంది దానినే ఉపయోగిస్తున్నారు. నైలాన్, సింథటిక్ దారానికి ప్లాస్టిక్ పొడి పూసి మాంజాను తయారు చేస్తున్నారు. గాలి పటాలను ఎగురవేసే సమయంలో ఇతరుల పతంగుల దారాలను తెంపడం ఈ మాంజా దారంతో ఈజీ అవుతుంది. దీంతో చాలామంది ఈ చైనా మాంజానే వినియోగించేందుకు ఇష్టపడుతున్నారు.కానీ దాని వల్ల జరుగుతున్న ప్రమాదాల గురించి మాత్రం ఆలోచించడం లేదు. పతంగి తెగిన తరువాత గాలిలో వేలాడుతున్న మాంజా రోడ్లపై వెళ్లే ప్రజలకు చుట్టుకుని గాయాల పాలవుతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఉన్నాయి. దీంతో మాంజా అమ్మకాన్ని రాష్ట్రంలో నిషేధించారు. దిగుమతి చాలా వరకు ఆగిపోగా.. మాంజాకు ఉన్న డిమాండ్‌తో కొంతమంది ఇక్కడే తయారు చేస్తున్నారు. ఫలితంగా మార్కెట్‌లో మాంజా అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి.మాంజా దారంతో పక్షులతో పాటు ప్రజలకు ప్రమాదాలు జరుగుతున్నాయి. పతంగుల పండుగ స్టార్ట్ కాకముందే రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన వివిధ ఘటనలు మాంజా ఎంత డేంజర్ అనే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. కొద్దిరోజుల కిందట జనగామ జిల్లాకు చెందిన పదేళ్ల బాలుడు వీక్షిత్.. తల్లిదండ్రులతో కలిసి బైక్‌పై వెళ్తుండగా గొంతు భాగంలో



మాంజా తగిలి తీవ్ర గాయమైంది. ఆయన హాస్పిటల్‌లో చికిత్స పొంది ప్రాణాలు దక్కించుకున్నాడు.ఆ తరువాత బచ్చన్నపేటకు చెందిన సనత్‌కుమార్ తన ఇద్దరు స్నేహితులతో కలిసి బండిపై వెళ్తుండగా.. మాంజా తగిలి సనత్ కుమార్ గొంతుకు తీవ్ర గాయమైంది. బైక్ అదుపు తప్పి కింద పడటంతో మిగతా ఇద్దరు స్నేహితులు గాయపడ్డారు. జనగామ పట్టణంలోని సిద్దిపేట రోడ్డులో కూడా ఇటీవల మాంజా తగిలి నలుగురు వ్యక్తులు గాయపడ్డారు. గాయపడిన వారిలో పదేళ్ల బాలుడు కూడా ఉన్నాడు.రెండు రోజుల కిందట చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన ఏరువ కృష్ణారావు.. తన ద్విచక్ర వాహనంపై కొత్తగూడెం వైపు వెళ్తున్నారు. మాంజా గొంతుకు చుట్టుకుని వాయునాళం 75 శాతం వరకు తెలిగిపోయింది. మరో చేతితో మాంజా దారాన్ని పట్టుకునే ప్రయత్నం చేయగా ఆ చేతి వేళ్లకు కూడా గాయాలై తీవ్ర రక్త స్రావమైంది. రెండు రోజుల కిందట షాద్‌నగర్‌కు చెందిన రంగనాథ్, తన భార్యతో కలిసి ముచ్చింతల్ వైపు నుంచి వస్తున్నారు. మాంజా కారణంగా రంగనాథ్ గొంతు కొంతమేర కోసుకుపోయింది. దాన్ని తొలగించే క్రమంలో రంగనాథ్ భార్య చేతులకు కూడా గాయాలు అయ్యాయి.రంగారెడ్డి జిల్లాలో గురువారం బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలకు మాంజా దారం చుట్టుకోవడంతో.. వాళ్లిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. ఇలా మాంజాతో తరచూ ప్రమాదాలు జరుగుతుండగా.. దానిని అరికట్టే విషయంలో అధికారులు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# కన్ఫ్యూజన్ లో గులాబీ కేడర్

హైదరాబాద్, జనవరి 4, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారా? పార్టీ వ్యవహారాలను కేటీఆర్ లేదా కవితకు అప్పగించారా? పార్టీ కేడర్ ఎందుకు కన్ఫ్యూజన్‌లో పడింది? సీఎం రేసు కోసం కేటీఆర్‌-కవిత పోటీ పడుతున్నారా? ఇదే చర్చ పార్టీ నేతలతోపాటు కేడర్‌ను వెంటాడుతోంది.అధికారం పోయిన తర్వాత గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటోంది బీఆర్ఎస్. నేతల వలసలు కాసేపు పక్కన బెడితే.. వయోభారం కారణంగా మాజీ సీఎం కేసీఆర్ మునుపటి మాదిరి గా రాజకీయాల్లో యాక్టివ్ కాలేకపోతున్నారు.ఇక అసలు విషయానికొద్దాం..పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు, రెండు వారాల కిందట ఫ్యామిలీ సభ్యులతో కేసీఆర్ సమావేశమయ్యార. దీనికి కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావు మరో ముగ్గురు కీలక నేతలు హాజరయ్యారు. అనారోగ్యం, వయో భారం కారణంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాలనే ఆలోచన బయటపెట్టారట. పార్టీకి కావాల్సిన సలహాలు మాత్రం ఇస్తానని, మీ ముగ్గురు పార్టీ వ్యవహారాలు చూసుకోవాలని చెప్పారట పెద్దాయన.ప్రస్తుతం ప్రతిపక్ష నేతగా తాను కొద్దిరోజులు కంటిన్యూ అవుతానని అన్నారట. వీలు కుదిరినప్పుడు అసెంబ్లీకి వచ్చి వెళ్తానని, సమావేశాలు సైతం మీరే చూసుకోవాలని తెలిపారట. అయితే పార్టీలో ఎవరికి ఏయే పదవులు అన్నదానిపై నోరు ఎత్తలేదని తెలుస్తోంది.ఇటీవల మీడియాతో చిట్ చాట్ చేసిన కేటీఆర్, ప్రస్తుతం కేసీఆర్ రెస్టు తీసుకుంటున్నారని అన్నారు. అంతేకాదు పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరుగుతాయని చెప్పడం వెనుక ఉద్దేశం ఇదేనని అంటున్నారు. దీంతో అధ్యక్షుడు పోటీకి కేటీఆర్‌-కవిత మధ్య పోటీ నెలకొందని తెలుస్తోంది.కార్యకర్తలతో సమావేశం పెట్టినప్పుడల్లా హార్డ్ కోర్ అభిమానులు మాత్రం కేటీఆర్ సీఎం.. కవిత సీఎం



స్లోగన్ చేయడం కూడా అధిపత్యం ఎవరి ఎత్తులు వారు వేస్తున్నట్లు చెబుతున్నారు పార్టీ నేతలు. జరుగుతున్న పరిణామా లను గమనించిన కారు పార్టీ కార్యకర్తలు కాసింత డైలామాలో పడిపోయారు. రేపోమాపో స్థానిక ఎన్నికలు రానున్నాయి. ఎన్నికల ముందు ఈ తరహా కన్ఫ్యూజన్ కరెక్ట్ కాదనే వాదన బలంగా వినిపిస్తోంది. దీనివల్ల కేడర్ చెదిరిపోయే పరిస్థితి తలెత్తవచ్చని అంటున్నారు.పార్టీ వ్యవహారాలు కేటీఆర్‌-కవిత చుట్టూ తిరగడంతో హరీష్‌రావు మద్దతుదారులు ఆసక్తి గమనిస్తున్నారు. పార్టీలో ఇంత జరుగుతున్నా, తమ అభిమాన నేత నోరు మెదప పోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నారు. దీనిపై అప్పుడే పార్టీలో చిన్నపాటి చర్చ మొదలైపోయిందిఒకప్పుడు రూరల్‌గా బలంగా ఉండేది కారు పార్టీ. మొన్నటి ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లు ఝలక్ ఇచ్చారు. ఈ క్రమంలో పార్టీలో అంతర్గత వ్యవహారాలు కేడర్‌తోపాటు నేతలకు మింగుడుపడడం లేదు. ఈ వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో వెయిట్ అండ్ సీ.

# చంపేస్తున్న చలి

హైదరాబాద్, జనవరి 4, ( తెలంగాణలో రోజురోజుకి చలి తీవ్రత విపరీతంగా పెరుగుతుందని వాతావరణశాఖ చెప్పింది. గతేడాది కంటే ఈసారి ఉష్ణోగ్రతలు మరింత తీవ్రంగా పడిపోతున్నాయని అధికారులు ప్రకటించారు. ఇదిలా ఉంటే రెండు రోజుల నుంచి తెలంగాణలో ఉన్నట్లుండి చలి విపరీతంగా పెరుగుతుంది. రాబోయో రోజుల్లో దక్షిణాది జిల్లాల కంటే ఉత్తరాదిలో చలి తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ అధికారి ధర్మరాజు వివరించారు. తెలంగాణలో శీతాకాలం మొదలు సాధారణ స్థాయి కంటే చలి తీవ్రత చాలా ఎక్కువే ఉందని ఆయన వివరించారు. సాధారణ ఉష్ణోగ్రతలు చూసుకుంటే ఆదిలాబాద్లో 12.8 డిగ్రీల నుంచి 7.2 డిగ్రీల దిగువకు పడిపోయాయి. అలా అన్ని జిల్లాల్లో 2 నుంచి 4 డిగ్రీల వరకు నమోదు అవుతున్నట్లు చెప్పారు.రోజుల్లో తెలంగాణలోని ఉత్తరాది జిల్లాలైన ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్ జిల్లాల్లో చలి తీవ్రత భారీగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ మూడు జిల్లాలో ఎల్లో అలెర్ట్ జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. సంక్రాంతి సమయంలో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశాలున్నాయన్నారు. రాష్ట్రంలో ఈశాన్య గాలులు చురుకుగా వీస్తున్నాయని, దాని ప్రభావంతోనే గత రెండు రోజులుగా చలి తీవ్రత బాగా పెరిగినట్లు వాతావరణ శాఖ అధికారి చెప్పారు.ఈశాన్య గాలులతో పాటు రాష్ట్రంపై తూర్పు గాలుల ప్రభావం కూడా ఉందన్నారు. ఈ గాలుల కారణంగా ఉదయం వేళ దట్టమైన పొగ మంచు కురిసే అవకాశం బాగా ఉందని చెప్పారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రతో పాటు పొగ మంచు ఎక్కువగా కురవనున్నట్లు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. హైదరాబాద్లో సాధారణం కంటే 2 డిగ్రీలు తక్కువ నమోదు అవుతున్నాయి. రానున్న మూడు రోజులు



కూడా ఇదే పరిస్థితి కనిపిస్తుందన్నారు.రాష్ట్రంలో చలి తీవ్రత పెరిగిపోయింది. సంగారెడ్డి, ఆదిలాబాద్, ఆసిఫాబాద్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు తీవ్రంగా పడిపోయాయి. అత్యంత కనిష్ఠంగా కుమురంభీం జిల్లా సిర్పూర్, గిన్నెదారిలో 6.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు అధికారులు తెలిపారు.సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 7.7, కుమురంభీం జిల్లా తిర్యానీలో 7.9, ఆల్గోల్‌లో 7.6 డిగ్రీలు,వికారాబాద్ జిల్లా మోరీన్‌పేటలో 7.3 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 6.9 ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.ఆదిలాబాద్ జిలా బేలలో 7.1 డిగ్రీలు, ఆదిలాబాద్ జిల్లా ఆర్లీలో 7.2, , ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇక హైదరాబాద్‌లో అత్యంత కనిష్ఠంగా హెచ్సీయూ, బీహెచ్ఐఎల్ 8.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా రాజేంద్రనగర్‌లో 9.4, మౌలాలీలో 9.6, శివరామ్‌పల్లిలో 10.9 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

# విజయవాడలో విశ్వ హిందూ పరిషత్‌శంఖారావం

విజయవాడ, జనవరి 4,ఎప్పటినుంచో హిందూ దేవాలయాల పరిరక్షణ, నిర్వహణ హిందువుల చేతిలోనే ఉండాలంటూ డిమాండ్ చేస్తున్న విశ్వ హిందూ పరిషత్ విజయవాడలో ఆదివారం నాడు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తోంది. “ హైందవ శంఖారావం “ పేరుతో విజయవాడ సమీపంలోని కేసరపల్లిలోని 30 ఎకరాల మైదానంలో సభ జరగబోతున్నట్టు ఎ̄ఊఖ నేత గోకరాజు గంగరాజు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం నుండి సాయంత్రం వరకూ ఈ సభ జరగబోతుంది. దీనికి వివిధ ప్రాంతాల నుంచి హిందూ సంఘాల ప్రతినిధులు హాజరవుతున్నారు. ఈ సభ ఉద్దేశం, ప్రధాన డిమాండ్లు ఇవే..!

1) హిందూ దేవాలయాల్లో, దేవదాయ ధర్మదాయ శాఖలో పనిచేస్తున్న అన్య మత ఉద్యోగులను తొలగించాలి

2) అన్ని దేవాలయాల్లోనూ పూజ ప్రసాద కైంకర్య సేవలన్నీ భక్తిశ్రద్ధలతో జరిగేలా చర్యలు చేపట్టాలి. దాన్ని ఉల్లంఘించే వారికి కఠిన శిక్షలు ఉండాలి.

3)దేవాలయాల ఔట్సోర్సింగ్ ఉద్యోగుల్లోనూ హిందువులు మాత్రమే ఉండాలి

4) దేవాలయాల ట్రస్ట్ బోర్డుల్లో రాజకీయాలకు సంబంధం లేని హిందూ భక్తులు మాత్రమే సభ్యులు గా ఉండాలి

5) దేవాలయాల నిర్వహణపై ధర్మాచార్యులు తయారు చేసిన నమూనా పద్ధతిలోనే విధివిధానాలు ఉండాలి

6) దేవాలయాల పరిసరాల్లోని దుకాణాలు అన్ని హిందువులకు మాత్రమే కేటాయించాలి

7) దేవాలయాల ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే అన్యాక్రాంతమైన భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలి.

8) హిందూమతంపై హిందూ ఆలయాలపై కుట్రపూరితంగా దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలి

9) దేవాలయాల భూముల్లో అన్యమతస్తులు అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలి

10) దేవాలయాల ఆదాయాన్ని కేవలం ధర్మ ప్రచారానికి, సేవలకు మాత్రమే ఉపయోగించాలి. ప్రభుత్వ ప్రజా పాలన కార్యక్రమాలకు వినియోగించరాదు.

ఈ కీలక డిమాండ్లతో రేపు జరగబోయే హైందవ శంఖారావ సభకు భారీ ఎత్తున ప్రజలు రానున్నట్టు నిర్వాహకులు చెబుతున్నారు.

ఏపీలో 27 వేల ఎకరాల దేవాలయాల భూమి అన్యాక్రాంతం : ఎ̄ఊఖ

కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకూ ఎన్నో వేల దేవాలయాలు దెబ్బతిన్నాయని అలాగే చాలా ఆలయాల జీర్ణోద్ధరణ జరగాల్సి ఉందని విశ్వ హిందూ పరిషత్ ప్రతినిధులు చెబుతున్నారు. ఒక్క ఏపీలోనే 27 వేల ఎకరాల హిందూ దేవాలయాల భూమి అన్యాక్రాంతమైందని అలాంటి భూములను తిరిగి స్వాధీనం చేసుకుని దేవాలయాలకు అప్పగించాలనేది తమ ప్రధాన డిమాండ్ గా ఏపీ విశ్వవిందు పరిషత్ నేత సత్యం చెబుతున్నారు. ఈ సభ కోసం వచ్చే హిందూ భక్తులు సోదరుల కోసం అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్టు విశ్వ హిందూ పరిషత్ చెబుతోంది.

# యాదాద్రిలో అగ్ని ప్రమాదం.. ఒకరు మృతి

నల్గొండ, జనవరి 4, యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. పెద్దకందుకూరులో భారీ పేలుడు సంభవించింది. ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు సంభవించడంతో ఒక కార్మికుడు మృతిచెందగా.. మరో 10 మంది కార్మికులకు సైతం తీవ్ర గాయాలయ్యాయి. పేలుడు సంభవించడంతో కార్మికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ప్రాణ భయంతో కంపెనీ నుంచి బయటకు పరుగులు తీశారు.సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు యత్నిస్తున్నారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లలో ఆసుపత్రికి తరలిస్తున్నారు. పేలుడు సమాచారం అందుకున్న వెంటనే కార్మికుల కుటుంబసభ్యులు, బంధువులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. పేలుడు జరిగిన వెంటనే సైరన్ మోగించి మిగతా కార్మికులను అప్రమత్తం చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలిస్తున్నారు. ఘటన ఎలా జరిగిందన్న దానిపై ఆరా తీస్తున్నారు. జీడిమెట్ల పారిశ్రామికవాడలోని దూలపల్లిలో శుక్రవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ కెమికల్ గోదాంలో భారీగా మంటలు ఎగిసి పడి.. నిమిషాల్లో దట్టమైన పొగలు వ్యాపించాయి. పొగలతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్ని మాపక సిబ్బంది రెండు ఫైరింజన్లతో అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. అగ్నిప్రమాదం సంభవించడంతో దూలపల్లిలో కొంత సమయం భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని అధికారులు వెల్లడించారు

## ఆకట్టుకున్న జిరాఫీ సీజన్ 6 ఎగ్జిబిషన్

హైదరాబాద్ జనవరి 4,హైదరాబాద్ లోని ఫ్యాషన్ జిరాఫీ సీజన్ 6 ఎడిషన్ పేరుతో మహిళల్ని కట్టిపడేసే డిజైన్లు కొలువు తీరనున్నాయి. దీపావళి పండుగ సందర్భంగా బంజారాహిల్స్ లోని లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ ను నిర్వాహకురాలు బ స్నేహ పోలప్రగడ, మరియు స్నిగ్ధ పోలప్రగడ, సామ్ మానస రెడ్డి, కలిసి ప్రారంభించారు. రెండు రోజులపాటు కొనసాగే ఈ ఎగ్జిబిషన్ లో గుజరాత్, సూరత్, ముంబై, హైదరాబాద్, అహ్మదాబాద్, కోల్కతా, చెన్నై మరియు బెంగళూరు వంటి దేశంలోని ఉన్న వివిధ ప్రాంతాల నుండి సుమారు 100 మంది డిజైనర్లు విస్తృత శ్రేణి ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నట్లు తెలిపారు. ప్రదర్శనలో హ్యాండ్లూమ్ పట్టు సారీస్, డిజైనర్ జ్యువెలరీ, ఫుట్వేర్, లైఫ్ స్టైల్ యాక్సెసరీస్ వివిధ రకాల అందించడమే లక్ష్యంగా సేకరణలను కొనుగోలు చేయడానికి ప్రజలు ఈ ఎక్స్పోలో విచ్చేయవచ్చు అని నిర్వాహకురాలు తెలిపారు.

# ఇద్దరు మంత్రులకు పదవీ గండం

హైదరాబాద్, జనవరి 4, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయింది. ఏడాది పాలనలో మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం రేవంత్.. నిఘావర్గాలు, సునీల్ కనుగోలు టీమ్‌తో కలిసి సర్వే తెప్పించుకున్నారని తెలుస్తోంది. అయితే ఈ సర్వేలో సంచలన విషయాలు బయటకు వచ్చాయి. రేవంత్ కేబినేట్ లోని ఇద్దరు మంత్రులపై జనాలు తీవ్ర అసంతృప్తిలోఉన్నారని రిపోర్టులో వెల్లడైనట్లుగా తెలుస్తోంది. అయితే వారిని సీఎం స్వయంగా పిలిచి మాట్లాడుతారా లేకా కేబినేట్ నుంచి తొలిగిస్తారా అన్నది ఇప్పుడు మరింత హాట్ టాపిక్ గా మారింది. అంతేకాకుండా 20 మంది ఎమ్మెల్యేల పనితీరు బాలేదని రిపోర్టులో వెల్లడైనట్లుగా పొలిటికల్ సర్కిల్ లో జోరుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో కొత్తగా శాసనసభకు ఎన్నికైన ఎమ్మెల్యేలపైనే ఎక్కువగా ప్రజా వ్యతిరేకత ఉన్నట్లుగా సర్వేలో వెల్లడైందట. ఈ సర్వేలను త్వరలో ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో సీఎం రేవంత్ పంపించనున్నారట. దీంతో సర్వే నివేదికల్లో ఏముందన్న టెన్షన్ ఎమ్మెల్యేల్లో నెలకొంది. సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ఇటీవల సీఎం ఇంటికి వెళ్లిన కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు రేవంత్ క్లాస్ తీసుకున్నారు. కొత్తగా ఎన్నికైన కొంతమంది ఎమ్మెల్యేలు అత్యుత్సాహం చూపిస్తున్నారని, అతి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. వర్గ విభేదాలు పక్కన పెట్టాలని.. కార్యకర్తలకు సమయం ఇవ్వాలంటూ సూచించారు సీఎం. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలందరి రిపోర్టులు తన దగ్గర ఉన్నాయని.. నేను మారాను మీరు కూడా మారండి అంటూ సీఎం వారికి చెప్పారు. ప్రభుత్వ పథకాలను పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం వారికి సూచించారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు వెళదామని పార్టీ నేతలతో సీఎం చెప్పుకొచ్చారు. ఇదిలాఉండగా.. సీఎం రేవంత్ బృందం జనవరి 21 నుంచి 23వ తేదీ వరకు స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో పర్యటించనున్నారు. దావోస్‌లో 20 నుంచి 24వ తేదీ వరకు అంటే ఐదు రోజుల పాటు 'ప్రపంచ ఆర్థిక వేదిక' వార్షిక సదస్సు జరగనుంది. ఈ సదస్సులో తెలంగాణకు మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్ బృందం ప్రణాళికలను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

హైదరాబాద్ లో బుర్జ్ ఖలీఫా తరహా టవర్

దుబాయ్ నగరంలో ప్రముఖ ఐకానిక్ సింబల్‌గా ఉన్న బుర్జ్ ఖలీఫా టవర్ లాంటిదాన్ని హైదరాబాద్ శివారులో ఉనికిలోకి రానున్న ఫ్యూచర్ సిటీ (ఫోర్త్ సిటీ)లోనూ నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈనెల 13 నుంచి 24 వరకు ఆస్ట్రేలియా, సింగపూర్, దావోస్‌లలో పర్యటించనున్న ముఖ్యమంత్రి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ బృందం దీనికి సంబంధించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను పారిశ్రామికవేత్తలకు ప్రదర్శించి నిర్మాణం కోసం ముందుకు రావాల్సిందిగా కోరే అవకాశమున్నది. గతేడాది దావోస్ పర్యటన సందర్భంగా ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ కాన్సెప్ట్‌ను అక్కడి ఇన్వెస్టర్లకు పరిచయం చేశారు. దీనికి కొనసాగింపుగా నిర్మాణానికి అవసరమైన ప్రాథమిక డిజైన్, ప్లానింగ్ గురించి ఈసారి పర్యటన సందర్భంగా వివరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సచివాలయ వర్గాల సమాచారం. హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కనెక్టివిటీ ఉన్నందున ఫోర్త్ సిటీకి అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధుల రాకపోకలకు వీలుగా ఉంటుందన్నది ప్రభుత్వ ఉద్దేశం. దీనికి తోడు ప్లాన్డ్ సిటీగా తీర్చిదిద్దాలని భావిస్తున్నందున ఇండస్ట్రియల్, ఫార్మా, కమర్షియల్, టూరిజం క్లస్టర్లను ఫోర్త్ సిటీలో నెలకొల్పాలని ఆలోచిస్తున్నది. వేలాది ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ నిర్మాణం కానున్నది. ఫోర్త్ సిటీని రాష్ట్ర ప్రభుత్వం 'ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ'గా భావిస్తున్నది. ఇప్పటికే హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలుగా ఉండగా ఫ్యూచర్ సిటీ ఫోర్త్ సిటీగా అవతరించనున్నది. ఫోర్త్ సిటీకి సింబాలిక్‌గా బుర్జ్ ఖలీఫా టవర్ లాంటిదాన్ని ఈ సిటీ మధ్యలో నిర్మించాలని ప్రభుత్వం భావిస్తున్నది. 300 అడుగుల వెడల్పయిన రహదారులు, వాటికి అనుసంధానించేలా రేడియల్ రోడ్లపై ఇప్పటికే రహదారుల మంత్రిత్వశాఖ స్పష్టమైన అవగాహనతో ఉన్నది. ఎలాగూ రీజినల్ రింగు రోడ్డు ఈ సిటీ మీదుగా వెళ్తున్నందున రోడ్డు కనెక్టివిటీ కూడా సౌలభ్యంగా ఉంటుంది. స్పోర్ట్స్, స్కిల్స్ యూనివర్శిటీలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన వివిధ రంగాలను కూడా ఫోర్త్ సిటీలో భాగం చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. దుబాయ్ నగరంలో పక్కా ప్రణాళికతో అర్బన్ సిటీని నిర్మించినట్లుగానే హైదరాబాద్ శివారులో శంషాబాద్ అవతలి వైపు రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లోని ప్రాంతాల్లో కొన్ని ఫోర్త్ సిటీలో భాగం కానున్నాయి. ఇప్పటివరకూ పారిశ్రామికంగా పెద్దగా అభివృద్ధికి నోచుకోని ఈ ప్రాంతమంతా ఫోర్త్ సిటీ నిర్మాణంతో డెవలప్డ్ ప్రాంతంగా మారనున్నది. ఉపాధి అవకాశాలతో పాటు రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూర్చే సిటీగా ఆవిర్భవించనున్నది. సైబరాబాద్ ప్రాంతంలో దాదాపుగా ఖాళీ జాగా లేకుండా ఐటీ (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), దాని అనుబంధ పరిశ్రమలు ఏర్పాటై హైదరాబాద్, సికింద్రాబాద్‌లతో పోల్చలేని తీరులో అభివృద్ధి చెందింది. దీన్నిమరిపించేలా ఫోర్త్ సిటీ ఉనికిలోకి రావాలన్నది ప్రభుత్వ ఆలోచన. దీనికి తోడు మూసీ రివర్ ఫ్రంట్ డెవప్‌మెంట్ ప్రాజెక్టుతో పర్యాటక రంగం కూడా కొత్త పుంతలు తొక్కనున్నది. దావోస్ పర్యటన తర్వాత ఏయే దేశాల కంపెనీలు ఫోర్త్ సిటీ అభివృద్ధిలో పాలుపంచుకోనున్నాయనేది స్పష్టం కానున్నది

# సీబీఐ విచారణకు అనుమతి అవసరం లేదు

న్యూఢిల్లీ, జనవరి 4 (దేశంలోని 10 రాష్ట్రాలకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) విచారణకు రాష్ట్రాల సమ్మతి అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ రాష్ట్రాల్లో తెలంగాణ, పంజాబ్, జార్ఖండ్, కేరళ, మిజోరం, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్, మేఘాలయ, తమిళనాడు ఉన్నాయి. సీబీఐకి రాష్ట్రాల ఎంట్రీలో ఆ రాష్ట్రాల జనరల్ కన్సంట్ అవసరం లేదని తెలిపింది. అవినీతి కేసులో ఇద్దరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై సీబీఐ దర్యాప్తును రద్దు చేస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును న్యాయమూర్తులు సీటీ రవికుమార్, రాజేష్ బిందాల్‌లతో కూడిన ధర్మాసనం జనవరి 2న కొట్టివేసింది. పోస్టింగ్ స్థలంతో సంబంధం లేకుండా, పై వాస్తవ పరిస్థితులను బట్టి వారు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు/కేంద్ర ప్రభుత్వ అండర్‌టేకింగ్ ఉద్యోగులు అని, అలాగే అవినీతి నిరోధక చట్టం ప్రకారం తీవ్రమైన నేరాలకు పాల్పడ్డారని బెంచ్ పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై సీబీఐ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడంతో ఈ కేసు వచ్చింది. అయితే రాష్ట్రంలో సీబీఐ దర్యాప్తు చేయాలంటే ఆయా రాష్ట్ర ప్రభుత్వాల నుండి అనుమతి తీసుకోవాల్సి ఉండేది. ఈ నిబంధన తెలంగాణ, జార్ఖండ్, పంజాబ్, కేరళ, మిజోరం, బెంగాల్, చత్తీస్ గఢ్, రాజస్థాన్, మేఘాలయ, తమిళనాడు రాష్ట్రాలలో అమలులో ఉంది. అయితే ఏపీలో ఇద్దరు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై సీబీఐ దర్యాప్తు చేయడాన్ని ఏపీ హైకోర్టు రద్దు చేసింది. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం రాష్ట్రాల పరిధిలో పనిచేస్తున్న కేంద్ర ఉద్యోగులపై ఎఫ్ఐఆర్ నమోదుకు సీబీఐకి రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి అవసరం లేదని స్పష్టం చేసింది. సందర్భంగా ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఇక నుంచి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులపై సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (అఃఐ) విచారణ కోసం రాష్ట్రాల సమ్మతి అవసరం లేదని తేల్చి చెప్పింది.

# అర్హులైన ప్రతి రైతుకు 2 లక్షల రుణమాఫీ చేశాం గత ప్రభుత్వాలు ఎప్పుడూ చేయలేదు.

**కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీలో పదవులు**

**ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

భువనగిరి జనవరి 4, నల్గొండ జిల్లా, శాలి గౌరారం వ్యవసాయ మార్కెట్ నూతన పాలక వర్గం ప్రమాణ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు ముఖ్య అతిథిగా హాజరైయారు.స ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత పది ఏళ్ల పాలనను,సంవత్సరం ప్రజాపాలనను పోల్చే చూసుకోవాలని కార్యకర్తలకు తెలిపారు. మిగులు బడ్జెట్ తో ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన 7 లక్షలు అప్పు చేశారు. చిత్తశుద్ధితో పాలన చేసి,సరైన పద్దతిలో ఖర్చు పెట్టింటే బంగారు తెలంగాణ సాధ్యం అయేది. నిరుద్యోగ సమస్యల ఉండేది కాదు. చేసిన అభివృద్ధి పనులను మనం విస్తృతంగా ప్రచారం చేయాలి. మరో 90 రోజులలో స్థానిక ఎన్నికలు జరుగతాయి. వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. మనస్పర్థలు లేకుండా కష్టపడి సమన్వయ గా పనిచేయాలి. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ ఈ రోజు నియోజకవర్గం లో తిరిగే పరిస్థితి లేదు. నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ చైర్మన్ శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహ ఖంఅూ చైర్మన్ మురళి, డైరెక్టర్లు స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రయోజనాలను రైతులకు వివరించి, భూ సేకరణ

హైదరాబాద్, జనవరి 4, ప్రాంతీయ రింగ్ రోడ్డు నిర్మాణంపై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ చేసింది. రీజనల్ రింగు రోడ్డు ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరించాలన్నారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న అన్ని జిల్లాల కలెక్టర్లు రైతులకు వీలైనంత ఎక్కువ మొత్తం పరిహారం వచ్చేలా చూడాలన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ జాతీయ రహదారుల భూ సేకరణ, పరిహారం, హ్యామ్ విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. 'భూ సేకరణకు సంబంధించి స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించాలి, తరచూ రైతులతో సైతం సమావేశమై ఆయా రహదారుల నిర్మించడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించడంతో భూ సేకరణ వేగవంతం చేయవచ్చు. ఆర్‌ఆర్‌ఆర్ (దక్షిణ భాగం)కు ఎన్‌హెచ్‌ఏఐ ప్రాథమికంగా ఆమోదం తెలిపింది కనుక హెచ్‌ఎండీఏతో అలైన్‌మెంట్ చేయించాలి. హైదరాబాద్‌ను కలిపే 11 రహదారులకు ఆటంకం లేకుండా రేడియల్ రోడ్లు నిర్మించాలి. ఈ రోడ్లకు సంబంధించి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉంది. పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలం కావడంతో పాటు ఔటర్ రింగు రోడ్డు, ఆర్‌ఆర్‌ఆర్ అనుసంధానంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని' సీఎం రేవంత్ రెడ్డి కలెక్టర్లు, అధికారులను ఆదేశించారు. మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, హన్మకొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా సాగే నాగ్‌పూర్- విజయవాడ (ఔఊ 163ఉ) రహదారి, ఆర్మూర్- జగిత్యాల- మంచిర్యాల రహదారి (ఔఊ 63), జగిత్యాల నుంచి కరీంనగర్ (ఔఊ 563) రహదారుల నిర్మాణంతో పాటు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో రహదారుల నిర్మాణానికి భూ సేకరణ, అటవీ అనుమతుల్లో అడ్డంకుల తొలగింపునకు అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ రహదారుల నిర్మాణంలో అటవీ శాఖ ఎందుకు కొర్రీలు పెడుతోందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు డోబ్రియల్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తాం, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఆర్ అండ్ బీ, అటవీ శాఖ నుంచి ఈ సమస్యల పరిష్కారానికి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా కేటాయించాలని సూచించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారితో 10 రోజులకోసారి సమీక్షించి త్వరగా క్లియరెన్స్ వచ్చేలా చూడాలన్నారు. ఇక్కడ కాకపోతే సంబంధిత శాఖల మంత్రులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులు, అధికారులతో సమావేశమై అనుమతులు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అండర్ పాస్‌ల నిర్మాణాన్ని విస్మరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ సమస్య ఎదురుకాకుండా నిర్మాణ సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని రేవంత్ ఆదేశించారు. రైతులు కిలోమీటర్ల మేర వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా చూడాలన్నారు. హ్యామ్ విధానంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్ల మేర



రహదారులు నిర్మించాలి. ఈ రహదారుల నిర్మాణానికి సంబంధించి పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలి. ఇందుకు సంబంధించి కన్సల్టెన్సీల నియామకం, డీపీఆర్ ల తయారీతో రహదారుల నిర్మాణంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. 3 సంవత్సరాలలో రహదారుల నిర్మాణం పూర్తికావాలన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టాలి, కూలిన వంతెలను వెంటనే నిర్మించాలని ఆదేశించారు. ఈ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు వెంటనే విడుదల చేసి, కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను పొందాలని ఆర్థిక శాఖ అధికారులకు రేవంత్ సూచించారు. రాష్ట్రంలో గ్రామ పంచాయతీలతో సహా ప్రతీ గ్రామం నుంచి మండల కేంద్రానికి బీటీ రోడ్డు ఉండాలని.. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రోడ్డు వెడల్పు ఉండేలా డిజైన్ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇందుకు సంబంధించి విడతల వారీగా నిధులు విడుదల చేయాలని ఆదేశించారు. ఇకపై రాష్ట్రంలో ఏ గ్రామానికి రోడ్డు లేదు అనే మాట తనకు వినపడొద్దని అధికారులతో అన్నారు.

# సిపిఎం జిల్లా 12వ మహాసభలకు భారీగా తరలివెళ్లిన సిపిఎం శ్రేణులు.

**వాహనాల జెండా ఊపి ప్రారంభించిన పట్టణ కార్యదర్శి శ్రీను**



బద్వేలు జనవరి 4, కడప జిల్లా సమగ్ర అభివృద్ధికై నేడు ,రేపు కడప నగరంలో జరిగే సిపిఎం కడప జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయుటకు బద్వేలు పట్టణం నుండి భారీగా సిపిఎం శ్రేణులు కడప నగరానికి వెళ్లడానికి వాహనాలను సిపిఎం పట్టణ కార్యదర్శి కె. శ్రీను జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ×ఈ సందర్భంగా సిపిఎం బద్వేల్ పట్టణ కార్యదర్శి కె. శ్రీను మాట్లాడుతూ... నిత్యం పెరుగుతున్న ధరలతో తరుగుతున్న ఆదాయాలతో, నిరుద్యోగంతో సామాన్యులు సతమతమవుతున్నారని, రాష్ట్రం కరువు కోరల్లో చిక్కుకుపోయిందని, వైద్యం, విద్య ఖరీదైన సరుకులు అయ్యాయని, విద్యుత్ చార్జీలు తడిసి మోపిడయ్యాయని, దళితులు,గిరిజనులు, మహిళలు,వెనుకబడిన తరగతులు, మైనార్టీలు ఇతర పేద వర్గాలు నిర్లక్ష్యానికి, అవమానాలకు, అత్యాచారాలకు దాడులకు గురవుతున్నారని, ఈ కష్టాలను తీర్చే చర్యల గురించి శాశ్వత పరిష్కారాల గురించి ప్రభుత్వాలు ఆలోచించడం లేదని, కొన్ని సంక్షేమ స్కీములను అమలు చేస్తే చాలు అన్నట్లు, వాటితోనే ప్రజలందరి సమస్యలు తీరిపోతాయి అన్నట్లు వ్యవహరిస్తున్నారని, మరోవైపు కార్పొరేట్లకు ప్రజలందరికీ ఉమ్మడి సంపదగా ఉన్న భూములను, గనులను, రేవులను, సముద్ర తీరాన్ని ఆఖరికి అడవులను సైతం అప్పనంగా కట్టబెడుతున్నారని, మన ఆంధ్ర రాష్ట్రాన్ని రెండు ముక్కలుగా చేసిన తర్వాత విభజన చట్టంలో ఇచ్చిన హామీలను కేంద్రంలో వరుసగా మూడవ సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం హామీలు అమలు చేయడానికి నిరాకరిస్తూ వస్తుందని, రాష్ట్రంలో ఉన్న ఐదు కోట్ల మంది ప్రజలను బిజెపి ప్రభుత్వం నిలువునా మోసం చేసిన ఆ విషయంలో టిడిపి నాయకత్వంలోని ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడానికి నోరు మెదపడం లేదని, ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ధైర్యంగా ఎండగడుతూ నిరంతరం ప్రజల్ని చైతన్యవంతం చేస్తున్నది సిపిఎం అని, విశాఖ ఉక్కు పరిరక్షణ కడప ఉక్కు పరిశ్రమ ,పోలవరం నిర్వాసితుల పునరావాసం, అమరావతి రాజధాని నిర్మాణం, కరువు సమస్యలు, విద్యుత్ చార్జీలు, పన్నుల భారం, ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతున్న ప్రజల సమస్యల మీద పనిచేస్తూ వాటి పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను సిపిఎం ముందుకు తెస్తున్నదని, ప్రజల మధ్య మత సామరస్యాన్ని ఐక్యతను కాపాడుకోవడానికి ప్రజలను సిపిఎం జాగృతుల్ని చేస్తుందని, అధికార, ప్రతిపక్ష పార్టీల నిరంకుశ ఏకపక్ష పోకడలను రాజీ లేకుండా ప్రతిఘటిస్తూ నానాటికి కరిగిపోతున్న ప్రజాస్వామ్య విలువలను సాంప్రదాయాలను కాపాడుకునేందుకు సిపిఎం ప్రయత్నిస్తుందని, ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటూ ప్రజాసేవ చేయడంలో సిపిఎం ఎప్పుడు అగ్రభాగాన ఉందని, బలహీనులు ఇతర పేదల భూములను కబ్జా చేసే గ్రామీణ పెత్తందారుల ఆగడాలని ప్రతిఘటిస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్నదని, సామాన్య ప్రజల కోసం బాధితుల కోసం అనునిత్యం ఉద్యమించే సిపిఎం పార్టీని ప్రజలందరూ ఆదరించి మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం బద్వేల్ పట్టణ కమిటీ సభ్యులు ఎం. చిన్ని, పి. మోక్షమ్మ,ఎస్. రాయప్ప, జి. అనంతమ్మ, ఎన్. కైరున్ బీ, కె. నాగబాబు,సి. సుబ్బారాయుడు, యస్.కె.మస్తాన్,పార్టీ సభ్యులు పి.కొండయ్య, ఎస్.కె ఆదిల్, కె. బాబయ్య, మస్తాన్ బీ, జి. రాజగోపాల్, యు. బాలమ్మ, జి. సుబ్బరాయుడు, ఎస్. ఫాతిమా, బాలస్వామి, వెంకటపతి, వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసులు, శివకృష్ణ, కృష్ణమాచారి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే ఆస్తి హక్కు రద్దు

హైదరాబాద్ జనవరి 4తల్లిదండ్రుల సంరక్షణ పోషణ నైతిక చట్టపరమైన బాధ్యతగా పేర్కొంటూ దేశ అత్యున్నత న్యాయస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తల్లిదండ్రులను చూసుకోవడం పిల్లల నైతిక బాధ్యత మాత్రమే కాదు, న్యాయపరమైన బాధ్యత కూడా అని సుప్రీంకోర్టు తాజా నిర్ణయం లో పునరుద్ఘాటించింది. తల్లిదండ్రులను కాపాడు కోవడం ఆర్థిక బాధ్యత మాత్రమే కాదు, సామాజిక, నైతిక బాధ్యత అని, దానిని నెరవేర్చడం పిల్లల బాధ్యత అని కోర్టు పేర్కొంది. ఆ బాధ్యతను విస్మరించిన కూతురు, కుమారులకు తల్లిదండ్రుల ఆస్తిని పొందే హక్కు లేదని కోర్టు తేల్చి చెప్పింది.

వృద్ధాప్యంలో అమ్మా నాన్నల బాగోగులన్నీ చూసుకుంటానని హామీనిచ్చి, వారి నుంచి ఆస్తి పొందిన కుమారుడు ఇచ్చిన మాట తప్పడంతో ఓ కన్న తల్లి కోర్టును ఆశ్రయించింది.

ఈ కేసును విచారించిన జస్టిస్ సి.టి.రవికుమార్, జస్టిస్ సంజయ్ కరోల్ ధర్మాసనం.. ఆ కుమారుడికి ఇచ్చిన గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసింది. అనంతరం ఆస్తి పై వృద్ధుల హక్కును పునరుద్ధరించింది.

ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బిడ్డల నిరాదరణకు గురయ్యే తల్లిదండ్రులకు 2007లో ప్రభుత్వం తీసుకొచ్చిన తల్లిదండ్రుల, వృద్ధుల సంరక్షణ, పోషణ చట్టం అండగా నిలుస్తుందంటూ పేర్కొంది. ఈ చట్టం ప్రకారం ఏర్పాటైన ట్రైబ్యునళ్లు. కన్నవారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన బిడ్డల విషయంలో సత్వర విచారణ జరుపుతాయని పేర్కొంది. ఇలాంటి వివాదాల్లో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చిన ఆస్తిపై యాజమాన్య హక్కులు తిరిగి వాళ్లకే దక్కేలా ఆదేశించే అధికారం ఆ ట్రైబ్యునళ్లకు ఉంటుందని న్యాయస్థానం స్పష్టంచేసింది. తద్వారా వృద్ధులైన తల్లిదండ్రులకు ఆర్థికపరమైన భరోసా లభిస్తుందని పేర్కొంది. మిగిలిన ఆస్తిని కూడా ఇచ్చేయాలంటూ తమపై కన్న కొడుకే నిర్దాక్షిణ్యంగా దాడి చేస్తున్నాడంటూ మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తార్‌పుర్‌కు చెందిన ఓ మహిళ న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. అతనికి అప్పటికే గిఫ్ట్ డీడ్ గా కొంత ఆస్తిని ఇచ్చామని చెప్పుకొచ్చారు. ప్రేమ, ఆప్యాయతలు కనుమరుగైన పరిస్థితుల్లో ఆ గిఫ్ట్ డీడ్‌ను రద్దు చేసి ఆస్తిపై తమ హక్కును పునరుద్ధరించాలని ఆమె న్యాయస్థానాన్ని వేడుకుంది.



## ఆసీస్‌పై అదిరిపోయే స్టార్టింగ్..

# తొలి భారత బ్యాటర్‌గా యశస్వి ఘనత

సిడ్నీ టెస్టులో ( భారత్ రెండో ఇన్నింగ్స్ కొనసాగుతోంది. నాలుగు పరుగుల స్వల్ప తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో బరిలోకి దిగిన టీమ్‌ఇండియాకు మొదటి ఓవర్‌లోనే అదిరిపోయే ఓపెనింగ్ దక్కింది. మిచెల్ స్టార్క్ ( ) వేసిన తొలి ఓవర్‌లోనే జైస్వాల్ నాలుగు బౌండరీలు బాదేశాడు. ఈ ఓవర్‌లో 16 పరుగులు రాబట్టడం గమనార్హం. దీంతో టెస్టుల్లో మొదటి ఓవర్‌లోనే అత్యధిక పరుగులు కొట్టిన భారత బ్యాటర్‌గా యశస్వి జైస్వాల్ ఘనత సాధించాడు. అయితే, దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించిన యశస్వి (22)ని స్కాట్ బోలాండ్ బౌల్డ్ చేశాడు. దీంతో తొలిసారి బ్యాటర్‌గా యశస్వి ఆసీస్ పర్యటన ముగిసినట్లే.

నాలుగో భారత బ్యాటర్‌గా..


అంతర్జాతీయ అరంగేట్రం చేసిన తర్వాత యశస్వి ఆస్ట్రేలియా పర్యటనకు మొదటిసారి వచ్చాడు. పెర్త్ టెస్టులో సెంచరీతోపాటు ఐదు టెస్టుల్లో 43.44 సగటుతో 391 పరుగులు చేశాడు. భారత్ తరఫున టాప్ స్కోరర్ కాగా.. ట్రావిస్ హెడ్ (414లి) తర్వాత రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో తొలి సిరీస్‌లోనే ఎక్కువ పరుగులు చేసిన రెండో భారత బ్యాటర్‌గా నిలిచాడు. క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ (1977/78 సీజన్) 450 పరుగులు, వీరేంద్ర సెహ్వాగ్ (2003/04) 464 పరుగులు, మురళీ విజయ్ (2014/15) 482 పరుగులు సాధించారు.

కోహ్లీ.. మళ్లీ అదే తంతు

ఆస్ట్రేలియా పర్యటనలో బ్యాటర్‌గా విరాట్ కోహ్లీ (6) మరోసారి విఫలమయ్యాడు. తన బలహీనతను మరోసారి బయటపెట్టుకొని వికెట్‌ను సమర్పించాడు. బోలాండ్ బౌలింగ్‌లో ఆఫ్‌సైడ్ పడిన బంతిని కదిలించి స్లిప్‌లో స్మిత్‌కు విరాట్ ( క్యాచ్ ఇచ్చాడు. ఈ సమయంలో తీవ్ర అసహనంతో కోహ్లీ పెవిలియన్‌కు చేరాడు. ఐదు టెస్టుల సిరీస్‌లో విరాట్ తొమ్మిది ఇన్నింగ్స్‌ల్లో 27.14 సగటుతో 190 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక్క సెంచరీ ఉంది. మిగతా మ్యాచుల్లో కనీసం హాఫ్ సెంచరీ మార్క్‌ను తాకకపోవడం గమనార్హం. ఇక రెండో ఇన్నింగ్స్‌లో భారత్ ఇప్పటికే టాప్-4 ఆర్డర్ వికెట్లను కోల్పోయింది.

# వివాహ బంధంలోకి చెస్ దిగ్గజం మాగ్నస్ కార్ల్‌సన్

ప్రపంచ నంబర్‌వన్ చెస్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ త్వరలో పెళ్లిపీటలు ఎక్కనున్నారు. ఈ వారాంతంలో తన ప్రియురాలు ఎల్లా విక్టోరియా మలోన్ ను కార్ల్‌సన్ వివాహం చేసుకోనున్నట్లు నార్వేకు చెందిన పలు మీడియా వర్గాలు వెల్లడించాయి. ఓ రహస్య ప్రాంతంలో వీరు వివాహం చేసుకోనున్నట్లు సమాచారం. ఈవిషయాన్ని కార్ల్‌సన్ స్నేహితుడు మాగ్నస్ బార్‌స్టాడ్ ధ్రువీకరించారు. అయితే కుటుంబసభ్యులు, కొద్దిమంది బంధువుల సమక్షంలో వీరి వివాహం జరగనున్నట్లు పేర్కొన్నారు.



ఇటీవల జరిగిన వరల్డ్ బ్లిట్జ్ ఛాంపియన్‌షిప్‌లో ( పురుషుల ఓపెన్ విభాగంలో ప్రపంచ నంబర్‌వన్ ఆటగాడు మాగ్నస్ కార్ల్‌సన్ రష్యాకు చెందిన ఇయాన్ నెపోమ్నియాచితో తలపడ్డారు. కానీ, మూడుసార్లు గేమ్ డ్రాగా ముగిసింది. దీంతో టైటిల్‌ను ఇద్దరూ పంచుకోవాల్సి వచ్చింది.




# ఆసీస్ 181 పరుగులకు ఆలౌట్.. భారత్‌కు స్వల్ప ఆధిక్యం

ఆస్ట్రేలియాతో ( సిడ్నీ టెస్టు వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో భారత బౌలర్లు సత్తా చాటారు. మొదటి ఇన్నింగ్స్‌లో ఆసీస్‌ను 181 పరుగులకు ఆలౌట్ చేశారు. దీంతో టీమ్‌ఇండియాకు 4 పరుగుల ఆధిక్యం దక్కింది. అరంగేట్ర ఆటగాడు బ్యూ వెబ్‌స్టర్ (57) హాఫ్ సెంచరీ సాధించాడు. భారత బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ 3, సిరాజ్ 3, నితీశ్ 2, బుమ్రా 2 వికెట్లను పడగొట్టాడు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

ఓవర్‌నైట్ 9/1 స్కోరుతో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన ఆసీస్‌కు బుమ్రా షాక్ ఇచ్చాడు. లబుషేన్ (2)ను ఔట్ చేశాడు. సామ్ కొన్‌స్టాస్ (21) దూకుడు ప్రదర్శించేందుకు యత్నించాడు. బుమ్రా బౌలింగ్‌లోనూ బౌండరీలు రాబట్టాలని చూశాడు. మరోవైపు సిరాజ్ కూడా కట్టుదిట్టంగా బంతులేయడంతో ఆసీస్‌కు పరుగుల రాక కష్టమైంది. సిరాజ్ అద్భుతమైన బంతికి కొన్‌స్టాస్ స్లిప్‌లో యశస్వికి దొరికిపోయాడు. ఆ తర్వాత సిరాజ్‌తోపాటు ప్రసిధ్ ప్రభావం చూపించాడు. ప్రమాదకరమైన స్టీవ్ స్మిత్ (33)ను ప్రసిధ్ పెవిలియన్‌కు చేర్చాడు. సిరాజ్ బౌలింగ్‌లో ట్రావిస్ హెడ్ (4) ఔటయ్యాడు. వీరి క్యాచ్‌లను కేఎల్ రాహుల్ పట్టాడు. అరంగేట్ర మ్యాచ్‌లోనే హాఫ్ సెంరీ సాధించిన వెబ్‌స్టర్‌ను ప్రసిధ్ బోల్తా కొట్టించాడు. స్లిప్‌లో యశస్వి చురుకైన క్యాచ్ అందుకొన్నాడు. దూకుడుగా ఆడిన అలెక్స్ కేరీ (21)ను ప్రసిధ్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఇక తెలుగు కుర్రాడు నితీశ్ రెడ్డి స్వల్ప వ్యవధిలో కమిన్స్ (10), స్టార్క్ (1)ను పెవిలియన్‌కు చేర్చాడు. అయితే, మరోసారి చివరి వరుస బ్యాటర్లు లైయన్ (7లి), బోలాండ్ (9) విలువైన 15 పరుగులు జోడించారు. సిరాజ్ బౌలింగ్‌లో బోలాండ్ క్లీన్‌బౌల్డ్ కావడంతో ఆసీస్ ఇన్నింగ్స్ ముగిసింది.

సిడ్నీ టెస్టుకు రోహిత్ విశ్రాంతి తీసుకున్న సంగతి తెలిసిందే. అతడి బదులు జస్‌ప్రీత్ బుమ్రా సారథ్యం చేపట్టాడు. అయితే, ఆసీస్ ఇన్నింగ్స్‌లో 31వ ఓవర్ అనంతరం గాయం కారణంగా బుమ్రా మైదానం వీడాడు. స్కానింగ్‌కు వెళ్లాడు. దీంతో జట్టు పగ్గాలను సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (%ఎఱఅీష్ ఖశీష్త్రశ్రీఱ%) తీసుకున్నాడు. బుమ్రా మైదానం వీడే సమయానికి ఆసీస్ ఐదు వికెట్లను కోల్పోగా.. మిగతా సగం వికెట్లను 20 ఓవర్లలోనే విరాట్ నాయకత్వంలో బౌలర్లు పడగొట్టారు.




# బుమ్రా గాయంపై అప్‌డేట్ ఇచ్చిన ప్రసిద్ధ్ కృష్ణ

సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో ఐదో టెస్టుకు భారత కెప్టెన్‌గా జస్‌ప్రీత్ బుమ్రా (%జీఖంజూతీఱ్ దీబఎతీఖష్త్ర%) వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రెండో రోజు ఆటలో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో ఎనిమిది ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా.. మొదటి సెషన్‌లో లబుషేన్ (2)ని ఔట్ చేశాడు. అయితే, రెండో సెషన్ మధ్యలోనే అతను మైదానం వీడాడు. దీంతో భారత అభిమానులు ఆందోళనకు గురయ్యారు. గాయం కావడం వల్లే మైదానాన్ని వీడాడని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బుమ్రాకు ఏమైంది? అనే దానిపై ఫాస్ట్ బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ (%ూతీఖంఅస్త్ర ఖతీఅంష్త్రఱఖ%) అప్‌డేట్ ఇచ్చాడు. 'బుమ్రా వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. స్కానింగ్ కోసం ఆస్పత్రికి వెళ్లాడు. వైద్య బృందం అతడి పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. స్కానింగ్ రిపోర్ట్స్ వచ్చిన తర్వాత మాకు మరింత స్పష్టత వస్తుంది' అని ప్రసిద్ధ్ కృష్ణ పేర్కొన్నాడు.

'బుమ్రాను సిడ్నీలోని సెంటెనియల్ పార్క్ ప్రాంతంలోని ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతనికి వెన్ను నొప్పి ఉంది. ప్రస్తుతం స్కానింగ్ చేస్తున్నారు. సాయంత్రంలోగా రిపోర్ట్స్ వస్తాయి. రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి అతను సిద్ధంగా ఉన్నాడు. అయితే, బౌలింగ్ చేయాలా? లేదా అనేది ఆదివారం అతని పరిస్థితిని బట్టి తుది నిర్ణయం తీసుకుంటారు' అని సంబంధిత వర్గాలు తెలిపాయి. స్కానింగ్‌లో ఎలాంటి ఇబ్బంది లేదని వస్తే అభిమానులకు ఊరట కలగడం ఖాయం. సిరీస్ విజేతను తేల్చే ఈ మ్యాచ్‌లో బుమ్రా తిరిగి ఆడకపోతే మాత్రం అది టీమ్‌ఇండియాకు పెద్ద దెబ్బే. ఎందుకంటే సూపర్ ఫామ్‌లో ఉన్న అతను ఆసీస్ బ్యాటర్లకు కొరకరాని కొయ్యగా మారాడు. బుమ్రా గైర్హాజరీలో జట్టును నడిపించే బాధ్యతను విరాట్ కోహ్లీకి మేనేజ్‌మెంట్ అప్పగించింది.

# సిడ్నీ టెస్టులో భారత్ గెలవాలంటే ఆసీస్‌కు ఎంత లక్ష్యం ఉండాలి?



ఆస్ట్రేలియా - భారత్ జట్ల (మధ్య ఐదో టెస్టు రసవత్తరంగా సాగుతోంది. ప్రస్తుతం టీమ్‌ఇండియా 145 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. సిడ్నీ మైదానంలో ఆసీస్ ఎదుట ఎంత లక్ష్యం ఉంచగలిగితే.. భారత్ విజయం సాధించే అవకాశం ఉందో అంచనా వేయండి. పోల్‌లో మీ అభిప్రాయం తెలపండి.

# సామ్ కొన్‌స్టస్-బుమ్రా వివాదంపై స్పందించిన రోహిత్ శర్మ..!

సిడ్నీ వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఐదో టెస్టు మ్యాచ్‌లో తొలిరోజు సామ్ కొన్‌స్టాస్, ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా వివాదంపై రెగ్యులర్ కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. ఏ కారణం లేకుండా ఆటగాళ్లు గొడవకు దిగడం తగదని చెప్పాడు. మెల్‌బోర్న్‌లో జరిగిన నాల్గో టెస్టులో బుమ్రా-కాన్‌స్టాస్ మధ్య పోటీ కనిపించింది. ఆస్ట్రేలియా యువ బ్యాట్స్‌మెన్ కాన్‌స్టాస్.. బుమ్రా బౌలింగ్‌కు కాస్త దూకుడు ప్రదర్శించాడు. రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌లోనే కాన్‌స్టాస్ అవుట్ అయ్యాడు.

ఐదో టెస్టు తొలిరోజు ఆటముగిసేందుకు చివరి ఓవర్‌లో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ సమయంలో బుమ్రా తన మూడో ఓవర్‌లో ఐదు బంతిని వేయడానికి రన్ అప్ తీసుకుంటుండగా.. బ్యాట్స్‌మెన్ ఖవాజా బ్యాటింగ్‌కు సిద్ధంగా లేకపోవడంతో బుమ్రా అసంతృప్తి వ్యక్తం చేశాడు. మరో ఎండ్‌లో ఉన్న కాన్‌స్టాస్ బుమ్రా వైపు చూస్తూ ఏదో గొణుగుతూ కనిపించాడు. దాంతో బుమ్రా ఆగ్రహం వ్యక్తం చేస్తూ అతని వైపు వెళ్లేందుకు ప్రయత్నించగా.. అంపైర్ జోక్యం చేసుకొని కాన్‌స్టాస్‌ను బుమ్రా వద్దకు రాకుండా అడ్డుకున్నాడు. దాన్ని చూసిన ప్రేక్షకులు పెద్ద ఎత్తున కేకలు వేశారు. దాంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది.



# ఒకేసారి పలు బ్యాంకుల్లో అప్పులు ఇక కష్టమే

దిల్లీ: వ్యక్తిగత రుణాలు ఎక్కువగా తీసుకునేవారు కొత్త ఏడాదిలో ఆచితూచి వ్యవహరించక తప్పదు. తక్కువ వ్యవధిలో పలు బ్యాంకుల్లో ఎక్కువ సంఖ్యలో రుణాలు తీసుకోవడం ఇకపై కుదరకపోవచ్చు. ఎందుకంటే బ్యాంకులకు రిజర్వ్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కొత్త నిబంధనలు జారీ చేసింది.

వీటి ప్రకారం.. బ్యాంకులు తమ రుణ రికార్డులను ప్రతి 15 రోజులకోసారి నివేదించాల్సి ఉంటుంది. అంతక్రితం ఈ గడువు నెల రోజులుగా ఉండేది. రికార్డులు తరచూ అప్‌డేట్ అవుతుండడం వల్ల, రుణస్వీకర్తల విషయంలో ఎక్కువ తనిఖీలు జరుగుతాయి. తద్వారా ఒకేసారి పలుచోట్ల రుణాలు తీసుకునేందుకు అవకాశం ఉండకపోవచ్చు.



ఆగస్టులోనే జారీ: రుణ స్వీకర్త నష్టభయ మదింపును మెరుగుపరచే ఈ కొత్త నిబంధనను ఆగస్టులోనే ఆర్‌బీఐ జారీ చేసింది. అమలు చేయడానికి బ్యాంకులకు, క్రెడిట్ బ్యూరోలకు 2025 జనవరి 1 వరకు సమయం ఇచ్చింది.

ఆలస్యాలు తగ్గుతాయి: వేర్వేరు రుణాలకు సంబంధించి నెలవారీ కిస్తీ (ఈఎమ్ఐ)లు, ప్రతి నెలలో వేర్వేరు తేదీల్లో ఉండొచ్చు. నెల రోజులకోసారి ఆర్థిక సంస్థలు రుణ సమాచారాన్ని వెల్లడించడం వల్ల, బకాయిల తిరిగి చెల్లింపులు లేదా ఎగవేతల సమాచారం 40 రోజుల వరకు ఆలస్యం అవుతోంది. 15 రోజుల రిపోర్టింగ్ గడువు వల్ల ఈ ఆలస్యాలు గరిష్ఠంగా తగ్గుతాయి. బ్యాంకులకు కూడా రుణాలివ్వడానికి మరింత కచ్చిత సమాచారం సమయానికి అందుతుందని విశ్లేషకులు అంటున్నారు.

సామర్థ్యానికి మించిన అప్పులు తగ్గించడానికే: తమ రుణ చెల్లింపు సామర్థ్యానికి మించి పలు బ్యాంకుల నుంచి కొంత మంది రుణాలు తీసుకుంటున్నారు. తాజా నిబంధన వల్ల ప్రజలు అధిక రుణాలు తీసుకోకుండా అడ్డుకట్టవేయొచ్చని ఎస్‌బీఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి అభిప్రాయపడ్డారు.

# ఐపీఓ క్యాలెండర్: వచ్చే వారంలో 7 సబ్‌స్క్రిప్షన్లు, 6 లిస్టింగ్‌లు

వచ్చే వారంలో మార్కెట్ నుంచి నిధులు సమీకరించేందుకు పలు సంస్థలు సిద్ధమవుతున్నాయి. ఏకంగా 7 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకి రానున్నాయి. ఇందులో మూడు మెయిన్ బోర్డ్ నుంచి కాగా.. నాలుగు ఎన్ఎంఈ విభాగం నుంచి వస్తున్నాయి. మరో 6 కంపెనీలు దలాల్ స్ట్రీట్‌లో లిస్ట్ కానున్నాయి.



స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జనవరి 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. ఫార్మా కంపెనీలకు గ్లాస్ లైనింగ్ పరికరాలు, ప్రత్యేక ఇంజినీరింగ్ ఉపకరణాలు, అత్యంత సంక్లిష్ట విడిభాగాలు సరఫరా చేసే ఈ సంస్థ ఐపీఓ ద్వారా రూ.410.05 కోట్లు నిధుల్ని సమీకరించాలని నిర్ణయించుకుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా రూ.210 కోట్ల విలువైన తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా రూ.200.05 కోట్ల విలువైన షేర్లు జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.133 - 140గా నిర్ణయించింది. రిటైల్ ఇన్వెస్టర్లు ఒక్కో లాట్ కోసం రూ.14,980 కోట్లు వెచ్చించాల్సి ఉంటుంది.

క్యాపిటల్ ఇన్‌ఫ్రా

రూ.1,578 కోట్ల నిధుల్ని సమీకరించాలనే లక్ష్యంతో క్యాపిటల్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ ఇన్విట్ ఐపీఓకు రానుంది. ధరల శ్రేణి రూ.99 -100గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ జనవరి7న మొదలై 9తో ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 10.77 కోట్లు తాజా షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 5.01 కోట్ల షేర్లు జారీ చేయనుంది. ఇన్వెస్టర్లు ఒక్కో లాట్ కోసం రూ.15వేలు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది.

క్వాడ్రంట్ ఫ్యూచర్

భారత రైల్వేలకు చెందిన కవచ్ ప్రాజెక్ట్ కింద అధునాతన కంట్రోల్, సిగ్నలింగ్ వ్యవస్థల ఆవిష్కరణ కోసం పరిశోధనలు చేసే సంస్థ క్వాడ్రంట్ ఫ్యూచర్ టెక్ లిమిటెడ్ ఐపీఓ ఈనెల 7న ప్రారంభమై 9న ముగియనుంది. ధరల శ్రేణిగా రూ.275-290 నిర్ణయించారు. గరిష్ఠ ధర వద్ద కంపెనీ రూ.290 కోట్లు సమీకరించనుంది. రిటైల్ మదుపర్లు కనీసం ఒక్క లాట్ (50 షేర్లు) కోసం రూ.14,500 వెచ్చించాలి.

ఎస్ఎంఈ విభాగంలో..

నాలుగు ఎస్ఎంఈ సంస్థలు కూడా వచ్చే వారం ఐపీఓకు వస్తున్నాయి. ఇండోబెల్ ఇన్సులేషన్ లిమిటెడ్ ఐపీఓ జనవరి 6న ప్రారంభమై 8న ముగుస్తుంది. పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.10.14 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.46 గా కంపెనీ నిర్ణయించింది.

బీఆర్ గోయల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పబ్లిక్ ఇష్యూ ద్వారా రూ.85.21 కోట్లు నిధుల్ని సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ధరల శ్రేణి రూ.128 -135గా నిర్ణయించింది. ఐపీఓలో భాగంగా 63.12 లక్షల కోట్ల తాజా షేర్లు జారీ చేయనుంది.

మార్కెట్ నుంచి రూ.54.60 కోట్ల నిధుల్ని సమీకరించాలనే ఉద్దేశంతో డెల్టా ఆటోక్రాఫ్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 38.88 లక్షల షేర్లు, ఆఫర్ ఫర్ సేల్ ద్వారా 3.12 లక్షల షేర్లు జారీ చేయనున్నారు. ధరల శ్రేణి వివరాల్ని కంపెనీ ఇంకా వెల్లడించలేదు.

జనవరి 7న మరో సంస్థ అవాక్స్ అపెరల్స్ అండ్ ఆర్నమెంట్ లిమిటెడ్ ఐపీఓకు రానుంది. మార్కెట్ ద్వారా రూ.1.92 కోట్ల నిధుల్ని సమీకరించనుంది. ఒక్కో షేరు ధర రూ.70గా కంపెనీ ప్రకటించింది. బీఆర్‌గోయల్, డెల్టా ఆటోక్రాఫ్, అవాక్స్ అపెరల్స్ మూడు ఐపీఓల సబ్‌స్క్రిప్షన్ విండో జనవరి 7న మొదలై 9న ముగియనుంది.

లిస్టింగ్‌లు ఇవే..

మెయిన్ బోర్డ్‌కు చెందిన ఇండో ఫార్మ్ ఎక్విప్‌మెంట్ షేర్లు జనవరి 7న మార్కెట్లో లిస్ట్ కానున్నాయి. సబ్‌స్క్రిప్షన్ ముగిసేసరికి అనూహ్య స్పందన సొంతం చేసుకున్న ఈ షేర్ల లిస్టింగ్ కోసం మదుపర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఎన్ఎంఈ విభాగం నుంచి టెక్నికెమ్ ఆర్గానిక్ లిమిటెడ్ (జనవరి 7), లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్ (జనవరి 8), పరమేశ్వర్ మెటల్ (జనవరి 9), ఫ్యాబ్‌టెక్ టెక్నాలజీస్ క్లీన్‌రూమ్ (జనవరి 10) దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇవ్వనున్నాయి.

# ఏథర్ నుంచి 450 సిరీస్ 2025 స్కూటర్లు.. ధర, ఫీచర్లు ఇవే..

్క: బెంగళూరుకు చెందిన ప్రముఖ విద్యుత్ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ ఏథర్ 450 సిరీస్‌లో 2025 మోడళ్లను విడుదల చేసింది. వీటిలో కొత్తగా కొన్ని ఫీచర్లను జోడించింది. కొత్త రంగుల్లో మార్కెట్లోకి వీటిని విడుదల చేసింది. 450 శ్రేణిలో తీసుకొచ్చిన ఈ స్కూటర్ల బుకింగ్‌లు కూడా ప్రారంభమయ్యాయని కంపెనీ తెలిపింది. ఈ కొత్త మోడళ్ల ధర, ఇతర వివరాలు ఇప్పుడు చూద్దాం..



2025 ఏథర్ 450ఎస్ ధర రూ.1,29,999 (ఎక్స్‌షోరూమ్)గా కంపెనీ నిర్ణయించింది. 2.9% బ్యాటరీతో తీసుకొచ్చిన ఈ బైక్ ఐడీసీ రేంజ్ 122 కిలోమీటర్లు. ఏథర్ 450ఎక్స్ మోడల్ 2.9 %ఎౌప్త్ర% మోడల్ ఐడీసీ రేంజ్ 126 కి.మీ. దీని ధర రూ.1,46,999గా కంపెనీ ప్రకటించింది. ఏథర్ 450 ఎక్స్‌లోనే 3.7 వేరియంట్ ధర రూ.1,56,999గా కంపెనీ నిర్ణయించింది. ఈ స్కూటర్ ఐడీసీ రేంజ్ 161 కి.మీగా పేర్కొంది. దీంతో పరిమితకాలపు ఎడిషన్ కింద తీసుకొచ్చిన 450 అపెక్స్ ధరను రూ.1,99,999గా కంపెనీ నిర్ణయించింది. దీని ఐడీసీ రేంజ్ 157 కి.మీ అని కంపెనీ పేర్కొంది. గమనిక: ఐడీసీ రేంజ్‌తో పోలిస్తే వాస్తవ రేంజ్ కాస్త తక్కువగా ఉంటుంది.

కొత్త ఏథర్ స్కూటర్లలో ఎంఆర్ఎఫ్ మల్టీ కాంపౌండ్ టైర్లను వినియోగించారు. దీని ద్వారా మెరుగైన గ్రిప్ సాధ్యమవుతుంది. కొత్తగా తీసుకొచ్చిన వాటిలో 450 ఎక్స్, 450 అపెక్స్ మోడళ్లు ట్రాక్షన్ కంట్రోల్‌తో వస్తున్నాయి. ఈ మోడళ్లలో రెయిన్, రోడ్, ర్యాలీ మోడ్‌లు ఇచ్చారు. ఏథర్ స్టాక్ 6 సాఫ్ట్‌వేర్‌తో ఈ స్కూటర్లు తీసుకొచ్చారు. దీని సాయంతో గూగుల్ మ్యాప్స్, అలెక్సా వాయిస్ అసిస్టెంట్, వాట్సప్ నోటిఫికేషన్ వంటి ఫీచర్లను వినియోగించుకోవచ్చు. కొత్తగా 'పింగ్ మై స్కూటర్', లైవ్ లొకేషన్ షేరింగ్ వంటి ఫీచర్లనూ జోడించారు. ఏథర్ డ్యుయో ఫాస్ట్ ఛార్జర్‌తో 2.9%ఎౌప్త్ర% బ్యాటరీని కేవలం 3 గంటల్లోనే 80 శాతం వరకు ఛార్జింగ్ చేయొచ్చని కంపెనీ చెబుతోంది. ఏథర్ హాలో హెల్మెట్‌ను ఉచితంగా అందిస్తున్నారు.

# జామ్‌నగర్, వంతారా కలలను సాకారం చేస్తా: అనంత్ అంబానీ

జామ్‌నగర్: జామ్‌నగర్‌ను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తానని ముకేశ్ అంబానీ తనయుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ డైరెక్టర్ అనంత్ అంబానీ అన్నారు. గుజరాత్‌లోని జామ్‌నగర్ రిఫైనరీ 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంబానీ కుటుంబ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. రిలయన్స్ వారసత్వాన్ని కొనసాగిస్తానని అనంత్ అంబానీ పేర్కొన్నారు. తాత ధీరూభాయ్ అంబానీ జామ్‌నగర్‌కు పునాదులు వేస్తే.. తన తల్లిదండ్రులు ముకేశ్, నీతా అంబానీ విజయానికి కృషి చేశారని చెప్పారు. వారి మార్గదర్శనంలో దాన్ని మరింత ఎత్తుకు తీసుకెళతానని పేర్కొన్నారు. పశు పక్ష్యాదులను ప్రేమించాలని చిన్నప్పటి నుంచి తన తల్లి నీతా అంబానీ చెప్తూ ఉండేవారని ఈ సందర్భంగా తెలిపారు. ఇందులో భాగంగా వన్య ప్రాణుల కోసం వంతారాను ప్రారంభించామని చెప్పారు.




మనుషుల్లానే వన్య ప్రాణుల సంరక్షణను రిలయన్స్ చూసుకుంటుందని చెప్పారు. రిలయన్స్ సేవా గుణానికి వంతారా ప్రాజెక్టు నిదర్శనమని అనంత్ అంబానీ అన్నారు.

# హ్యాండిచ్చిన క్యాబ్ డ్రైవర్.. 54 వేలు చెల్లించాలని ఉబర్ ఇండియాకు ఆదేశం

క్యాబ్ బుక్ చేసినప్పటికీ డ్రైవర్ స్పందించకపోవడంతో ఓ ప్రయాణికుడు విమానం అందుకోలేకపోయాడు. దీంతో చిర్రెత్తుకొచ్చిన ఆ వ్యక్తి.. వినియోగదారుల ఫోరంలో ఉబర్ ఇండియాపై దావా వేశాడు. సేవలు అందించడంలో ఉబర్ విఫలమైనట్లు తేలడంతో కన్జ్యూమర్ కోర్టు ఆ ప్రయాణికుడికి రూ.54 వేలు చెల్లించాలని ఆదేశించింది. ఇంకో విమానంలో ప్రయాణానికైన ఖర్చు రూ.24 వేలు, మానసిక ఒత్తిడికి కారణమైనందుకు మరో రూ.30వేలు కలిపి ఆ మొత్తాన్ని సదరు పిటిషనర్‌కు చెల్లించాలని పేర్కొంది. దాదాపు మూడేళ్ల తర్వాత తీర్పు వెలువడింది.

దిల్లీకి చెందిన వైద్యుడు ఉదయం 3 గంటలకు ఉబర్ క్యాబ్‌ను బుక్ చేశాడు. బుకింగ్ కన్ఫామ్ అవడంతో క్యాబ్ కోసం ఎదురుచూస్తున్నాడు. ఎంతకీ క్యాబ్ రాకపోవడంతో డ్రైవర్‌కి కాల్ చేశాడు. స్పందించకపోవడంతో ఉబర్ కస్టమర్ కేర్‌కి ఫోన్ చేశాడు. అక్కడా ప్రయోజనం లేకపోయింది. దీంతో అప్పటికప్పుడు ట్యాక్సీ మాట్లాడుకొని ఎయిర్‌పోర్టుకు వెళ్లాడు. అప్పటికే తాను ఎక్కాల్సిన విస్తారా విమానం వెళ్లిపోయింది. దీంతో చేసేది లేక ఇంకో విమానానికి టికెట్ బుక్ చేసుకొని వెళ్లాడు. తన విమానం అందుకోకపోవడానికి కారణమైన ఉబర్ ఇండియాపై జిల్లా కన్జ్యూమర్ కమిషన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ కేసులో ఉబర్ సేవా లోపాన్ని గుర్తించి కన్జ్యూమర్ కమిషన్ ఆ సంస్థకు ఫైన్ వేసింది.

ఉబర్ ఇండియా సేవాలోపం కారణంగానే వేకువజామున వైద్యుడికి ఈ పరిస్థితి తలెత్తిందని కోర్టు గుర్తించింది.




# ఎస్‌బీఐ సరికొత్త డిపాజిట్ పథకాలు

%దిల్లీ: డిపాజిట్లను ఆకర్షించేందుకు 'హర్ ఘర్ లఖ్‌పతి, ఎస్‌బీఐ ప్యాట్రన్స్' పేరిట 2 సరికొత్త పథకాలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) శుక్రవారం ఆవిష్కరించింది. బ్యాంక్ ఖాతాదారులు పొదుపు చేసిన డబ్బులు వృద్ధి చెందడంతో పాటు, ఆర్థికంగా వారికి వెసులుబాటు ఉండేలా ఈ పథకాలను రూపొందించినట్లు ఎస్‌బీఐ ఛైర్మన్ సి.ఎస్.శెట్టి వెల్లడించారు.




హర్ ఘర్ లఖ్‌పతి: ఆర్థిక భద్రత కోరుకునే వారికి ఇది ఉపకరిస్తుంది. రూ.1లక్ష - తదుపరి లక్ష హెచ్చింపుల్లో చేసే ప్రీకాలిక్యులేటెడ్ రికరింగ్ డిపాజిట్ ఇది. రికరింగ్ డిపాజిట్లకు కనీస కాలావధి 12 నెలలు కాగా, గరిష్ఠ వ్యవధి 120 నెలలు.

ఎస్‌బీఐ ప్యాట్రన్స్: ఇది ప్రత్యేక టర్మ్ డిపాజిట్ పథకం. 80 ఏళ్లు, అంతకుమించిన వయో వృద్ధులకు ఉపయోగపడేలా ఈ పథకాన్ని రూపొందించారు. ప్రస్తుత - కొత్త ఖాతాదారులు కూడా దీన్ని వినియోగించుకోవచ్చు. సీనియర్ సిటిజన్లకు ఇస్తున్న వడ్డీరేట్లపై మరో 10 బేసిస్ పాయింట్ల అదనపు వడ్డీ దీనికింద లభిస్తుంది. రికరింగ్ డిపాజిట్ రేట్లు కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్ స్థాయిలోనే ఉంటాయి.

# సంక్రాంతికి మీ ఇంటికొస్తున్నాం : విక్టరీ వెంకటేశ్




క్లాస్, మాస్, కామెడీ, ఫ్యామిలీ.. ఇలా అన్ని జోనర్లలో సినిమాలు చేస్తూ కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకున్నాడు టాలీవుడ్ యాక్టర్ వెంకటేశ్. తనదైన కామిక్ స్టైల్ ఆఫ్ యాక్షన్‌తో ఎంటర్‌టైన్ చేసే వెంకీమామ పుట్టినరోజు నేడు. ఈ సందర్భంగా ఇండస్ట్రీ ప్రముఖులు, అభిమానులు, మూవీ లవర్స్, ఫాలోవర్లు వెంకీ మామకు బర్త్ డే విషెస్ తెలియజేస్తున్నారు. తాజాగా అనిల్ రావిపూడి టీం పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంక్రాంతికి వస్తున్నాం నుంచి మీను సాంగ్ ప్రోమోను విడుదల చేశారు. మీనాక్షి చౌదరి గురించి ఈ పాట ఉండబోతున్నట్టు ప్రోమో చెబుతోంది. సాంగ్‌లో వెంకీ పోలీసాఫీసర్‌గా సూపర్ స్టైలిష్‌గా కనిపిస్తూ ఘర్షణ సినిమాను మరోసారి గుర్తుకు తెస్తున్నాడు. ఇప్పటికే గోదారి గట్టు మీద రామసిలకవే.. ఓ.. గోరింటాకెట్టుకున్న సందమామవే అంటూ సాగే ఫస్ట్ సింగిల్‌కు నెట్టింట సూపర్ రెస్పాన్స్ వస్తోంది. భాస్కర భట్ల రాసిన ఈ పాటను రమణ గోగుల, మధుప్రియ పాడగా.. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించాడు. ఈ మూవీ 2025 సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ చిత్రంలో పాపులర్ మరాఠీ యాక్టర్, యానిమల్ ఫేం ఉపేంద్ర లిమాయే, కోలీవుడ్ నటుడు వీటీవీ గణేశ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ట్రయాంగిల్ క్రైమ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీని దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మిస్తున్నారు.

# పవన్ ఓజీలో జపనీస్, థాయ్ యాకర్లు



టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో మోస్ట్ క్రేజీయెస్ట్ ప్రాజెక్ట్ ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ప్రస్తుతం షూటింగ్ దశలో ఉండగా.. థాయ్‌లాండ్, బ్యాంకాక్‌లో షూటింగ్ లొకేషన్ స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. తాజాగా సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ ఆసక్తిక వార్తను సోషల్ మీడియాలో షేర్ చేసుకున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటమురు, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఓజీ సినిమాటోగ్రఫర్ రవి కే చంద్రన్ వారితో దిగిన ఫొటోలను ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశాడు. ఇంతకీ ఈ క్రేజీ యాక్టర్లు ఓజీలో ఎలాంటి పాత్రల్లో కనిపించబోతున్నారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పుడీ వార్తతో సినిమాపై హైప్ మరింత పెరిగిపోతుంది. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తుంది. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. మేకర్స్ చాలా కాలం క్రితం లాంచ్ చేసిన ఓజీ .. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు.

................................

# రానా.. ఎప్పటికీ నీ అభిమానినే: సమంత



హైదరాబాద్: నటుడు రానా నటి సమంత మధ్య మంచి అనుబంధం ఉన్న విషయం తెలిసిందే. నేడు రానా పుట్టినరోజును పురస్కరించుకొని ఆయనకు సామ్ ప్రత్యేకంగా విషెస్ తెలిపారు. ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా పోస్ట్ పెట్టారు. "హ్యాపీ బర్త్‌డే డియర్ రానా. ప్రతి పనిలోను 100శాతం శ్రమిస్తారు. ఆ శ్రమించేతత్వం నాలో ఎంతగానో స్ఫూర్తి నింపింది. నేను చేసే ప్రతి పనిని ఇంకా బాగా చేసేలా అది నన్ను ప్రేరేపిస్తుంది. నేను ఎప్పటికీ నీ అభిమానినే. దేవుడి ఆశీస్సులు నీకు ఉండాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పోస్ట్ సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. మరోవైపు, రానా పుట్టినరోజు సందర్భంగా రామ్‌చరణ్ కూడా విషెస్ తెలిపారు. ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. తన స్నేహితుడికి అంతా మంచే జరగాలని కోరుకున్నారు.

'బెంగళూరు డేస్' తమిళం రీమేక్ కోసం రానా – సమంత కలిసి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఆ సినిమా చిత్రీకరణ సమయం నుంచే వీరి మధ్య మంచి అనుబంధం ఏర్పడింది. రానా తనకు అన్న లాంటి వ్యక్తి అని సామ్ ఇప్పటికే పలు సందర్భాల్లో చెప్పారు. 'జిగ్రా' తెలుగు ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోనూ ఇదే విషయాన్ని తెలియజేశారు. "రానా.. మై బ్రదర్. ప్రతి అమ్మాయికి రానా లాంటి సోదరుడు ఉండాలి" అని తెలిపారు. ఇటీవల జరిగిన ఐఫా అవార్డుల ప్రదానోత్సవంలో రానా కూడా సమంతను మై సిస్టర్ అని సంబోధించారు. సమంత ప్రస్తుతం 'రక్త్‌బ్రహ్మాండ్' అనే వెబ్ సిరీస్ కోసం వర్క్ చేస్తున్నారు.

# 'భారతీ.. ట్యూషన్ ఫీజు కట్టావా'.. రాజమౌళి ఫస్ట్‌లవ్ ముచ్చట్లు



దర్శకులందరూ తమ జీవితంలో జరిగిన సంఘటనలు, తమకు ఎదురైన వ్యక్తుల నుంచి స్ఫూర్తి పొంది వాటిని ఏదో ఒక సినిమాలో చూపిస్తుంటారని అగ్ర దర్శకుడు ఎస్.ఎస్.రాజమౌళి (%ూూ =ఖయిఖఎశీబశ్రీఱ%) అన్నారు. రానా దగ్గుబాటి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షోలో ఆయన మాట్లాడారు. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ షోలో అనేక ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

షార్ట్ వెర్షన్స్ పరిచయం చేయాలి

''ఒకే రకమైన ఆసక్తులు ఉన్న వాళ్లందరూ ఒకచోట కలిసేలా ఏదైనా వేదిక ఉండాలి. అలాంటి వేదికకు పేరు పెట్టాలంటే 'కనెక్ట్' అని పెడతాను. సినిమా విషయానికొస్తే ప్రేక్షకుల్లో దాని పట్ల ఆసక్తి ఉండేలా క్రియేట్ చేయాలి. నేటితరం వందల కొద్దీ పేజీలున్న పుస్తకాలు చదవాలంటే ఆసక్తి చూపరు. అందుకోసం వాళ్లకు షార్ట్ వెర్షన్ అందించాలి. అది నచ్చితే పూర్తి పుస్తకం చదువుతారు. 15 నిమిషాల్లో పుస్తకంలో ఉన్న సమాచారం చెప్పాలి. ఒకసారి మా ఇంట్లో పిల్లలందరినీ కూర్చోబెట్టి పాత సినిమా పెడితే వాళ్లు 'వద్దు బాబోయ్' అన్నారు. నేను కోప్పడి వాళ్లను కూర్చోబెట్టా. 20 నిమిషాల తర్వాత అందరికీ సినిమా నచ్చడం మొదలు పెట్టింది. పాత సినిమాలను కూడా ఇలా షార్ట్ చేసి, నేటి తరానికి అందించాలి. ఒకవేళ నచ్చితే పూర్తి మూవీ చూస్తారు. ఇదొక ఆలోచన మాత్రమే''

ఎన్టీఆర్ అంటే అభిమానం..

"నేను సినిమా రంగంలోకి రావడానికి ఎప్పుడు.. ఎలా.. ఎక్కడి నుంచి స్ఫూర్తి పొందానో చెప్పటం కష్టం. నిద్రలోకి వెళ్లేటప్పుడు సరిగ్గా ఏ పాయింట్‌లో మనకు నిద్ర పట్టిందో చెప్పటం కష్టం. అలాగే, నేను ఎలా స్ఫూర్తి పొందానో తెలియదు. చిన్నప్పటి నుంచి చదివిన పుస్తకాలు, చూసిన సినిమాలు, మా కుటుంబంలోని వ్యక్తుల మధ్య జరిగిన చర్చలు అవన్నీ ఒక లావాలా ఏర్పడి ఉండవచ్చు. ముఖ్యంగా నాకు సీనియర్ ఎన్టీఆర్ అంటే చాలా అభిమానం. ఆయన సినిమాలు ఎక్కువగా చూసేవాడిని. నటుడిగానే కాదు దర్శకుడిగానూ ఆయనంటే ఇష్టం. ఆయన తన ఆలోచన విధానంతో కొత్త దారులు వేశారు. చాలా మందికి నటుడిగానే గుర్తుంటారు తప్ప, ఆయనలో గొప్ప దర్శకుడు ఉన్నారు. పురాణాలపై ఆయనకు అద్భుతమైన పట్టు ఉంది. దానిని అందరూ చూసే విధంగా మార్చగలనన్న నమ్మకం, ధైర్యం ఆయనలో ఉన్నాయి. అందుకే గొప్ప సినిమాలు తీశారు. అలాగే, నాపై ప్రభావం చూపిన వాళ్లలో వర్ఘీస్ కురియన్, లాల్ బహదూర్‌శాస్త్రి ఉన్నారు"

ఆల్‌టైమ్ ఫేవరెట్ 'మిస్సమ్మ'

"మీ అందరికీ యాక్షన్‌తో కూడిన సినిమాలను అందించే నాకు 'మిస్సమ్మ' అంటే చాలా ఇష్టం. సినిమాలో చాలా రొమాంటిసిజమ్ ఉంటుంది. చిన్నప్పుడు కొవ్వూరు లైబ్రరీలో అమర చిత్ర కథలు బాగా చదివేవాడిని. నా కథల్లో ఎక్కువగా ప్రతీకారాన్ని చూపిస్తా. అదొక బలమైన భావోద్వేగం. అన్యాయం జరిగినప్పుడు దానికి న్యాయం జరగకపోతే కోపం, బాధ, అవమానం కలుగుతాయి. అవన్నీ చాలా బలమైనవి. కథా చర్చల సమయంలో నేను, నాన్న కూర్చొన్నప్పుడు తండ్రీ కొడుకులమన్న విషయం అస్సలు గుర్తుండదు. ఒక రచయిత, దర్శకుడు అన్నట్లుగానే మా మధ్య చర్చ జరుగుతుంది. మా అబ్బాయి కార్తికేయతోనూ అంతే. అతనొక ప్రొడ్యూసర్.. నేనొక దర్శకుడిని. ఇంటికి వస్తే మామూలుగానే ఉంటాం"

నా ఫస్ట్ లవ్.. 'ఈగ'లో కనిపిస్తుంది!

"మనం చూసిన సంఘటనలు, సొంత అనుభవాలు సినిమాల్లో ఉంటాయి. ఇంటర్మీడియట్ చదివేటప్పుడు మా క్లాస్‌లో ఓ అమ్మాయి ఉండేది. ఆమె అంటే నాకు ఇష్టం. కానీ, మాట్లాడాలంటే భయం. ఆ అమ్మాయిని ఇష్టపడుతున్నానని మా క్లాసులో అబ్బాయిలందరికీ తెలుసు. నన్ను ఈ విషయమై ఏడిపించేవారు. మొత్తం ఏడాదిలో ఒకే ఒక్కసారి ఆమెతో మాట్లాడాను. అది చాలా కష్టం మీద. నా ముందు బెంచీలో కూర్చొనే ఆ అమ్మాయితో ఒకరోజు 'భారతీ.. ట్యూషన్ ఫీజు కట్టావా' అని అడిగాను. ఆమె వెనక్కి తిరిగి చూసిన తీరు ఇప్పటికీ మర్చిపోలేను. 'భారతీ..' అని పిలవగానే 'నేను ఎంతో కాలంగా నువ్వు పిలుస్తావని ఎదురు చూస్తున్నా' అన్నట్లు ఆమె చూసింది. అప్పుడు 'ట్యూషన్ ఫీజు కట్టావా' అని అడిగే సరికి.. ఆమె ముఖంలో తెలియని నిరాశ కనిపించింది. 'పిలిచింది ఇది అడగటానికా' అన్నట్లు చూసి తల ఊపి అటువైపు తిరిగిపోయింది. ఆ హావభావాలు ఎప్పటికీ మర్చిపోలేను. 'ఈగ'లో నాని, సమంత మధ్య ఇలాంటి సన్నివేశాలే ఉంటాయి. చాలా మంది దర్శకులు ఇలాగే తమ అనుభవాలను తెరపై తీసుకొస్తారు" అని రాజమౌళి చెప్పుకొచ్చారు. ప్రస్తుతం మహేశ్‌బాబు కథానాయకుడిగా ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీని రాజమౌళి రూపొందించనున్నారు. ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# పుష్పరాజ్ లాంటి వ్యక్తులు బయట కూడా ఉన్నారు: రష్మిక



రష్మిక సినీ ప్రయాణంలో 'పుష్ప 2', 'యానిమల్' చిత్రాలు కీలకమైనవి. ఆమెకు భారీ విజయాలను అందించడమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చాయి. అయితే ఈ రెండు సినిమాల్లో హీరోల పాత్రలపై కొన్ని విమర్శలు ఎదురైన సంగతి తెలిసిందే. తాజాగా ఈ అంశంపై రష్మిక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. కథ ఆధారంగా పాత్రలు ఉంటాయన్నారు.

"కథ ఆధారంగానే అందులో ఏ పాత్రను హైలైట్ చేయాలో ఆలోచిస్తారు. హీరో దృష్టి కోణంలో రాస్తే అతడి పాత్రకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. హీరోయిన్ కోసం కథ రాస్తే ఆమెను హైలైట్ చేస్తారు. ఇక పాత్రల స్వభావాలు కూడా స్టోరీ ఆధారంగానే ఉంటాయి. మనుషులందరిలో మంచి, చెడు రెండు గుణాలు ఉంటాయి. మా అమ్మ ఎప్పుడూ ఒక విషయాన్ని చెబుతుంటుంది. ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యత్యాసం.. వారి స్వభావం ఆధారంగానే ఉంటుందని అంటుంది. మనందరం పీల్చే గాలి, తినే ఆహారం, తాగేనీళ్లు అన్నీ ఒక్కటే. కాకపోతే ఈగో వల్లే ఇద్దరి వ్యక్తుల మధ్య వ్యత్యాసం వస్తుంది. అలాంటప్పుడు సినిమాల్లో పాత్రలను నిందించడం తప్పు. పుష్పరాజ్ పాత్ర స్వభావాన్ని కాకుండా కుటుంబం కోసం అతడేం చేశాడో చూడండి అలా ఉండడం అతడి నైజం. అలాంటి వ్యక్తులు బయట సమాజంలో కూడా ఉన్నారు" అని తెలిపారు.

ఆయా చిత్రాల్లో చూపించిన తీవ్ర హింసను ఉద్దేశించి.. "ఒకవేళ నిజ జీవితంలో 200 మందిని చంపితే జైల్లో ఉంటారు. అదే సన్నివేశాన్ని సినిమాలో చూపిస్తే అందరూ ఎంజాయ్ చేస్తారు. అలా వినోదాన్ని ఎంజాయ్ చేస్తున్నారు

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy